ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, సెప్టెంబర్ 30, 2025 | సంపుటి - 22 | సంచిక 11 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## గిన్నిస్ రికార్డు సాధించిన తెలంగాణ బతుకమ్మ



హైదరాబాద్, నినాదం:

హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

## మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ



### బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలతో లైన్ క్లియర్

### తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు

- తరువాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని

**తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జీవో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌రాణి కుముదిని ప్రకటించారు.**



హైదరాబాద్,సెప్టెంబర్29(నినాదం):

ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడిరచారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు.

▸▸తరువాయి 7లో..

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు`తొలివిడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 15
ఎన్నికల తేదీ` అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు` నవంబర్ 11

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు` రెండో విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 19
ఎన్నికల తేదీ` అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు` నవంబర్ 11

గ్రామ పంచాయతీ ఎన్నికలు` తొలి విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు` అక్టోబర్ 31

గ్రామ పంచాయతీ ఎన్నికలు`రెండో విడత
నామినేషన్ల స్వీకరణ` అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు` నవంబర్ 4

గ్రామ పంచాయతీ ఎన్నికలు`మూడో విడత
నామినేషన్ల స్వీకరణ` అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ` అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు` నవంబర్ 8



## ప్రేమ వ్యవహారంలో దారుణం

- 'నేను ఆమెను ప్రేమిస్తున్న.. ఆమెను ఎవరూ పెళ్లి చేసుకోవద్దు' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్
- యువకుడిని కొట్టి చంపిన యువతి బంధువులు

జగిత్యాల, నినాదం:

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లిలో ప్రేమ వ్యవహారం దారుణానికి దారితీసింది. గ్రామానికి చెందిన డ్రైవర్ ఎదురగట్ల సతీష్ (25)ను, అతని ప్రేమ వ్యవహారం నేపథ్యంలో యువతి కుటుంబ సభ్యులు దారుణంగా హతమార్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సతీష్, అదే గ్రామానికి చెందిన ఓ యువతి తో కొంతకాలంగా ప్రేమలో ఉన్నాడు. ఈ విషయం తెలిసిన ఆమె బంధువులు పలు మార్లు హెచ్చరించారు. ఆ యువతికి మరో వివాహ సంబంధం చూస్తున్న నేపథ్యంలో, ఈ ప్రేమను కొనసాగించొద్దని సతీష్‌ను వారించారు.

7



## విజయ్ పార్టీ నాయకులపై కేసు

చెన్నై, నినాదం:

తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ నాయకులు నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ పార్టీ అధినేత విజయ్ ప్రచారసభలో శనివారం తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనను రాజకీయం చేయబోమని, దీనిపై విచారణకు నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా తగిన చర్యలుంటాయని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తెలిపారు. తొక్కిసలాట నెలకొన్న ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిన చెప్పులు, చిరిగిన బ్యానర్లు, నలిగిన పార్టీ కండువాలు ఈ ఘటనకు మూగసాక్ష్యాలుగా నిలిచాయి.

7

## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటో,కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురు దుర్మరణం



నల్గొండ, నినాదం:

నల్గొండ జిల్లాలోని చింతపల్లి మండలం నసర్లపల్లి గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై ఆటో, కారు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులతోపాటు అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు.

7

## ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వాలి

సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా

7

## మాజీ ప్రధానిపై ప్రయాణ ఆంక్షలు

నేపాల్ ప్రభుత్వం కీలక ఆదేశాలు

ఖాట్మాండు, నినాదం:

నేపాల్ మాజీ ప్రధాని కె.పి.శర్మ ఓలిపై నేపాల్ ప్రభుత్వం ప్రయాణ ఆంక్షలు విధించింది. ఓలితో పాటు మాజీ హోంమంత్రి రమేష్ లేఖక్, జాతీయ భద్రతా సంస్థ మాజీ హెడ్ హుతారాజ్ థాపా

## అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు

- మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు
- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి



నినాదం, కూసుమంచి:

మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు.

▸▸తరువాయి 7లో..

## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

- ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

***బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు.***



హైదరాబాద్, నినాదం:

బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు.

▸▸తరువాయి 7లో..

## రెండు పార్టీలను ఆగం చేసిన ఎమ్మెల్యే..!





### జగిత్యాల బిఆర్ఎస్, కాంగ్రెస్ ల లో గందరగోళం !

### మాజీ ఎంపీపీ సస్పెండ్..!

నినాదం (జగిత్యాల ప్రతినిధి)

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన రాజకీయ స్వలాభం కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అస్థిరపరచడంలో సక్సెస్ అయ్యారని జగిత్యాల జిల్లాకు చెందిన కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం కాంట్రాక్టు పనులు పెండింగ్ బిల్లుల కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే రాజకీయాలను భ్రష్టు పట్టించారని చెప్పడానికి అనేక సంఘటనలు ఉన్నాయని వారంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు

▸▸తరువాయి 7లో

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం
- రేవంత్ భరతంపట్టే బ్రహ్మాస్త్రం బాకీకార్డు
- కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్29(నినాదం):

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

7లో..





## జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

- వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి
- టిటిడిపై షర్మిల వ్యాఖ్యలు దారుణం
- మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ మాధవ్

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు.

5



## లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్

- షరతులతో బెయిల్ ఇచ్చిన ఎసిబి కోర్టు
- 71 రోజుల తరవాత దక్కిన ఊరట

లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చింది. సోమవారం ఈ కేసులో విచారణ చేసిన ఏసీబీ కోర్టు.. షరతులతో బెయిల్ మంజూరు చేసింది.

## హక్కుల కోసం ఉద్యమిస్తే
# అక్రమ కేసులు పెట్టడం సరికాదు



**వికారాబాద్, సెప్టెంబర్ 29 (నినాదం ):**
అంగన్వాడీ సిబ్బంది హక్కుల కోసం ఉద్యమిస్తుంటే అక్రమ అరెస్టు చేసి కేసులు బనాయించడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా పరిధిలోని కొండగల్ లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలపై ప్రీ ప్రైమరీ తీసుకురావడంతో అంగన్వాడీల ఉద్యోగాలు పోతాయని తొలి కార్యకలు వస్తున్నారని ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని మిగతా డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో మంత్రుల ఇండ్ల ముట్టడి పిలుపులో భాగంగా సీఎం ఇంటిని ముట్టడించామన్నారు. నిరసన తెలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటికి వెళుతుంటే పోలీసులు మధ్యలోనే అడ్డుకొని మహిళలను అని చూడకుండా మగ పోలీసులు ఎక్కడపడితే అక్కడ చేతులు వేసి చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా మాకు న్యాయం చేయకుండా మా పైన ప్రభుత్వం కేసులు నమోదు చేయడం సముచితం కాదన్నారు. ఇదు ముందైన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, వికారాబాద్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు నారాయణపేట జిల్లా కార్యదర్శి బలరాం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బస్సు చంద్రయ్య, అంగన్వాడీ జిల్లా నాయకురాలు నర్సమ్మలపై కేసులు నమోదు చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఒకవైపు బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూనే మహిళలను పండగ జరుపుకోకుండా కేసులు నమోదు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజా పాలన అంటూనే ప్రజలను ఇబ్బందులు పెట్టడం సరైనది కాదన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి మా సమస్యలు వెళితే పరిష్కారమైతాయని ఆశతో ఇంటి ముట్టడికి పిలుపునిస్తే సమస్యలు పరిష్కరించకపోగా కేసులు నమోదు చేయడం ఏ మాత్రం న్యాయమైన చర్య కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకత పెంచే విధంగా పోలీసులు తీరు ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వెంటనే కేసులను కొట్టివేయాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ విధ్య అంగన్వాడీలకు కేటాయించాలని, ఆన్లైన్ మాధ్యమం అంగన్వాడీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వముందు పెట్టిన 18 డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు. అంగన్వాడీలు అవసరంతో కన్నీరు మున్నీరు అవుతున్నారని ప్రభుత్వం వెంటనే దృష్టిసారించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను తగ్గించుకోవాలంటే అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అంగన్వాడీలపై నిర్భంధం ప్రయోగించడాన్ని మానుకోవాలని చూస్తే పోరాటాలను ప్రభుత్వానికి ఆపదం చేతకాదన్నారు. ప్రభుత్వ విధానం మారకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో అంగన్వాడీల ఓట్లు ఎన్నికల పై ప్రభావం పడుతుందన్నారు. రెండు సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం వ్యతిరేకత తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల
# షెడ్యూల్ విడుదల

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం) :**
స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని విడుదల చేశారు.ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించనున్నారు.మొదటి విడత నోటిఫికేషన్ అక్టోబర్ 9న వెలువడటం జరుగుతుంది.అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభమై 11వ తేదీన ముగుస్తాయి.అక్టోబర్ 23న మొదటి విడతకు ఎన్నికలు నిర్వహిస్తారు.రెండో విడత అక్టోబర్ 13న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుంది.అక్టోబర్ 15న నామినేషన్లు వేసేందుకు చివరి తేది. రెండవ విడత ఎన్నికలు అక్టోబర్ 27 తేదీన నిర్వహించడం జరుగుతుంది.రెండు విడతలకు కలిపి ఓట్ల లెక్కింపు నవంబర్ 11వ తేదీన ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతాయి.వనపర్తి జిల్లాలోని15 మండలాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు మొదటి విడతలో గోపాల్ పేట, ఘనపూర్, పెబ్బేర్, పెద్దమందడి, రేవల్లి, శ్రీరంగాపూర్, వనపర్తి, ఏదులమండలాలకు నిర్వహిస్తారు.రెండో విడతలో అమరచింత, ఆత్మకూర్, చిన్నంబావి,కొత్తకోట, మదనాపూర్, పాన్ గల్, వీపనగండ్ల మండలాల్లో ఎన్నికలు ఉంటాయి.అదేవిధంగా గ్రామ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.వనపర్తి జిల్లాలోని 268 గ్రామ పంచాయతీలు, 2436 వార్డులకు ఎన్నికలను రెండవ, మూడవ విడతలలో నిర్వహించనున్నారు. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 21న వెలువడుతుంది.ఎన్నికలు నవంబర్ 4న నిర్వహిస్తారు.ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఎన్నికలు నిర్వహించి మధ్యాహ్నం 2.00 గంటల నుండి లెక్కింపు ప్రారంభమవుతుంది. రెండవ విడతలో ఆత్మకూరు, అమరచింత, కొత్తకోట, గోపాల్ పేట, ఘనపూర్, పెద్దమందడి, మదనాపూర్ మండలాలకు సంబంధించిన135 గ్రామ పంచాయతీలు,1216 వార్డులకు సంబంధించిన ఎన్నికలు నిర్వహిస్తారు. మూడవ విడత షెడ్యూల్ అక్టోబర్ 25 న వెలువడుతుంది.ఎన్నికలు నవంబర్ 8ననిర్వహిస్తారు.మూడవ విడతలో రేవల్లి, ఏదుల, చిన్నంబావి, వనపర్తి, పానగల్,పెబ్బేరు, శ్రీరంగాపూర్, వీపనగండ్ల మండలాలకు సంబంధించిన133 గ్రామపంచాయతీలు,1220 వార్డులకు ఎన్నికలు నిర్వహించి మధ్యాహ్నం 2.00 గంటల నుండి లెక్కింపు ప్రారంభమవుతుంది.అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు


UNITY Small Finance Bank
**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయము: బసంత్ లోక్, బసంత్ విహార్, న్యూ ఢిల్లీ-110057.
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీన, శాంతక్రజ్ (ఇ), ముంబయి-400098

**డిమాండ్ నోటీసు**
సెక్షన్ 13(2) క్రింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధల క్రింద.
సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ మరియు చట్టము క్రింద **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్")** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీత(లు)ను కోరడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్కుల ప్రకారం అందజేయబడనందున సదరు నోటీసులను రుణగ్రహీత(లు)లకు ప్రత్యామ్నాయ సేవలుగా దినపత్రికలలో ప్రచురించడం ద్వారా జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా వివరాలు | సెక్యూర్డ్ ఆస్తులు |
|---|---|---|
| 1. | రుణగ్రహీత(లు) పేరు: 1. జై గురు దత్త జువెల్లర్స్ అండ్ వర్క్స్ (రుణగ్రహీత) విష్ణు ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతుంది 2. బైరోజు విష్ణు (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. బైరోజు రజిత (సహ-రుణగ్రహీత). మంజూరు తేదీ: 31.05.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005010251 రుణ మొత్తం: రూ. 22,69,676.00, ఎన్‌పిఎ తేదీ: 02.09.2025, డిమాండ్ నోటీసు తేదీ: 23.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 23.09.2025 నాటికి రూ. **22,67,825.80** (రూపాయలు ఇరవై రెండు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల ఇరవై ఐదు మరియు పైసలు ఎనభై మాత్రమే). | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా మం।।, జవహర్‌నగర్ గ్రా।। & మున్సిపల్ కార్పొరేషన్ వద్ద గ్రామకంఠ; క్రింద కవర్‌చేయబడి 100.0 చ।।గ।।లు లేదా 83.6 చ।।మీ।।ల విస్తీర్ణములో ఉన్న మొత్తం ప్లింత్ ఏరియా 200.0 చ।।అ।।లు (ఎసిసి) గల ఇంటి నెం. 5-685 (పిటిఐఎన్ నెం. 1254104624) యావదాస్తి. సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం): తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: 20-00 వెడల్పు రోడ్డు, ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: 20-00 వెడల్పు రోడ్డు. |
| 2. | రుణగ్రహీత(లు) పేరు: 1. విరేన్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ (రుణగ్రహీత) 2. సిద్దాంతి జితేందర్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు), 3. సిద్దాంతి ప్రీతి (సహ-రుణగ్రహీత). మంజూరు తేదీ: 21.12.2023 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014346 రుణ మొత్తం: రూ. 65,73,187.00, ఎన్‌పిఎ తేదీ: 02.09.2025, డిమాండ్ నోటీసు తేదీ: 22.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 22.09.2025 నాటికి రూ. **67,02,345.54** (రూపాయలు అరవై ఏడు లక్షల రెండు వేల మూడు వందల నలభై ఐదు మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) | **ఆస్తి 1:** తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, పర్గి మం।।, పర్గి గ్రా।। మరియు మున్సిపాలిటీ, షాద్‌నగర్ రోడ్ వద్ద సర్వే నెం. 301/1, 301/1/ఎ, 301/ఎఎ లలోని ఖాళీ ప్లాట్ నెం. 2లో 180 చ।।గ।।ల విస్తీర్ణము & ఖాళీ ప్లాట్ నెం. 1లో 11.63 చ।।గ।।ల విస్తీర్ణము, మొత్తం 191.63 చ।।గ।।ల విస్తీర్ణములో ఉన్న స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 1/భాగము, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు. **ఆస్తి 2:** తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, పర్గి మం।।, పర్గి గ్రా।। మరియు మున్సిపాలిటీ, షాద్‌నగర్ రోడ్ వద్ద సర్వే నెం. 301/1లోని ఖాళీ ప్లాట్ విస్తీర్ణము 206.66 చ।।గ।।లు గల స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం):** తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: సిద్దాంతి పార్థసారథి స్థలం, ఉత్తరం: ఎస్. జానకి ఇల్లు, దక్షిణం: ఆర్. రవి ప్లాట్ నెంలు. 1 & 2. |
| 3. | రుణగ్రహీత(లు) పేరు: 1. దేశమౌని వినయ్ కుమార్ (రుణగ్రహీత & తనఖాదారు) 2. దేశమౌని శిల్ప (సహ-రుణగ్రహీత). మంజూరు తేదీ: 28.05.2024 రుణ ఖాతా నెం. USFBHYDMSME000000488 రుణ మొత్తం: రూ. 99,99,000/- ఎన్‌పిఎ తేదీ: 02.09.2025, డిమాండ్ నోటీసు తేదీ: 22.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 22.09.2025 నాటికి రూ. **1,03,30,114.52** (రూపాయలు ఒక కోటి మూడు లక్షల ముప్పై వేల నూట పద్నాలుగు మరియు పైసలు యాభై రెండు మాత్రమే) | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనపర్తి, పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధి, వనపర్తి జిల్లా, పెబ్బేర్ టౌన్ రెవెన్యూ మం।। వద్ద సర్వే నెం. 389లో 187.88 చ।।గ।।ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్‌తో పాటు పాత ప్లాట్ ప్లింత్ ఏరియా 187.88 చ।।గ।।లు, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 1690.99 చ।।అ।।లు, మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 1690.99 చ।।అ।।లు గల భూమి మరియు భవనము షాప్‌ల ఇంటి నెం. 5-104, 5-105, 5-106, 5-107, 5-108, కొత్త 4-110, అసెస్‌మెంట్ నెంలు. 1252200913, 1252200914, 1252200915, 1252200916, 1252200917 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు. **సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం):** ఉత్తరం: షాప్ నెం. 5-108, 5-103 & షాపులకు చెందిన స్థలం, దక్షిణం: పాత ఎన్‌హెచ్ నెం. 7 ప్రస్తుతం పెబ్బేర్ నుండి కర్నూలు ఆర్ & బి మరియు షాపులు 5-104, 5-105, 5-106, 5-107, తూర్పు: ఖాళీ భూమి మరియు ఇంటర్నల్ మార్గం, పడమర: కామన్ ప్యాసేజ్ & షాప్‌లు 5-101, 5-102, 5-103. |
| 4. | రుణగ్రహీత(లు) పేరు: 1. జె. కిషోర్ (రుణగ్రహీత) 2. జె. భారతి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 20.06.2024 రుణ ఖాతా నెం. USFBHYDMSME000001106 రుణ మొత్తం: రూ. 48,91,269.00 ఎన్‌పిఎ తేదీ: 02.09.2025, డిమాండ్ నోటీసు తేదీ: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **51,19,171.06** (రూపాయలు యాభై ఒక్క లక్ష పంతొమ్మిది వేల నూట డెబ్బై ఒక్కటి మరియు పైసలు ఆరు మాత్రమే) | బ్లాక్ నెం. 22 మరియు వార్డుతో కవర్‌చేయబడి రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ గ్రా।। మరియు మున్సిపాలిటీ, రాళ్ళగూడవద్ద సర్వే నెం. 231లోని ప్లాట్ నెం. 17/బిలో 105 చ।।గ।।ల విస్తీర్ణము లేదా 87.86 చ।।మీ।।లు గల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 945 చ।।అ।।లు, మొదటి అంతస్తు ప్లింత్‌ఏరియా 945 చ।।అ।।లు, మొత్తం ప్లింత్ ఏరియా 1890 చ।।అ।।ల ఆర్.సి.సి. రూఫ్‌తో కవర్‌చేయబడిన ఇంటి నెం. 22-185/2/1 (పిటిఐఎన్ నెం. 1199504477) యావదాస్తి. **సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం):** తూర్పు: టి. యాదమ్మ ఇల్లు, పడమర: జె. నారాయణ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పొరుగువారి మరియు ఎం. హనుమంతు ఇల్లు. |
| 5. | రుణగ్రహీత(లు) పేరు: 1. ఖాన్ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2. ఇమ్రాన్ ఖాన్ ఎండి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. అఫ్రీన్ సుల్తాన (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 30.08.2024 రుణ ఖాతా నెం. USFBHYDMSME000003511 రుణ మొత్తం: రూ. 99,00,000.00 ఎన్‌పిఎ తేదీ: 02.09.2025, డిమాండ్ నోటీసు తేదీ: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **1,03,02,694.76** (రూపాయలు ఒక కోటి మూడు లక్షల రెండు వేల ఆరు వందల తొంభై నాలుగు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మున్సిపాలిటిలోని సిటీ మున్సిపల్ పరిధి క్రింద సంగారెడ్డి మం।।, పోతిరెడ్డిపల్లి గ్రా।। వద్ద సర్వే నెం. 129లో మొత్తం 235.5 చ।।గ।।లు లేదా 196.87 చ।।మీ।।ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెంలు. 5 & 1 భాగములో నిర్మించబడిన 30 చ।।అ।।ల ప్లింత్ ఏరియా (ఆర్‌సిసితో కవర్‌చేయబడినది) గల డోర్ నెం. 1046 (పిటిఐఎన్ నెం. 1112300878) స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (సేల్ డాక్యుమెంట్/తనఖా ప్రకారం):** తూర్పు: ఇంటి నెం. 10-46/ఎ/1, పడమర: 15' వెడల్పు రోడ్డు, ఉత్తరం: జయినుల బుద్దిన్ ఆస్తి, దక్షిణం: 8 అడుగుల గల్లి మరియు మసీదు. |
| 6. | రుణగ్రహీత(లు) పేరు: 1. కెఎస్ గ్రూప్ (రుణగ్రహీత) 2. కళ్యం శ్రీదేవి (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. కళ్యం శ్రీహరి రెడ్డి (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 17.01.2024 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014902 రుణ మొత్తం: రూ. 94,80,317.00 ఎన్‌పిఎ తేదీ: 02.09.2025, డిమాండ్ నోటీసు తేదీ: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **96,37,122.48** (రూపాయలు తొంభై ఆరు లక్షల ముప్పై ఏడు వేల నూట ఇరవై రెండు మరియు పైసలు నలభై ఎనిమిది మాత్రమే) | **ఆస్తి 1:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం।।, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రా।। వద్ద సర్వే నెంలు. 128, 129, 135 నుండి 138 లలో 500 చ।।గ।।లు లేదా 418.0 చ।।మీ।।ల విస్తీర్ణము కలిగిన **ఖాళీ ప్లాట్ నెం. 473** యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 472, పడమర: ప్లాట్ నెం. 474. **ఆస్తి 2:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం।।, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, చెంగిచెర్ల గ్రా।। వద్ద సర్వే నెంలు. 21, 24/భాగము & 22 లలో 200 చ।।గ।।లు లేదా 167.2 చ।।మీ।।ల విస్తీర్ణము కలిగిన **ఖాళీ ప్లాట్ నెం. 343** యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 342, దక్షిణం: ప్లాట్ నెం. 334, తూర్పు: 25'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 320. |
| 7. | రుణగ్రహీత(లు) పేరు: 1. లిఖిక డైరీ ఫామ్ (రుణగ్రహీత) 2. మనుక శరిత (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. మనుక మల్లేష్ (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 15.11.2023 & 15.11.2022 రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005013524 & USFBHYDLOAN000005005881 రుణ మొత్తం: రూ. 13,41,026.00 & రూ. 20,56,078.00 ఎన్‌పిఎ తేదీ: 02.09.2025, డిమాండ్ నోటీసు తేదీ: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **34,49,754.94** (రూపాయలు ముప్పై నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల యాభై నాలుగు మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) | తెలంగాణ, హైదరాబాద్, అంబర్‌పేట్, పటేల్‌నగర్ వద్ద ప్లాట్ నెం. 164లో 79 చ।।గ।।లు లేదా 66.05 చ।।మీ।।ల విస్తీర్ణములోని నివాస గృహము మున్సిపల్ నెం. 2-3-50/ఎ/163 (పిటిఐఎన్ నెం. 1165500561) (ప్లింత్ ఏరియా: 655 చ।।అ।।లు-ఆర్‌సిసి) యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ఇంటి నెం. 2-3-603/50/ఎ/164/2, దక్షిణం: ఇంటి నెం. 2-3-603/50/165/ఎ, తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి ఇల్లు. |
| 8. | రుణగ్రహీత(లు) పేరు: 1. శ్రీ సాయి ప్రాజెక్ట్స్ (రుణగ్రహీత) 2. ఆడెపు నాగరాజు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3. ఆడెపు మంజులత (సహ-రుణగ్రహీత) మంజూరు తేదీ: 27.03.2025 & 30.09.2023 రుణ ఖాతా నెం. USFBHYDGCTL000013223 & USFBHYDLOAN000005012619 రుణ మొత్తం: రూ. 59,71,940.00 & రూ. 1,02,13,544.00 ఎన్‌పిఎ తేదీ: 02.09.2025, డిమాండ్ నోటీసు తేదీ: 11.09.2025 (25.09.2025న పంపడమైనది). డిమాండ్ నోటీసు మొత్తం: 05.09.2025 నాటికి రూ. **1,53,70,499.00** (రూపాయలు ఒక కోటి యాభై మూడు లక్షల డెబ్బై వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, కూకట్‌పల్లి గ్రా।।, కెపిహెచ్‌బి కాలనీ, సర్వే నెం. 1009/(భాగము)లోని రెయిన్ ట్రీ పార్కు వద్ద 90 చ।।గ।।ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 2,200 చ।।అ।।ల (కామన్ ఏరియాలు & బాల్కనీలు కలుపుకొని) గల బ్లాక్ విస్టా మరియు అమన్ 3, ఎనిమిదవ అంతస్తులోని సగం పూర్తైన యూనిట్ నెం. ఎఎన్3-సి/08/02 స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కారిడార్/యూనిట్ నెం. ఎఎన్3-సి/08/04 తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: లిఫ్ట్/యూనిట్ నెం. ఎఎన్3-సి/08/01. |

ఒక వేళ పైన తెలిపిన బకాయిలు **60 (అరవై) రోజులలోగా** తిరిగి చెల్లించుటలో విఫలమైతే సదరు చట్టంలోని నిబంధనల క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఈ క్రింది సంతకముదారు చర్యలు తీసుకొనెదరు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలు చేయుటకు మిమ్ములను నిషేధించినారని గమనించగలరు. సదరు చట్టములోని నిబంధన క్రింద ఉల్లంఘించినచో నేరము మరియు శిక్షార్హులు. డిమాండ్ నోటీసు యొక్క కాపీ క్రింది సంతకముదారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరుకున్నట్లయితే వాటిని ఈ క్రింది సంతకముదారు నుండిఏదైన పని దినములలో కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

సం/- (అధీకృత అధికారి)
ప్రదేశం: తెలంగాణ, తేది: 30.09.2025
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



HINDUJA HOUSING FINANCE
**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093,

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి మౌనిక సిహెచ్ భర్త గంధం గణేష్ ...రుణగ్రహీత, 2. శ్రీ శ్యామ్ సుందర్ సదానందం చింతనిప్పుల ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 406, రుక్మిణి అపార్ట్‌మెంట్, ఎంఎల్ కాలనీ, మౌలాలి, హైదరాబాద్-500040. రుణ ఖాతా నెంలు. **AP/HDB/HYDB/A000000484.** | 26/06/2025 & రూ. 36,81,142/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఎనభై ఒక్క వేల నూట నలభై రెండు మాత్రమే) | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం।।, కాప్రా గ్రా।। వద్ద సర్వే నెం. 421 భాగము & 423 భాగము లలో మొత్తం 411 చ।।గ।।లలో 48.36 చ।।గ।।ల భూమి అవిభాజ్యవాటాతో పాటు హై విజన్ సెరెన్ అను భవన కాంప్లెక్స్ నందు 1129 చ।।అ।।ల బిల్టప్ ఏరియా కలిగిన నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 409 ఆస్తి యావదాస్తి. భూమి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, ఉత్తరం: కారిడార్ & ఫ్లాట్ నెం. 406, దక్షిణం: ఎం. వినోద్ కుమార్ భూమి, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: సర్వే నెం. 421 భాగములోని ఆవరణములు, తూర్పు: ఖాళీ ప్రదేశం, కారిడార్ & ఫ్లాట్ నెం. 10, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 408. | | |
| 2 | 1. శ్రీ శ్రీశైలం శాగంటి తండ్రి ఈశ్వరయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి సౌమ్య శాగంటి భర్త శ్రీశైలం ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 1-5-442, హనుమాన్ వాడ, భువనగిరి, తెలంగాణ, ఇండియా - 508116. రుణ ఖాతా నెంలు. **AP/HDB/BVGR/A000000072.** | 19/06/2025 & రూ. 5,48,083/- (రూపాయలు ఐదు లక్షల నలభై ఎనిమిది వేల ఎనభై మూడు మాత్రమే) | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఇండియా-508116, తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి టౌన్ & మం।।, హనుమాన్ వాడ (సంజీవ నగర్ దగ్గర) వద్ద మొత్తం భూమి విస్తీర్ణము 138.5 చ।।గ।।లు లేదా 115.8 చ।।మీ।।లు గల ఆర్‌సిసి రూఫ్ ఏరియా గల గ్రౌండ్ ప్లస్ మొదటి అంతస్తు కలిగి ఉన్న ఇంటి నెం. 1-5-442 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: శాగంటి శ్రీశైలం ఇల్లు, పడమర: ఉరుత రాజయ్య ఇల్లు. | | |
| 3 | 1. శ్రీమతి బొమ్మిశెట్టి సాయి స్పందన ...రుణగ్రహీత, 2. శ్రీ బొమ్మిశెట్టి సుందరయ్య ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 1-38, వెంగన్న గూడెం, నిడమనూర్ అర్బన్, తెలంగాణ, ఇండియా - 508278. రుణ ఖాతా నెంలు. **AP/HDB/SRPT/A000000178.** | 15/05/2025 & రూ. 4,97,592/- (రూపాయలు నాలుగు లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల తొంభై రెండు మాత్రమే) | 27-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌ఆర్‌ఓ కోదాడ, సూర్యాపేట జిల్లా, కోదాడ మం।।, కోదాడ మున్సిపాలిటీ, న్యూ ప్లాట్ ఏరియా, కెకె గూడెం పైన కాకుండా, బ్లాక్ నెం. 12, సర్వే నెం. 1043/2/1 లో 2వ ఐటంలో 265 చ।।గ।।లలో మొత్తం 73.8 చ।।గ।।లు లేదా 61.6 (ఉత్తర భాగము) విస్తీర్ణములోని ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: నలజల లలిత స్థలం, దక్షిణం: అంబడికర్ర జయలక్ష్మి మరియు ఇతరుల స్థలం, తూర్పు: 24'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: మట్ట పుల్లయ్య & ఇతరుల స్థలం. | | |
| 4 | 1. శ్రీ సుధాకర్ సాళ్ళ ...రుణగ్రహీత, 2. శ్రీమతి భాగ్యమ్మ సాళ్ళ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 3-83, ఎస్‌సి కాలనీ, జైన్ పల్లె, బిబి నగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ, ఇండియా - 508126. రుణ ఖాతా నెంలు. **AP/HDB/DMGD/A000000081.** | 19/06/2025 & రూ. 11,11,632/- (రూపాయలు పదకొండు లక్షల పదకొండు వేల ఆరు వందల ముప్పై రెండు మాత్రమే) | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): భువనగిరి రిజిస్ట్రేషన్ పరిమితుల్లో, భువనగిరి జిల్లా, బిబి నగర్ మం।।, జైనేపల్లి గ్రా।। వద్ద సర్వే నెం. 186 లో 200 చ।।గ।।లు లేదా 167.2 చ।।మీ।।ల విస్తీర్ణములో నాలుగు రూములు ఉన్న ఇంటి నెం. 3-83 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సాళ్ళ లక్ష్మయ్య ఇల్లు, దక్షిణం: సాళ్ళ ఎల్లయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు. | | |
| 5 | 1. శ్రీ శోబన్‌బాబు గంధమల్ల ...రుణగ్రహీత, 2. శ్రీమతి సునీత గంధమల్ల ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 13-270, సుభాష్ నగర్, అలైర్, మహాలక్ష్మి రైస్ మిల్, నల్గొండ, తెలంగాణ - 508101. రుణ ఖాతా నెంలు. **AP/HDB/LBNG/A000000788.** | 20/06/2025 & రూ. 8,68,276/- (రూపాయలు ఎనిమిది లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల డెబ్బై ఆరు మాత్రమే) | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): యాదాద్రి భువనగిరి జిల్లా, అలైర్ టౌన్ & మం।। వద్ద బ్లాక్ నెం. 13లో 52 చ।।గ।।లు లేదా 43.498 చ।।మీ।।ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 358.9 చ।।అ।।లు మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 358.9 చ।।అ।।లు కలిగిన ఇంటి నెం. 13-270 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 21 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: మైదం రామ్‌చందర్ & అనిల్ ఇల్లు, తూర్పు: 24 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: మైదం రామ్‌చందర్ ఇల్లు. | | |
| 6 | 1. శ్రీ శివ సాయి ప్రసాద్ చారి పాలోజు ...రుణగ్రహీత, 2. శ్రీమతి గీతా దేవి పాలోజు భర్త జ్ఞానేశ్వర చారి ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2/21, నాగారం, కీసర మం।।, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్ - 500083. రుణ ఖాతా నెంలు. **AP/HDB/ECIL/A000000053.** | 26/06/2025 & రూ. 23,70,857/- (రూపాయలు ఇరవై మూడు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల యాభై ఏడు మాత్రమే) | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.ఆర్.ఓ. కీసర క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం।।, నాగారం గ్రా।। మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెంలు. 278 మరియు 279 లలో 100.0 చ।।గ।।లు లేదా 83.6 చ।।మీ।।ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 31 భాగములో గల ఇంటి నెం. 9-31 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంలు. 25 & 26, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 31 భాగము, పడమర: ప్లాట్ నెం. 32. | | |
| 7 | 1. కుమారి సాధన కప్పరే భర్త శివ ...రుణగ్రహీత, 2. శ్రీ శివ కప్పరే ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 11-3-39/41, సీతాఫల్‌మండి, సంఘీవపురం, వర్సిగుట్ట, సికింద్రాబాద్, హైదరాబాద్ - 500061. రుణ ఖాతా నెంలు. **AP/HDB/SCDB/ A000000114.** | 20/06/2025 & రూ. 16,12,363/- (రూపాయలు పదహారు లక్షల పన్నెండు వేల మూడు వందల అరవై మూడు మాత్రమే) | 27-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ, హైదరాబాద్ జిల్లా, సికింద్రాబాద్, మొహమ్మద్‌గూడ వద్ద 45.8 చ।।గ।।లు లేదా 38.3 చ।।మీ।।ల విస్తీర్ణములోని గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తులు కలిగి ఉన్న గృహము మున్సిపల్ నెం. 11-3-39 నుండి 40, పిటిఐఎన్ నెం. 1291111432 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 11-3-41/1, దక్షిణం: ఇంటి నెం. 11-3-39, తూర్పు: రోడ్డు, పడమర: లేన్. | | |
| 8 | 1. శ్రీ సాయికిరణ్ చుక్కల తండ్రి పిచ్చయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి భవాని చుక్కల భర్త సాయికిరణ్ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 6-2/బి/1, ప్లాట్ నెం. 821, బుద్దనగర్, రోడ్డు నెం. 7, సాయి బాబా దేవాలయం దగ్గర, ఘట్‌కేసర్, తెలంగాణ - 500092. రుణ ఖాతా నెంలు. **AP/HDB/LBNG/A000000704.** | 20/06/2025 & రూ. 35,16,584/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల పదహారు వేల ఐదు వందల ఎనభై నాలుగు మాత్రమే) | 27-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.ఆర్.ఓ. ఉప్పల్ క్రింద, రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మం।।, మేడిపల్లి గ్రా।। వద్ద సర్వే నెం. 40 లో 126.66 చ।।గ।।లు లేదా 105.88 చ।।మీ।।ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 202 తూర్పు భాగములోని గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తులు కలిగి ఉన్న ఇంటి నెం. 13-202/1 గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 204, తూర్పు: ప్లాట్ నెం. 203, పడమర: ప్లాట్ నెం. 202 పడమటి భాగము. | | |
| 9 | 1. శ్రీ శ్రీరామ్ రూప ...రుణగ్రహీత, 2. శ్రీ నర్సింగ్ రావ్ శ్రీరామ్ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 13-6-462/1/26, భగవాన్‌దాస్ బాగ్, మల్లన్న దేవాలయం, కార్వాన్, హైదరాబాద్ - 500067. రుణ ఖాతా నెంలు. **AP/HDB/HYDB/A000000550.** | 19/06/2025 & రూ. 19,75,102/- (రూపాయలు పంతొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల నూట రెండు మాత్రమే) | 27-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఇండియా - 500015, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నేరేడ్‌మెట్, సఫీల్‌గూడ, కృష్ణా నగర్ కాలనీ వద్ద సర్వే నెంలు. 84 మరియు 85 లలో ఆవరణల నెం. 27-16/15/3లో 870 చ।।గ।।లలో 30 చ।।గ।।ల భూమి అవిభాజ్యవాటా గల అకింత అపార్ట్‌మెంట్స్ నందు 1089 చ।।అ।।ల బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలు కలుపుకొని మూడవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 302 యావదాస్తి. భూమిలో ఉన్న ఫ్లాట్ నెం. 302 ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కారిడార్, పొరుగువారి ఇల్లు, తూర్పు: ఫ్లాట్ నెం. 301 పొరుగువారి ఇల్లు, పడమర: ఖాళీ ప్రదేశం ప్లాట్ నెంలు. 1 & 2. | | |
| 10 | 1. శ్రీ ప్రణయ్ బాచు ...రుణగ్రహీత, 2. శ్రీ సింధూజ బాచు, 3. శ్రీ వేణుగోపాల్ బాచు ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 29-1456, ప్లాట్ నెం. 92, కాకతీయ నగర్, గౌరీశంకర్ అపార్ట్‌మెంట్, నేరేడ్‌మెట్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్ - 500056. రుణ ఖాతా నెంలు. **AP/HDB/LBNG/A000000317.** | 20/06/2025 & రూ. 16,01,143/- (రూపాయలు పదహారు లక్షల ఒక్క వెయ్యి నూట నలభై మూడు మాత్రమే) | 27-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ-500056, హైదరాబాద్, మల్కాజ్‌గిరి పంచాయతీ, నేరేడ్‌మెట్ గ్రా।।, కాకతీయ నగర్, సర్వే నెం. 281, 282/1, 287, 288/1 లలో 300 చ।।గ।।లలో 75 చ।।గ।।ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 92 లోని గ్రౌండ్ ఫ్లోర్ ఇంటి నెం. 29-1456 గా గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 91, దక్షిణం: ప్లాట్ నెం. 93, తూర్పు: ఇంటి నెం. 29-1456లోని పోర్షన్, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 11 | 1. శ్రీ బార్గవి గుజ్జ ...రుణగ్రహీత, 2. శ్రీ సంతోష్ బోగ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఫ్లాట్ నెం. 502, కెవైఆర్ నిలయం, శిల్పానగర్, బాబు రెడ్డి నగర్, నాగారం, కీసర మం।।, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా-500083. రుణ ఖాతా నెంలు. **AP/HDB/ECIL/A000000075.** | 25/06/2025 & రూ. 25,56,475/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల డెబ్బై ఐదు మాత్రమే) | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర గ్రామపంచాయతీ & మం।।, దయర గ్రా।। వద్ద సర్వే నెం. 196/భాగము లో 100 చ।।గ।।లు లేదా 83.6 చ।।మీ।।ల (200 చ।।గ।।లలోనిది) విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 21లో కొత్తగా నిర్మించబడిన గృహము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 20, తూర్పు: ప్లాట్ నెం. 36, పడమర: ప్లాట్ నెం. 21 పడమటి భాగము. | | |

ప్రదేశం: హైదరాబాద్, తేది: 30.09.2025, (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# కార్పొరేషన్ అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**జవహర్ నగర్ సెప్టెంబర్ 29 (నినాదం):**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధియే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22 వ డివిజన్ బీరప్ప గడ్డలో ఆరు లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు స్థానికులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, జవహర్ నగర్ అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జవహర్ నగర్ అభివృద్ధియే తమ ప్రధాన ఎజెండాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్ సర్వతో ముఖాభివృద్ధికి నిరంతరం పాటుపడుతు న్నామని తెలంగాణలోని మిగతా కార్పొరేషన్లన్నింటికంటే ఉత్తమ కార్పొరేషన్ గా తీర్చిదిద్దడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు యాదవ్ రమేష్ ఆంజనేయులు సత్యనారాయణ లింగం తో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రూప్ 2లో ఏఎస్‌వోగా ఎన్నికయిన వార్ల సుష్మ

## -సివిల్స్ సాధించడం లక్ష్యమని వెల్లడి



**వికారాబాద్, సెప్టెంబర్ 29(నినాదం):**
ఆదివారం విడుదలైన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పోటీ పరీక్షలో వికారాబాద్ జిల్లా దోమ మండలంలోని మారుమూల గ్రామమైన భట్లచందారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వెంకటయ్య, యశోద దంపతుల కూతురు వార్ల సుష్మ అత్యుత్తమ ప్రతిభ కనబరచి తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ) ఉద్యోగానికి ఎంపికైయింది. వార్ల సుష్మ వెనుకబడిన తరగతులకు చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన సుష్మ స్థానిక ప్రాథమిక పాఠశాల లో విద్యాభ్యాసము మొదలు పెట్టి పరిగి పట్టణములోని సెయింట్ గోన్సాలో స్కూలులో, ఉన్నత విద్యను, ఇంటర్ మేడ్చల్ జిల్లాలో పూర్తిచేశారు చదువులో అతి ఉత్తమమైన ప్రతిభ కలిగి చురుకుగా ఉండి ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశారు. సాఫ్ట్వేర్ ఉద్యోగం చేయకుండా ప్రభుత్వ ఉద్యోగం చేయాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 4 గ్రూప్ 3 గ్రూప్ 2 పోటీ పరీక్షల్లో అత్యుత్తమమైన ర్యాంకులు, సాధించారు. గ్రూప్ 2లో మహిళా విభాగములో జోనల్ స్థాయిలో 3వ ర్యాంకు రాష్ట్రస్థాయిలో 321 ర్యాంక్ సాధించింది, గ్రూప్ 3లో 51 వ ర్యాంకు , గ్రూప్ 4 పరీక్షలో 221 ర్యాంకు సాధించి ప్రస్తుతము నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వార్డ్ ఆఫీసరుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం విడుదలైన గ్రూప్ 2 పరీక్షలో రాష్ట్ర సచివాలయంలో నియామకము పొంది అందరూ ఆశ్చర్యపడేలా మొదటి ప్రయత్నంలోనే మూడు ఉద్యోగా లకు అర్హత సాధించడంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ సందర్భంగా వార్ల సుష్మ మాట్లాడుతూ తన ప్రధాన లక్ష్యం సివిల్ సర్వీసెస్ సాధించడమే లక్ష్యమని అన్నారు. సివిల్ సర్వీసెస్ సాధించి దేశ సేవకు అంకితం కావాలన్నది చిరకాల స్వప్నమని చెప్పారు. తన విజయానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు ప్రముఖులు సుష్మ యొక్క ప్రతిభను కొనియాడుతూ అభినందనలు తెలిపారు.

# దుర్గ మాత దీవెనలు అందరిపై ఉండాలి

**చేవెళ్ల సెప్టెంబర్ 29 (నినాదం ):-**
దుర్గామాత చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు.దేవీ నవరాత్రులలో భాగంగా సోమవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం మిద్దెమ్‌గూడ గ్రామంలో దుర్గామాత అమ్మవారి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. పూజలు నిర్వహించి అమ్మవారి చల్లని ఆశీస్సులు తీసికున్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ దుర్గామాత చల్లని ఆశీస్సులతో ప్రజ లందరూ సుఖసంతోషాలతో ఆయురారో గ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,బోకుల లింగం,బేగరి ఆంజనేయులు,దండు రాహుల్,గౌరీశ్వర్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు గౌడ్, నాయకులు సుభాష్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి,చేవెళ్ల స్వామి, అంజిరెడ్డి, బెగారి శేఖర్ ,యాదయ్య ప్రతాప్ రెడ్డి ,సూర్య భాయ్, రఫిక్, రమేష్, కిషోర్, రాఘవేంద్ర స్వామి, శ్రీనివాస్ అమ్మవారి భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తొక్కిసలాటపై
# సిబిఐ విచారణ జరపాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
తమిళనాడులోని కరూర్ లో టివికె పార్టీ రోడ్ షోలో జరిగిన తొక్కిసలాటలోకుట్ర కోణం ఉందని నేతకానీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ యువ నాయకులు రాజబాబు నేత అనుమానం వ్యక్తం చేశారు. కరూర్ ఘటనపైసిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ పత్రికాప్రకటన విడుదల చేశారు. టివికె పార్టీకి వ్యూహకర్తగా ఉన్న ప్రశాంత్ కిషోర్‌కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో విజయ్ పాత్రలేదని పిస్తోందన్నారు. కేవలం ప్రశాంత్ కిషోర్ సంచల నాల కోసమే ఈ ఘటనకు కారణం అయ్యిం దొచ్చన్నారు. గతంలో ఎపిలో కూడా వైసిపి వ్యూహకర్తగా ఉన్న సమయంలో కోడికత్తి కుట్ర చేశారన్నారు. అలాగే పశ్చిమ బెంగాల్ లోనూ కుట్ర రాజకీయాలకు కారణమయ్యా డన్నారు. వెంటనే ప్రశాంత్ కిషోర్ పై విచారణ జరపాలనిఆయన డిమాండ్ చేశారు.రాజకీయా లబ్ధి కోసం అమాయక ప్రజల ప్రాణాలుతీస్తున్నారు అని తెలిపారు. ప్రజా స్వామ్యంలో ప్రజలు దేవుళ్ళు అని వారినికాపాడు కోవడం ప్రతి పార్టీ బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# కోరుట్లలో కొలువుతీరిన త్రిశక్తి అమ్మ
## ఆలయంలో తులాభారాలు, అక్షరాభ్యాసాలు





**కోరుట్ల, సెప్టెంబర్ 29: (నినాదం):** తెలంగాణకే తల మానికంగా కోరుట్లలో కొలు వు దీరిన త్రిశక్తి అమ్మవారి ఆల యంలో తులాభా రాలు, సామూహిక అక్షరా భ్యాసాలు వైభవంగా నిర్వహించగా ఆల యానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయంలో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ - తేజస్విని దంపతుల కుమారుడు షహిష్ణవ్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగా రమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తులాభారం కొంగుబంగారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, త్రిశక్తి అమ్మ వారి సేవా సమితి సభ్యులు కటుకం గంగారాం, పసులోటి వెంకటేశం, శంకర్, చింత కృష్ణ, చింత లక్ష్మీనారాయణ, గోపాల్, కటుకం రాజశేఖర్, కట్ట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో ఘనంగా సద్దుల బతుకమ్మ





**దోర్నకల్/మరిపెడ, సెప్టెంబర్ 29 (నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి మహోత్సవంలో భాగంగా మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మను పేర్చి గౌరమ్మ రావమ్మ అంటూ పాటలు పాడారు.డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సద్దుల బతుకమ్మ వేడుకలో పాల్గొని ఆడపడుచులతో కలిసి కోలాటం ఆడారు.బతుకమ్మ వేడుకలను ఆడపడుచుల మధ్యలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మహిళలందరూ బతుకమ్మను ఎంపీడీవో కార్యాలయానికి రావడంతో పూల జాతరగా మారింది.చిన్న,పెద్ద తేడా లేకుండా సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగెందర్ రెడ్డి, మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు,కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, గంధసిరి అంబరీష,భూక్యా కృష్ణ నాయక్,మచ్చ వెంకట నరసయ్య, అఫ్జల్,కాంగ్రెస్ నాయకులు జెరుపుల విజయ్ నాయక్,గుండ గాని వేణు,నరసింహారెడ్డి, ఉపేందర్,గంగయ్య,అలవాల ఉపేందర్ ప్రజాపతి,మరిపెడ పట్టణ కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో విజయదశమి సందర్భంగా సోమవారం 8వ రోజు సరస్వతి అవతారంలో ఉన్న దుర్గామాతను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విజయదశమి ప్రజలకు అన్ని రకాల విజయాలు కలిగించాలని, ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆహ్వానితులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు.

## అమ్మవారి మహా చండీయాగం



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 28 (నినాదం):** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లోని కనకదుర్గ విగ్రహం వద్ద సోమవారం , కాలనీ వాసులు మహా చండి యాగాన్ని నిర్వహించారు. అనంతరం సరస్వతి పూజ చేసి పిల్లలకు పుస్తకాలు ,పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు స్వర్ణ సింగ్, నిమ్మల వెంకన్న ,గంజి సంతోష్, ఉపాధ్యాయులు మధుసూదన్, లింగయ్య, రమేష్ ,సునీత ,హేమలత, లక్ష్మి, రేణుక ,సద్య ,తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** జిల్లాలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, డీఎస్పీ వెంకటేశ్వర్లు తో కలిసి జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువత మదకద్రవ్యాల బారిన పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే చెడు ప్రభావాలపై గ్రామస్థాయిలో, విద్యా సంస్థల్లో ముఖ్యంగా ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణాను కట్టడి చేసేందుకు అనేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.బెల్ట్ దుకాణాలు, కల్లు దుకాణాలపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనుమానంగా ఉండే దుకాణాలు, వాహనాలపై నిఘాపెట్టి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో అగ్రికల్చర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత



**చింతపల్లి, సెప్టెంబర్ 29 (నినాదం):** దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని ముత్యాలమ్మ, పెద్దమ్మ తల్లి దేవాలయాలలో ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవి వినోదమ్మ అంగారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నక్కమోని పరమేష్,సిమర్ల కృష్ణ యాదవ్,అనంతుల శ్రీకాంత్, నక్కనమోని లక్ష్మణ్, నక్కనమోని మల్లేష్ ,శివర్ల శ్రీను,వరికుప్పల శివ,అల్వాల జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ కంపెనీ సహకారంతో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



**మునుగోడు సెప్టెంబర్ 29 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు తాళ్లసింగారం కొత్తపేట కాలనీ లో దివిస్ కంపెనీ సహకారంతో, 536000/- లతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన చౌటుప్పల్ మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్ రాంరెడ్డి, మరియు దివిస్ జనరల్ మేనేజర్ పెంద్యాల సుధాకర్. ఈ కార్యక్రమంలో, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,సుర్వి నర్సింహా గౌడ్, గుత్తా శ్రీధర్ రెడ్డి, మరుపాక నర్సింహ గౌడ్, కొనసమ రాంరెడ్డి బొంగు మల్లేష్ , మందారి మార్క్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొంతోజు కృష్ణ , మరుపాక సత్తయ్య,మరుపాక స్వామి, మరుపాక జంగయ్య, కొండాపురం గణేష్,దొనకొండ నర్సింహా, బండమీద వెంకటేష్, నల్ల గణేష్, కోతి శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి,పోలేపల్లి ముత్యాలు,బత్తుల అంజయ్య, సంకబుడ్డి ఐలయ్య, మరుపక గణేష్, పెద్దగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## Chola Enter a better life — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు.

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & చెల్లింపవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు).: HL05KRM000057673 1. శ్రీ/శ్రీమతి యూసుఫ్ అలి మొహమ్మద్ 2. శ్రీ/శ్రీమతి సలీమ బీ మొహమ్మద్ చిరునామా: ఇంటి నెం. 6-44, పెద్దాపూర్, పెద్దాపూర్, జూలపల్లె, కరీంనగర్, మసీదు దగ్గర, చొప్పదండి, తెలంగాణ - 505415 ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 315 / ఎన్ఎ, బిసి కాలనీ వీధి, నివాసం చొప్పదండి గ్రా॥, చొప్పదండి మం॥, కరీంనగర్ జిల్లా - 505415, తెలంగాణ రాష్ట్రం, బ్రిక్ ఫ్యాక్టరీ దగ్గర, చొప్పదండి - 505415. | రూ. 22,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 23,80,538/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనభై వేల ఐదు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, కరీంనగర్ జిల్లా, చొప్పదండి గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 315లో 363 చ॥గ॥లు లేదా 304.921 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో కొత్తగా నిర్మించబడిన ఆర్‌సిసి గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** కదారి రాజేశ్వరి భూమి, **ఉత్తరం:** కదారి రాజేశ్వరి భూమి, **దక్షిణం:** కదారి రాజేశ్వరి భూమి. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 2. | రుణ ఖాతా నం.(లు).: HL02HBD000071093 1. శ్రీ/శ్రీమతి అక్కినేపల్లి ప్రియాంక 2. శ్రీ/శ్రీమతి సాయి వంటపాక చిరునామా: ఇంటి నెం. 2-3-720/25/45, శంకర్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్, డి మార్ట్, అంబర్‌పేట్, తెలంగాణ - 500013 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 16-11-214/డి/4, ప్లాట్ నెం. 4, భూమి విస్తీర్ణము 50 చ॥గ॥లు, 150 చ॥గ॥లలో ప్లాట్ నెం. 04 ఎన్ఎ/భాగము, ముసారంబాగ్ ఎన్ఎ, ముసారంబాగ్, హైదరాబాద్, హైదరాబాద్ - 500036, తెలంగాణ, ముసారంబాగ్, అరూరాన్ సైన్‌టిఫిక్ టెక్నాలజికల్ అండ్ రీసెర్చ్ అకాడమీ, అంబర్‌పేట్-500013. | రూ. 30,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 31,61,032/- (రూపాయలు ముప్పై ఒక్క లక్ష అరవై ఒక్క వేల ముప్పై రెండు మాత్రమే) | తెలంగాణ, హైదరాబాద్, ముసారంబాగ్ వద్ద 150 చ॥గ॥లలో 50 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 4 భాగములో ఎసిసి షీట్స్‌తో 100 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 16-11-214/డి/4 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** పొరుగువారి ఇల్లు 11-16/ఎం/3, **పడమర:** 16-11-214/డి/4 పోర్షన్‌లోని భాగము, **ఉత్తరం:** 40 అడుగుల రోడ్డు, **దక్షిణం:** 16-11-214/డి/4/ఎ పోర్షన్‌లోని భాగము. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 3. | రుణ ఖాతా నం.(లు).: HL02HBD000059326 1. శ్రీ/శ్రీమతి గిన్నెల అశోక్ 2. శ్రీ/శ్రీమతి సంజీగారి ఆశాజ్యోతి చిరునామా: ఇంటి నెం. 15-98, ఫిర్దోస్ కాలనీ, కావేరమ్మపేట, జడ్చర్ల, ప్రైమరీ స్కూల్, ఎస్‌టిఎన్. జడ్చర్ల, తెలంగాణ - 509301 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 1-6, సర్వే నెం. 311, 311/^A/1, 311/^A2, 311/^LU, 311/^PAI, 311/^PA IKI/^A, ప్లాట్ నెం. 50, బంజారాహిల్స్ కాలనీ, జడ్చర్ల గ్రా॥, ఎన్ఎ జడ్చర్ల గ్రా॥, జడ్చర్ల మం॥, మహబూబ్‌నగర్ జిల్లా - 509301, తెలంగాణ, సర్వే నెం. 311, 311/^A/1, 311/^A2, 311/^LU, 311/^PAI, 311/^PA IKI/^A, ప్లాట్ నెం. 50, బంజారాహిల్స్ కాలనీ, జడ్చర్ల గ్రా॥, ఎన్ఎ జడ్చర్ల గ్రా॥, జడ్చర్ల మం॥, మహబూబ్‌నగర్ జిల్లా - 509301, తెలంగాణ, జడ్చర్ల బస్ స్టాప్, ఎస్‌టిఎన్. జడ్చర్ల-509301. | రూ. 36,55,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 38,13,578/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల పదమూడు వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, మహబూబాబాద్ జిల్లా, జడ్చర్ల గ్రా॥ & మం॥, బంజారాహిల్స్ కాలనీ వద్ద సర్వే నెంలు. 311, 311/A/1, 311/A/2, 311/LU, 311/PY, 311/PYK/A లలో 165 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 50లో బ్లాక్ నెం. 5, జి+1 పై అంతస్తులతో కొత్తగా నిర్మించబడిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 55, **పడమర:** 33 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 49, **దక్షిణం:** ప్లాట్ నెం. 51. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 4. | రుణ ఖాతా నం.(లు).: HL25SNG000120639 1. శ్రీ/శ్రీమతి బొప్పి ప్రకాష్ 2. శ్రీ/శ్రీమతి బొప్పె జంగమ్మ చిరునామా: ఇంటి నెం. 4-6, అంబేద్కర్‌నగర్ కాలనీ, చేవెళ్ళ, పట్నం మహీంద్రా రెడ్డి హాస్పిటల్ దగ్గర, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-501503 ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 16, మధురానగర్ కాలనీ, చేవెళ్ళ గ్రా॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఎన్ఎ, చేవెళ్ళ గ్రా॥, చేవెళ్ళ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501503. | రూ. 25,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 26,24,749/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల నలభై తొమ్మిది మాత్రమే) | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, చేవెళ్ళ గ్రా॥ & మం॥, మధురానగర్ కాలనీ వద్ద సర్వే నెంలు. 47/A/AA, 49/A/AA, 60/AA లలో 150 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 16లో ఉన్న ఇంటి నెం. 16-11-214/డి/4 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 29, **పడమర:** 30 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 17, **దక్షిణం:** ప్లాట్ నెం. 15. |
| 5. | రుణ ఖాతా నం.(లు).: HL02SDD000000201 1. శ్రీ/శ్రీమతి ఇ అమృతమ్మ 2. శ్రీ/శ్రీమతి ఈడిగ దుర్గా ప్రసాద్ గౌడ్ చిరునామా: ఇంటి నెం. 1-14/1, పాత హఫీజ్‌పేట్, చందానగర్, హైదరాబాద్, ఇంద్రారెడ్డి విగ్రహం, తిరుమలగిరి, తెలంగాణ-500049 ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 158/పడమటి భాగము, సర్వే నెం. 249/ఎ నుండి ఆర్‌యు 250/ఎ నుండి ఆర్‌యు, 161 చ॥గ॥లు, ఇస్నాపూర్, పటాన్‌చెరు, ఎన్‌హెచ్ 44, పటాన్‌చెరు -502307. | రూ. 40,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 42,08,626/- (రూపాయలు నలభై రెండు లక్షల ఎనిమిది వేల ఆరు వందల ఇరవై ఆరు మాత్రమే) | తెలంగాణ, పటాన్‌చెరు మం॥ & జిల్లా, ఇస్నాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 249/ఎ నుండి గాండ్ 250/ఎ నుండి జి లలో 161 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 158/పడమటి భాగములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ 1275 చ॥గ॥లు & మొదటి అంతస్తు 1275 చ॥అ॥లు, 2550 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో సగం పూర్తైన ఇంటి జి+1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 158భాగము, **పడమర:** ఖాళీ భూమి, **ఉత్తరం:** 30 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 159. |
| 6. | రుణ ఖాతా నం.(లు).: HL23CNG000101522 1. శ్రీ/శ్రీమతి కండ్లకుంట వేణుగోపాల చారి 2. శ్రీ/శ్రీమతి కండ్లకుంట శ్రీదేవి చిరునామా: 1-5-140, వాసవి ఎన్‌క్లేవ్, పల్లవి ప్రోగ్రెసివ్ హై స్కూల్ ఎదురుగా, ఓల్డ్ అల్వాల్, అల్వాల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ, పల్లివి ప్రోగ్రెసివ్ హై స్కూల్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ-500010 ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 302, 3వ అంతస్తు, త్రిగన్ హైట్స్, డోర్ నెం. 2-4-64/6/302, ప్లాట్ నెం. 6, మచ్చ బొల్లారం, జిహెచ్ఎంసి, మచ్చ బొల్లారం గ్రా॥, అల్వాల్ మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500010. | రూ. 31,85,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 33,02,616/- (రూపాయలు ముప్పై మూడు లక్షల రెండు వేల ఆరు వందల పదహారు మాత్రమే) | తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, అల్వాల్, మచ్చబొల్లారం, సెలెక్ట్ టాకీస్ వద్ద సర్వే నెం. 132/1లోని ప్లాట్ నెం. 6లో త్రిగన్ హైట్స్ అను నివాస కాంప్లెక్స్ నందు 24 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు బిల్టప్ ఏరియా 830 చ॥అ॥ల విస్తీర్ణము మరియు కార్ పార్కింగ్ ఏరియా 80 చ॥అ॥లు (కామన్ ఏరియాలు కలుపుకొని) గల 3వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 302 లోని ఇంటి నెం. 2-4-62/6/302 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** స్టెయిర్‌కేస్ & 6 అడుగుల కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం, **ఉత్తరం:** యూనిట్ నెం. 301, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 7. | రుణ ఖాతా నం.(లు).: LAP3ZRD000139661 1. శ్రీ/శ్రీమతి మతం వరుణ్ కుమార్ 2. శ్రీ/శ్రీమతి మతం ఐస్వర చిరునామా: న్యూ రాయల్ ట్రాన్స్‌పోర్ట్, రాచన్నపేట, పెట్రోల్ పంప్ దగ్గర, మెదక్, తెలంగాణ-502220 ఇంకా ఇక్కడ కూడా: పాత ఎం.సి. నెం. 3-6-9, కొత్త ఇంటి నెం. 3-6-28/1, శ్రీ రామ్ మొహల్లా, జహీరాబాద్ మున్సిపాలిటీ, ఎన్ఎ, జహీరాబాద్ గ్రా॥, జహీరాబాద్ మం॥, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502228. | రూ. 20,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 20,88,105/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై ఎనిమిది వేల నూట ఐదు మాత్రమే) | తెలంగాణ, మెదక్ జిల్లా, జహీరాబాద్ టౌన్ & మం॥, శ్రీ రామ్ మహోల్ల వద్ద 19×52=988 చ॥అ॥లు లేదా 91.77 చ॥మీ॥లు లేదా 109.77 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ భాగములో గల వాటర్ ట్యాప్‌తో సహా ఇంటి (తూర్పు వైపు) మున్సిపల్ నెం. 3-6-9 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 15 అడుగుల రోడ్డు, **పడమర:** అమ్మకందారు ఇల్లు, **ఉత్తరం:** 15 అడుగుల రోడ్డు, **దక్షిణం:** మనయమ్మ ఇల్లు, పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 8. | రుణ ఖాతా నం.(లు).: HL04IDD000051741 1. శ్రీ/శ్రీమతి ముత్యాల రమేష్ 2. శ్రీ/శ్రీమతి మౌనిక ముత్యాల చిరునామా: ఇంటి నెం. 15-3-83/ఎ/5, హనుమాన్‌నగర్, సిద్దిపేట, సిద్దిపేట, తెలంగాణ-502103 ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 1088/ఇంటి నెం. 7-27, ఇంటి నెం. 7-27, మిట్టపల్లి, మిట్టపల్లి పాత జి.పి, రంగధంపల్లి మున్సిపాలిటీ, సిద్దిపేట జిల్లా-502103, హరిహర రెసిడెన్స్ దగ్గర, సిద్దిపేట-502103. | రూ. 25,00,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 26,39,082/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనభై రెండు మాత్రమే) | తెలంగాణ, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మున్సిపాలిటీలో ఇప్పుడు వీలనమైన పాత రగడంపల్లి జిపి వద్ద సర్వే నెం. 1088లో 124.44 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 63లో 500 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 7-27 (పాతది), 20-1-74 (కొత్తది) గల ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 35, **పడమర:** 25 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 62, **దక్షిణం:** ప్లాట్ నెం. 64. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 9. | రుణ ఖాతా నం.(లు).: HL01JAG000040095 1. శ్రీ/శ్రీమతి రాజేష్ శర్మ చెరుకు 2. శ్రీ/శ్రీమతి స్వయం చెరుకు చిరునామా: ఇంటి నెం. 2-94, ఆరేపేట్, మెట్‌పల్లి మం॥, చౌలమద్ది, రామాలయం దగ్గర, ఇబ్రహీంపట్నం, తెలంగాణ -505325 ఇంకా ఇక్కడ కూడా: 405, సర్వే నెం. 793, బీడి వర్కర్స్ కాలనీ, మెట్‌పల్లి టౌన్ మరియు మం॥, బస్ డిపో, మెట్‌పల్లి-505325. | రూ. 19,55,000/- | 19.09.2025 & 10.09.2025 నాటికి రూ. 20,82,738/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి టౌన్ & మం॥, బీడి వర్కర్స్ కాలనీ వద్ద సర్వే నెం. 793లో మొత్తం 1232.97 చ॥గ॥లు లేదా 1030.91 చ॥మీ॥ల భూమి ఏరియా విస్తీర్ణములో ఎల్‌వి ఎస్టేట్స్ అను నివాస కాంప్లెక్స్ నందు 48.50 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 965 చ॥అ॥ల బిల్ట్ ఏరియా గల 4వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 405 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 6 అడుగుల కారిడార్, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** డక్ట్, ఖాళీ స్థలం & కారిడార్, **దక్షిణం:** డక్ట్, ఖాళీ స్థలం & కారిడార్, **భూమి సరిహద్దులు: తూర్పు:** ఎల్ అశోక్ ఖాళీ స్థలం, **పడమర:** జి. లక్ష్మి ఖాళీ స్థలం, **ఉత్తరం:** గోవిందు ఖాళీ స్థలం, **దక్షిణం:** 30 అడుగుల రోడ్డు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 10. | రుణ ఖాతా నం.(లు).: HL04KRM000036705 & HL11KRM000069903 1. శ్రీ/శ్రీమతి పాలోజు వెంకటరమణ 2. శ్రీ/శ్రీమతి జ్యోతి పాలోజు చిరునామా: ఇంటి నెం. 6-4-150, శివాజీనగర్, కరీంనగర్, తాడి చెట్లు దగ్గర, కరీంనగర్, తెలంగాణ-505001 ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 120/52, సర్వే నెం. 120/52, ఇంటి నెం. 4-65/2ఎ/25/సి, హనుమాన్ నగర్ లొకాలిటీ, సరస్వతి నగర్, రెసిడెన్షియల్ బిల్డింగ్ ఆరేపల్లి గ్రా॥, కరీంనగర్ మం॥, కరీంనగర్ జిల్లా-505001, తెలంగాణ, హనుమాన్ దేవాలయం దగ్గర, కరీంనగర్-505001. | రూ. 30,00,000/- | 22.09.2025 & 10.09.2025 నాటికి రూ. 26,96,728/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మం॥, ఆరేపల్లి రెవెన్యూ గ్రా॥, తీగలగుట్టపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 120/52లో 175 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో కొత్తగా నిర్మించబడిన ఆర్‌సిసి ఇంటి నెం. 4-65/2/ఎ/25/సి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** మునపూరి స్వప్న ఇల్లు, **దక్షిణం:** గొల్లపల్లి సంపత్ ప్లాటు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే సదరు రుణ మొత్తమును వసూలు చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనఖా పెట్టిన ఆస్తులను స్వాధీనము చేసుకొనడమే కాకుండా అట్టి సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు లేదా సదరు చట్టము మరియు రూల్స్ అనుసరించి అన్ని పరిష్కారములు వినియోగించుకొనుటకు హక్కు కలిగియున్నారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు చేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించగలరు మరియు చట్టంలోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన ఆస్తులను వారి యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని ఆస్తుల అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) వ్యవహరించుట నుండి నిరోధించబడినారు /నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో పొందవచ్చును.

ప్రదేశం: కరీంనగర్/హైదరాబాద్/మహబూబాబాద్/రంగారెడ్డి/మండల్ /మేడ్చల్ మల్కాజ్‌గిరి/మెదక్/సిద్దిపేట/జగిత్యాల్, తెలంగాణ
తేది: 19.09.2025/22.09.2025
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

## హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015

### సవరణ

19.09.2025న ప్రచురించబడిన భౌతిక స్వాధీనతా ప్రకటనకు నిర్దేశంతో (క్ర.సం. 3) రాజేందర్ కొత్తకాపు, LAN NO. AP/GAJ/GAJL/A000000033 కు సంబంధించి ఈ వార్తా పత్రికలో అనుకోకుండా మేము Lan. No. AP/HDB/MBNR /A000000802 ప్రకటించాము దానిని Lan. No. AP/GAJ/GAJL/A000000033 చదువుకోగలరు. ఇతర అంశాలు యధాతథము.

సం/- అధీకృత అధికారి
హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## MANAPPURAM HOME FINANCE LTD. — మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000

### స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ "(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు "(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | నస్రీన్ సిద్దిఖీ & ఫయాజ్ సిద్దిఖీ/ MLAP0109010405/ కరీంనగర్ | తెలంగాణ-పిన్-505185, కరీంనగర్, సుల్తానాబాద్ పిఓ, కరీంనగర్, గవర్నమెంట్ స్కూల్ దగ్గర, పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ టౌన్ మరియు మండలంలోని గడిమహల్ లొకాలిటీ వద్ద 288.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియుండి, 76.50 చ.గ.ల విస్తీర్ణము, నెం. 2-14 గల గృహము (పిటిఐఎన్ నెం. 124030142). | 18-10-2024 & Rs.3,56,005/- | 24-09-2025 |

తేది: 30.09.2025/ ప్రదేశము: కరీంనగర్
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## HFS Hiranandani Financial Services — హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలామల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారీమన్ పాయింట్, ముంబయి-400021
కార్పొరేట్ ఆఫీస్: 9వ అంతస్తు, సిగ్మ టవర్స్, హీరనందని బిజినెస్ పార్క్, టెక్నాలజీ స్ట్రీట్, పోవై, ముంబయి-400076
ఇ-మెయిల్: wecare@hfs.in, వెబ్‌సైట్: www.hfs.in, టెలిఫోన్ నెం. 022-25763623. CIN NO.: U65999MH2017PTC291060

### స్వాధీనతా ప్రకటన

అనుబంధము-4 రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై "హెచ్ఎఫ్ఎస్" గా రెఫర్ చేయబడుతుంది) వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు) ప్రకారము రుణగ్రహీత(లు)/హామీదారు(లు)లను క్రింద నోటీసులో తెలిపిన రుణము మొత్తమును నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తం తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనిచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) క్రింద నిబంధలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒక వేళ జరిపినట్లయితే హెచ్ఎఫ్ఎస్ కు చెందిన మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల పేరు/చిరునామా & రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | కస్టమర్ ఐడి 75526 క్రింద గల రుణ వివరములు రుణ ఖాతా నెం. 4375070101024965 1) సత్తు ప్రసాద్ (రుణగ్రహీత) 2) సత్తు విజయలక్ష్మి (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1 కొరకు చిరునామా: ఇంటి నెం. 116, జనపహాడ్, దర్గ, జనపహాడ్, పాలకీడు, సూర్యాపేట, దర్గ ఎదురుగా, నల్గొండ, తెలంగాణ, ఇండియా-508218. క్ర.సం. 2 కొరకు చిరునామా: ఇంటి నెం. 4-285, మెయిన్ రోడ్, దిర్శంచర్ల, నేరేడుచర్ల, సూర్యాపేట, మెయిన్ రోడ్, నల్గొండ, తెలంగాణ, ఇండియా-508213. | తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, ఎ మొండల్, నేరేడుచారి, దిర్శిన్‌చెర్ల గ్రామపంచాయతీ & రెవెన్యూ పరిధి వద్ద బ్లాక్ నెం. 04లో 1244 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఆసిసి ప్లింత్ ఏరియా 726 చ॥అ॥లు, భవనము వయస్సు 10 సంవత్సరాలు గలనివాస ఇంటి నెం. 4-285 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** వాసిరెడ్డి నాగేశ్వర్ రావ్ ఇల్లు - 140-0 అడుగులు, **పడమర:** ఉమ్మడి రాంరెడ్డి ఇల్లు - 140-0 అడుగులు, **దక్షిణం:** కందులవారిగూడెం రోడ్డు - 80-0 అడుగులు, **ఉత్తరం:** షేక్ బడేసాబ్ ఇల్లు - 80-0 అడుగులు. భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా లేదా భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలన్నింటితో శాశ్వతంగా బిగించబడి ఉంటుంది. | 23.07.2025 & రూ. 27,32,490/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల ముప్పై రెండు వేల నాలుగు వందల తొంభై మాత్రమే) | 27.09.2025 |
| 2. | కస్టమర్ ఐడి 87425 క్రింద గల రుణ వివరములు రుణ ఖాతా నెం. 4375067101029888 1) కనుకుర్తి ప్రవీణ్ కుమార్ (రుణగ్రహీత) 2) తానికొండ కీర్తన (సహ-రుణగ్రహీత) క్ర.సం. 1 & 2 ల చిరునామా: ఇంటి నెం. 1-2-645, లోయర్ ట్యాంక్ బండ్, అంబేద్కర్ భవన్ దగ్గర, డివిఆర్ మిల్స్, విట్టిమయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500029. | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, తాలూక వెస్ట్ జిల్లా, లోయర్ ట్యాంక్‌బండ్, బాకారం గ్రా॥ వద్ద సర్వే నెం. 157లో 285.00 చ॥గ॥లు లేదా 238.29 చ॥మీ॥ల విస్తీర్ణములో 600 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (ఎసిసి) గల గృహము మున్సిపల్ నెం. 1-2-645 (పిటిఐఎన్ నెం. 1155501439) యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** బాలకృష్ణ కు చెందిన ఆస్తి, **దక్షిణం:** ఖాళీ భూమి, **తూర్పు:** అమ్మకందారు కు చెందిన భూమి, **పడమర:** 60'-0" వెడల్పు పబ్లిక్ రోడ్డు. భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా లేదా భూమికి అనుసంధానించబడిన దేనితోనైనా ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలన్నింటితో శాశ్వతంగా బిగించబడి ఉంటుంది. | 23.07.2025 రూ. 36,68,556/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల యాభై ఆరు మాత్రమే) | 25.09.2025 |

ప్రదేశం: సూర్యాపేట, హైదరాబాద్, తెలంగాణ
తేది: 30.09.2025
సం/- అధీకృత అధికారి
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

## IKF Home Finance — ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్లాట్ నెం. 30/ఎ, సర్వే నెం. 83/1, 11వ అంతస్తు, మై హోమ్ ట్విట్జా, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్-500081

### స్వాధీనత ప్రకటన స్థిరాస్తి కొరకు ((అనుబంధము-4) రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపైన "ఐకెఎఫ్"గా పిలువబడుతుంది)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు నోటీసులో తెలిపిన మొత్తం మరియు దానిమీద వడ్డీ సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు (దిగువ తెలిపిన పేర్లు) గా ఉన్న మిమ్మల్ని కోరుతూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ సంతకముదారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తితో వ్యవహరించరాదని, సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైన దిగువ తెలిపిన మొత్తానికి మరియు దానిమీద వడ్డీకి **"ఐకెఎఫ్"** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు/రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం. LNWRG03723-240008752 1) శ్రీమతి ఎల్లమ్మ రసాల భర్త శ్రీ కుమారస్వామి రసాల, 2) శ్రీ కుమారస్వామి రసాల తండ్రి శ్రీ భూయల రసాల, 3) శ్రీ రాకేష్ రసాల తండ్రి శ్రీ కుమారస్వామి రసాల | ఎస్ఆర్ఓ నర్సంపేట్ మరియు వరంగల్ జిల్లా, ఖానాపురం మం॥, ధర్మారావ్‌పేట్ గ్రామ పంచాయతీ మరియు గ్రా॥ వద్ద 276.77 చ॥గ॥లు లేదా 231.41 చ॥మీ॥ల విస్తీర్ణములో 744.24 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలుపుకొని ఖాళీ స్థలంలోని గృహము ఇంటి నెం. 1-57/2 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** రసాల బయ్యాలు (దాత) ఖాళీ స్థలం, **పడమర:** గ్రామ పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** రసాల బయ్యాలు (దాత) ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** పడగంటి యాదగిరి ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం. | 14.07.2025 & రూ. 7,37,710.92 (రూపాయలు ఏడు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల పది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 24.09.2025 |
| 2 | రుణ ఖాతా నెం. LNVJY02721-220003882 1) శ్రీమతి శోభ నూతనకంటి, భర్త శ్రీ శ్రీనివాస్ నూతనకంటి 2) శ్రీ శ్రీనివాస్ నూతనకంటి తండ్రి శ్రీ నూతనకంటి సాయిలు, 3) శ్రీ రాజ్‌కుమార్ బొమ్మెరబోయిన తండ్రి శ్రీ కుమారస్వామి బొమ్మెరబోయిన | తెలంగాణ, వరంగల్ జిల్లా, దుగ్గొండి మం॥, మందపల్లె గ్రా॥ మరియు గ్రామపంచాయి వద్ద ఎస్.నెం. 72లో 240 చ॥గ॥ల భూమి విస్తీర్ణములోని భూమి భవనము ఇంటి నెం. 2-50/1 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** నూతనకంటి రమేష్ ఖాళీ స్థలం, **పడమర:** రంగు రాజు ఖాళీ స్థలం, **ఉత్తరం:** రసాల నూతనకంటి వెంకటేశ్వర్లు ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** నూతన కంటి బాబు కాళీ స్థలం & 9 అడుగుల దారి. | 18.07.2025 & రూ. 5,40,797.92 (రూపాయలు ఐదు లక్షల నలభై వేల ఏడు వందల తొంభై ఏడు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 24.09.2025 |
| 3 | రుణ ఖాతా నెం. LNMNC03723-240009276 1) శ్రీ శ్రీకాంత్ దబ్బేటి తండ్రి శ్రీ రాజమౌళి దబ్బేటి, 2) శ్రీమతి సుద్దల రమాదేవి భర్త శ్రీ శ్రీకాంత్ దబ్బేటి | పెద్దపల్లి జిల్లా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మం॥ అధికార పరిధి, జనగామగ్రా॥ వద్ద 160.99 చ॥గ॥7ల భూమి విస్తీర్ణములో ఎసిసి షీట్ ప్లింత్ ఏరియా 764.74 చ॥అ॥లు, జి1 షీట్ వరండ ప్లింత్ ఏరియా 229.16 చ॥అ॥లు & జి1 షీట్ టాయిలెట్ ప్లింత్ ఏరియా 66 చ॥అ॥లు గల ఇంటి నెం. 8-1-119 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** పత్తిపాక మల్లయ్య ఇంటి నెం. 8-1-123/1, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** పార్కాల వాణి ఇంటి నెం. 8-1-120, **పడమర:** ఎండి షరీఫ్ & ఎండి షబ్బీర్ ఇంటి నెం. 8-1-118/1. | 14.07.2025 & రూ. 17,24,950.92 (రూపాయలు పదిహేడు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల యాభై మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 24.09.2025 |
| 4 | రుణ ఖాతా నెం. LNCHA03722-230005087 1) శ్రీమతి వరలక్ష్మి బోర్కర్ భర్త శ్రీ కుమార్ బోర్కర్, 2) మెస్సర్స్ వరలక్ష్మి వెజిటబుల్స్, శ్రీమతి వరలక్ష్మి బోర్కర్ 3) శ్రీ కుమార్ బోర్కర్ తండ్రి శ్రీ బోర్కర్ సత్తూజి | రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, మియాపూర్ గ్రా॥, అంబేద్కర్ నగర్ వద్ద 130.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 108.68 చ॥మీ॥ల విస్తీర్ణములో ఎసిసిసి రూఫ్‌తో 500 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 1-185, పిటిఐ నెం. 1129911466 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: **ఉత్తరం:** 20' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇంటి నెం. 1-187/1, **తూర్పు:** ఇంటి నెం. 1-186, **పడమర:** ఇంటి నెం. 1-184. | 14.07.2025 & రూ. 15,18,602.92 (రూపాయలు పదిహేను లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల రెండు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 25.09.2025 |
| 5 | రుణ ఖాతా నెం. LNMDK02823-240008707 1) శ్రీ దాసోజి రాములు తండ్రి శ్రీ దాసోజి విఠల్, 2) శ్రీ దాసోజి రాములు తండ్రి శ్రీ దాసోజి విఠల్, 3) శ్రీమతి దాసోజి నర్సమ్మ భర్త శ్రీ దాసోజి విఠల్ | మెదక్ జిల్లా, హవేలి ఘన్‌పూర్ మం॥, హవేలి ఘన్‌పూర్ గ్రా॥ వద్ద ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా 368.00 చ॥అ॥లు, ఆర్.సి.సి. మొదటి అంతస్తు బిల్టప్ ఏరియా 460.00 చ॥అ॥లు మొత్తం ఏరియా 51.11 చ॥గ॥లు గల ఆర్.సి.సి. నివాస ఇల్లు (గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు) & ఖాళీ స్థలం గ్రామపంచాయతీ నెం. 2-80/ఎ యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** బచ్చు లింగమయ్య ఇల్లు,**దక్షిణం:** జి.పి.సి.సి. రోడ్డు, **తూర్పు:** అవునుల సిద్దమ్మ ఇల్లు, **పడమర:** జి.పి.సి.సి. రోడ్డు. | 14.07.2025 & రూ. 8,39,200.92 (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందలు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 25.09.2025 |
| 6 | రుణ ఖాతా నెం. LNWRG03723-240007850 1) శ్రీ సునావత్ వెంకటేష్ తండ్రి శ్రీ ససునావత్ బిక్షపతి, 2) శ్రీమతి సునావత్ సారమ్మ భర్త శ్రీ సునావత్ బిక్షపతి 3) శ్రీమతి సునావత్ భారతి భర్త శ్రీ సునావత్ వెంకటేష్ | హనుమకొండ జిల్లా, హసన్‌పర్తి మం॥, తాండ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, హెచ్.సి.ఎన్. వద్ద 311.94 చ॥గ॥లు లేదా 260.81 చ॥మీ॥ల విస్తీర్ణములో 1197.26 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలుపుకొని ఖాళీ స్థలం నెం. 3-40/1తో కూడిన గృహము యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** జి.పి. రోడ్డు, **పడమర:** సునావత్ మొగ్గి భూమి, **ఉత్తరం:** సునావత్ మోతిలాల్ భూమి, **దక్షిణం:** సునావత్ మొగిలి భూమి. | 14.07.2025 & రూ. 10,30,806.92 (రూపాయలు పది లక్షల ముప్పై వేల ఎనిమిది వందల ఆరు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 26.09.2025 |
| 7 | రుణ ఖాతా నెం. LNBHN02822-230006130 & LNBHN02523-240010737 1) శ్రీ అపురి రామనర్సయ్య తండ్రి శ్రీ అపురి నర్సింహా, 2) శ్రీమతి అపురి సునీత భర్త శ్రీ అపురి రామ నర్సయ్య | యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మం॥, బండసోమారం గ్రా॥ & గ్రామపంచాయతీ వద్ద 180 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 150.48 చ॥మీ॥ల విస్తీర్ణములో 670 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ ఏరియాతో ఒక హాల్, ఒక కిచెన్ రూమ్, ఒక పూజ రూమ్, రెండు రూములతో పాటు టాయిలెట్లు మరియు ఖాళీ స్థలం, గ్రామకంఠంలోని ఇంటి నెం. 1-54/1, అసెస్‌మెంట్ నెం. 463 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** బండసోమారం నుండి వీరవెల్లి రోడ్డు, **దక్షిణం:** సుప్రంగ రాములు ఇల్లు, **తూర్పు:** 10" వెడల్పు దారి, **పడమర:** ఎస్.సి. కమ్యూనిటీ హాల్. | 14.07.2025 & రూ. 9,78,118.84 (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట పద్దెనిమిది మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) | 26.09.2025 |
| 8 | రుణ ఖాతా నెం. LNBHN02823-240010742 1) శ్రీ మేడి శ్రీనివాస్ తండ్రి శ్రీ యాదగిరి మేడి, 2) శ్రీమతి మేడి రజిత భర్త శ్రీ మేడి శ్రీనివాస్, 3) శ్రీమతి మేడి రజిత భర్త శ్రీ మేడి శ్రీనివాస్ 4) శ్రీ మేడి నిఖిత్ తండ్రి శ్రీ మేడి శ్రీనివాస్, 5) శ్రీమతి మేడి ఎల్లమ్మ భర్త శ్రీ యాదగిరి మేడి | బ్లాక్ నెం. 3 (మరియు ప్లాన్‌తో జతచేయబడింది)లోని బిబినగర్ గ్రామ పంచాయతీ, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా బిబినగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, బిబినగర్ గ్రా॥ మరియు మం॥, ఎస్.సి. కాలనీ వద్ద 152 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 127.072 చ॥మీ॥ల విస్తీర్ణములోని (ఇప్పుడు సర్వే నెం. 616/1లో ఖాళీ ప్లాట్ ఆకారంలో ఉంది) కూల్చివేసిన ఇంటి నెం. 3-139/1 (అసెస్‌మెంట్ నెం. 2310) యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** గోనుకండ వెంకటేశ్వర్లు ఇల్లు, **దక్షిణం:** 5' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 12' వెడల్పు రోడ్డు, **పడమర:** మేడ చంద్రయ్య ప్లాటు. | 14.07.2025 & రూ. 13,64,396.12 (రూపాయలు పదమూడు లక్షల అరవై నాలుగు వేల మూడు వందల తొంభై ఆరు మరియు పైసలు పన్నెండు మాత్రమే) | 26.09.2025 |

ప్రదేశం: వరంగల్, పెద్దపల్లి, రంగారెడ్డి, మెదక్, భువనగిరి, నల్గొండ, హనుమకొండ, తెలంగాణ
తేది: 24.09.2025 / 25.09.2025 / 26.09.2025
సం/- అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు : జెఎంసి కమిషనర్ ఎన్.వసంత



**జవహర్ నగర్, సెప్టెంబర్ 29 (నినాదం ):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ 25వ డివిజన్లలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు కమిషనర్ వసంత జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీహరి, వార్డ్ ఆఫీసర్ సురేష్, మాజీ కార్పొరేటర్లు బింగి లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు గౌడ్, రాజు యాదవ్, సత్య మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్లకు డిపోలకు మహర్దశ : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ, ఆధునీకరణ, బలోపేతానికి రూ.108 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. త్వరలోనే వనపర్తి డిపో, బస్టాండ్ తోపాటు పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. వనపర్తి బస్టాండు, బస్ డిపోతో పాటు పెబ్బేరు బస్టాండ్ ఆధునికరణ, పునరుద్ధరణ, పేవ్ మెంట్స్ సిసి ఆవరణల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని అన్నారు.

## ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ గ్రామసభలు




**మహాముత్తారం, సెప్టెంబర్ 29(నినాదం):** ఆది కర్మ యోగి అభియాన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మహాముత్తారం మండలం గండి కామారం గ్రామంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అలాగే మండలంలోని 18 గిరిజన గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై యాక్షన్ ప్లాన్ తయారుచేసి కర్మ యోగి అభియాన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గిరిజన గ్రామాలకు కావలసిన రోడ్లు అంగన్వాడి పాఠశాలల బిల్డింగ్స్ డ్రైనేజీ అగ్రికల్చర్ ల్యాండ్ కు రహదారులు బోర్లు పక్కా ఇండ్లు తదితర స్కీంలకు గ్రామ యాక్షన్ ప్లాన్ తయారుచేసి కర్మయోగి ఆదాన్ పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, దీని ద్వారా గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుటకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమూత్తారం బిఎంటీ ఇంచార్జ్ అజ్మీర శ్రీనివాస్, పరమేశ్వర్, వీణ గ్రామ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ గ్రామసభ నిర్వహించి సమస్యలను గ్రామ యాక్షన్ ప్లాన్ అప్లోడ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంటి శ్రీహరి, రమేష్, బీఎంటీ రాజశేఖర్, మాజీ సర్పంచ్ జగపతి, ప్రేమనగర్ మాజీ సర్పంచ్ వంశి రాజు, గ్రామ పెద్దలు పత్తి నాయక్, మహిళా సంఘాలు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## పీఏ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి



నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం) : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే వద్ద పర్సనల్ అసిస్టెంట్ (పీఏ) గా గడ్డం శ్రీనివాస్ రెడ్డి విధులు నిర్వహిస్తున్నారని, ఇది సుప్రీంకోర్టు నియమ నిబంధనలకు విరుద్ధమని, అయినను ఆ ఉపాధ్యాయుడు కోర్టు నిబంధనలను ఉల్లంఘించి పీఏ గా వ్యవహరిస్తున్నారని మోపాల్ మండల సిర్పూర్ గ్రామానికి చెందిన బొడ్డు గోపాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏ శ్రీనివాస్ రెడ్డి పై గత కొన్ని నెలలుగా ఓటుకుట సెన్సార్లు, కలెక్టర్‌కు 2 సార్లు, ఆర్డీడికి 2 సార్లు ఇలా రాష్ట్ర స్థాయి వరకు అన్నిరకాల హెూదాలలో గల అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే పీఏ పై చర్యలు తీసుకోవాలని, ధర్పల్లి మండలం మైలారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని విద్యార్థులకు న్యాయం చేయాలని భారత పౌరుడిగా కోరుకుం టున్నాన న్నారు. అయినను జిల్లా స్థాయి అధికారులు ఏమాత్రం కూడా నిమ్మకునీరెత్తి నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గుండెను కాపాడుకుందాం హాయిగా జీవిద్దాం


**సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్టు డా. కృష్ణ కిషోర్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం) :** గుండెను కాపాడుకుందాం హాయిగా జీవిద్దాం అని,డోంట్ స్కిప్ హార్ట్ బీట్ నినాదంతో ముందుకు వెళ్దామంటూ సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ మేరకు సోమవారం హార్ట్ డేను పురస్కరించుకొని సిగ్మా ఆస్పత్రి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిగ్మా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 29 సెప్టెంబర్ న హార్ట్‌డేను నిర్వహించి ప్రజలకు ఒక మెసేజ్ ను ఇస్తారని ఈ సంవత్సరం డోంట్ స్కిప్ హార్ట్ బీట్ అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతిసంవత్సరం రోజురోజుకు పెరాలసిస్, రోడ్డు ప్రమాదాల వంటి ఘటనలలో ప్రాణాలు కోల్పోతుంటారు. అయితే గత కొన్ని సంవత్స రాల నుంచి చూస్తే 25 నుంచి 35 ఏళ్ల వయసు వారిలో గుండె జబ్బులు పెరిగి సడెన్ హార్ట్ ఎటాక్ లకు గురవుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయి.అందుకు పొగతాగడం, మద్యం సేవించడం లాంటివి మానుకోవాలి.మాంసకృతులనుఅధికమొత్తంలో తీసుకోకూడద న్నారు. గుండెకు సంబంధించిన రక్తనాళాలు బ్లాకు అయినప్పుడు ఆక్సిజన్ అందక పనితీరు మందగిస్తుంది. అప్పుడు గుండె ఒత్తిడికి గురై నొప్పి వస్తుంది. దీన్ని హార్ట్ ఎటాక్ అంటాం. ముందుగా హార్ట్ ప్రాబ్లం వచ్చిందంటే దాని లక్షణాలు సాధార ణంగా ఛాతి మధ్య భాగంలో నొప్పి రావడం, మంట, చెమటలు పట్టడం భుజం నుండి చెయ్యి వరకు నొప్పి వాపు వస్తుండడం ఉంటే వెంటనే గుండెపోటుగా అనుమానించి డాక్టర్ను సంప్రదించాలి అని తెలియజేశారు.కనీసం మూడు నెలలకు ఒకసారి డాక్టర్ ను సంప్రదిస్తూ ఉండటంవల్ల ఈ సమస్య నుంచి బయటపడటం సులువవుతుంది అని తెలియజేశారు.

## మోడల్ మార్కెట్‌ను వెంటనే పూర్తి చేయాలి

**సిపిఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్**



**ఖమ్మం, సెప్టెంబర్ 29 (నినాదం):** ఖమ్మంలో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ మార్కెట్‌ను వెం టనే పూర్తిచేయాలని సిపిఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ కోరారు. ఈమేరకు సోమవారం కార్మిక, కర్షక,వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ సెక్రటరీ, ఛైర్మ న్‌లకు వినతిపత్రం సమర్పించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మోడల్ మార్కెట్గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొచ్చా రని,18 నెలల్లో రెండు విడతలుగా ఆధునీకరణ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పిందని తెలిపారు.కానీ ఇప్పటివరకు మార్కెట్లో ఒక్కషెడ్డు కూడా నిర్మాణం కాకపోవడంతో మార్కెట్ వినియోగదారులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.సీజన్ అతిదగ్గరలో ఉన్నందున పనులు పూర్తి కాకపోవటంతో రైతులు, వ్యాపారస్తులు ,కార్మికులు బాగా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి పనులు తొందరగా పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు వజినేపల్లి శ్రీను ఎర్ర గోపి ఎల్లంపల్లి వెంకట్రావు త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీను, నాయకులు పత్తిపాక నాగ సులోచన, ఎస్.కె ఇమామ్, ఎస్ కే సైదులు, ఎర్ర రంజిత్,వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, రమణారెడ్డి ఎస్ సుధీర్,మేడ బోయిన లింగయ్య, పగడాల మోహన్ రావు ,రావుల శ్రీను ,బండి నవీన్, మెటికల ఈశ్వర్, సురేష్, పోతురాజు జార్జి , బండ్లమూడి వెంకటేశ్వరరావు,కార్మికసంఘ నాయకులు మద్దిసత్యం, హెచ్ పీరయ్య, యర్రా మల్లిఖార్జున్, రమేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతి సాంప్రదాయాలకు
# ప్రతీక బతుకమ్మ పండగ

**ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల**



**చేవెళ్ల,సెప్టెంబర్ 29 (నినాదం):** సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండగ ప్రతీక అని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల అన్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ ను పురస్కరించుకొని చేవెళ్ల మండల కేంద్రంలో భారత జాతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల హాజరై బతుకమ్మ సంబరాలలో పాల్గొని మాట్లాడుతూ తెలుగింటి ఆడపడుచుల పెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ అని పల్లెల్లో పట్టణాలలో ప్రతి ఆడపడుచు తీరొక్క పువ్వులు సేకరణ చేసి పసుపుతో గౌరమ్మను చేసి అన్ని రకాల పూలతో బతుకమ్మను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజించి ఆటపాటలతో తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా తొమ్మిది రోజులు ఆడపడుచులు కోలాటాలతో చప్పట్లతో ఆటపాటలతో చాలా గొప్పగా జరుపుకునే పండుగ అని కుల మతాలకు అతీతంగా అందరూ తెలుగింటి ఆడపడుచులు జరుపుకునే పెద్ద పండుగ అని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ మహిళా సమాఖ్య నాయకురాలు లలిత యాదమ్మ అన్నపూర్ణ వెంకటమ్మ సుగుణమ్మ వరలక్ష్మి అండాలు జయమ్మ భాగ్యమ్మ సువర్ణ బాలమణి నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా జలగంనగర్ ప్రభుత్వ పాఠశాల

**పాఠశాల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన**





**ఖమ్మం ప్రతినిధి,సెప్టెంబర్ 29:(నినాదం):** ఆదర్శంగా జలగంనగర్ ప్రభుత్వ పాఠశాలను తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ. 2కోట్ల అంచనా వ్యయంతోఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న కొత్త పాఠశాల భవనానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కనివినీ ఎరుగని వరద గత సంవత్సరం మన ప్రాంతాన్ని దెబ్బతీసిందని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలబడిందన్నారు. జలగం నగర్ జెడ్పీహెచ్ ఎస్ పాఠశాల వరదలలో పూర్తి స్థాయిలోమునిగి పోయిందని, ఈ కష్టాలను ప్రత్యక్షంగా చూసి చలించిపోయిన ఈనాడు సంస్థ 2 కోట్లతో పాఠశాల నిర్మిస్తున్నదని అన్నారు. జలగం నగర్ పాఠశాల నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు చేసినందుకు ఈనాడు సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విపత్తుల సమయంలో దేశ వ్యాప్తంగా ముందుండి తమ వంతు సహాయం అందిస్తున్నదని మంత్రి తెలిపారు.రామోజీరావు ఆలోచనల మేరకు ఈనాడు సంస్థను నడుపు తున్న సభ్యులకు మంత్రి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ వరదలతో దెబ్బ తిన్న పాఠశాలను 2కోట్లతో నిర్మించేందుకు ఈనాడు సంస్థ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ తరపున ఈనాడు సంస్థకు సంపూర్ణ మద్దతు అందిస్తామని ఎంపీ తెలిపారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన అనూహ్యమైన వరదల కారణంగా పాఠశాల దెబ్బ తిని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గమనించి ఈనాడు యాజమాన్యం 2కోట్లతో పునః నిర్మించేందుకు ముందుకు రావడం సంతోష రమన్నారు. మంత్రి సూచనల మేరకు ఈనాడు యాజమాన్యానికి స్కూల్ నిర్మాణానికి భూమి కేటాయించామని, జలగంనగర్, నాయుడుపేట, పెద్ద తండా చుట్టుపక్క ప్రాంతాల ప్రజలకు ఈ పాఠశాల చాలా ఉప యోగ కరంగా ఉంటుందని అన్నారు.ఈనాడు సంస్థ నిర్మించే పాఠశా లతో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని కలెక్టర్ హెడ్ మాస్టర్‌కు సూచించారు.స్థానిక మున్సిపల్‌కమీషనర్,హెడ్‌మాస్టర్ పాఠశాల నిర్మాణం త్వరగా జరిగేలా ఈనాడు యాజ మాన్యంతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షించాలని అన్నారు.పాఠశాల నిర్మాణంతో పాటు త్రాగునీటి సరఫరా, ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్, సానిటేషన్ పైప్ లైన్ మొదలగు సంపూర్ణ వసతుల సౌకర్యం కోసం కూడా ఈనాడు యాజమాన్యం సహకారం అందించా లని కలెక్టర్ కోరారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధి కారులు శ్యామ్సన్, శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతో ఒత్తిడి తగ్గించుకోవాలి

**వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ ఆధ్వర్యంలో 2కె వాక్**






**నిజామాబాద్‌ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** ప్రతిఒక్కరూ రోజువారీ జీవితంలో వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం అలవర్చుకోవడంతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని నిజామాబాద్ అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో రుక్మిణి చాంబర్స్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు 2కెవాక్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని, చిన్న వయస్సులోనే హార్ట్ ప్రాబ్లమ్స్ రావడం ఆందోళనకరమైన విషయమన్నారు. ఇలాంటి వాక్‌లు ప్రజల్లో హృదయ ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి చాలా ఉపయుక్తమని తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు మెడికవర్ హాస్పిటల్స్‌కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సదానందరెడ్డి మాట్లాడుతూ హార్ట్ ఎటాక్‌లు ఇప్పుడు యువతలో కూడా ఎక్కువగా కనిపిస్తున్నాయి. క్రమం తప్పని హెల్త్ చెక్-అప్స్, బరువు నియంత్రణ, జంక్ ఫుడ్ నివారణ, నియమిత వ్యాయామం, ధూమపానం-మద్యపానం దూరం పెట్టడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా అవసరమని తెలిపారు. అలాగే కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్‌రావు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలి, ఒత్తిడి, రాత్రి నిద్రలేమి, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోవడం వల్ల యువతలో హృదయ సమస్యలు పెరుగుతున్నాయన్నారు. ప్రతి రోజూ కనీసం 30 నిమిషాల వ్యాయామం చేయడం, పండ్లు, కూరగాయలు తీసుకోవడం, తగినంత నీరు తాగడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్టులు డాక్టర్ జగదీష్ చంద్ర బోస్, డాక్టర్ వారిస్ అలీలు గుండె ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు, యాజమాన్యం, సిబ్బంది కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అంతర్జాతీయ గుండె దినోత్సవం

**ప్రముఖ గుండె వైద్య నిపుణునికి సన్మానం**



**ఖమ్మం, సెప్టెంబర్ 29(నినాదం):** అంతర్జాతీయ గుండె దినోత్సవ సందర్భంగా సోమవారం స్తంభాద్రి హాస్పిటల్ లోని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్ష తేజకు విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణలు కృతజ్ఞతలు తెలియజేసి, తమ సంఘం సభ్యులకు ఉచిత గుండె వైద్య శిబిరాలు నిర్వహిస్తూ 266 మందికి గుండె సంబంధిత రోగాలు రాకుండా కాపాడినందుకు అభినందించి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించినారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పిఆర్ఓ ఇషాక్ పాషా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని డాక్టర్ హర్ష తేజను అభినందించినారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్29(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి శాఖ ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో పనిచేసి ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని అన్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. మోడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్‌ను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు.అదేవిధంగా వానాకాలం ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని,గతంలో వచ్చిన ఇబ్బందులు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ 50 శాతం మాత్రమే జరిగిందని, వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో సాగు అవుతున్న పంట విస్తీర్ణం వివరాలు సేకరించి అక్టోబర్ 5 లోపు క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** నగరంలోని శ్రద్ధానంద్ కొత్తగంజ్‌లో నిర్వహించిన మహాఅన్నదానం, పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ దుర్గా దేవీ మహిషా సురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి విజయం పొందిన సందర్భమున 10వరోజు ప్రజలంతా సంతోష ముతో దసరా పండగ జరుపుకోవడం జరుగుతుందన్నారు.దుర్గ దేవి విజయానికి గుర్తుగా ప్రజలంతా దేవి నవరాత్రులను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ ఒక్కో రోజు, ఒక్కో రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రతేకం అన్నారు.హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పేవిదంగా ఇందూర్ నగరంలో దేవి నవరాత్రులు అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో బతుకమ్మకు,దసరాకు ప్రత్యేకస్థానం ఉంద న్నారు. అమ్మ ఆశీర్వాదంతో ఇందూర్ జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం భవాని స్వాములకు ఎమ్మెల్యే స్వయంగా అన్నప్రాసదములు వడ్డించారు. కార్యక్రమంలో భవాని స్వాములు, భక్తులు మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మార్కెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమల్ కిషోర్, సెక్రటరీ జ్ మల్లేష్, సళదారులు మాస్టర్ శంకర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ నాయకులు మండల అధ్యక్షులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ నాయకురాలు
# పరుచూరి రాధమ్మ మృతి

**సిపిఐ నేతల నివాళి**



**ఖమ్మం, సెప్టెంబర్ 29(నినాదం):** సిపిఐ సీనియర్ నాయకురాలు పరుచూరి రాధమ్మ (82) మృతిచెందారు. సోమవారం సిపిఐ నేతలు ఆమె మృతదేహానికి ఖమ్మంలోని ఆమె స్వగృహంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధమ్మకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1977లో ఇప్పటి రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెంలో పరుచూరి ఆదినారాయణ, పరుచూరి లక్ష్మి నారాయణ అనే సోదరులను రాజకీయ ప్రత్యర్థులు హత మార్చారు. అమరులలో ఒకరైన పరుచూరి -లక్ష్మి నారాయణ సతీమణి పరుచూరి రాధమ్మ దశాబ్ధ కాలానికి పైగా హైదరాబాద్లోని సిఆర్ ఫౌండేషన్లో తమ శేష జీవితాన్ని -గడిపారు. కొద్ది రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో ఖమ్మం తీసుకు వచ్చారు రాధమ్మ తన జీవిత కాలం కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేశారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పరుచూరి లక్ష్మి నారాయణ సోదరులు పరుచూరి సూర్యనారాయణ, కుమారుడు పరుచూరి రాధా కృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు పరుచూరి వెంకటేశ్వరరావు, సిపిఐ రఘునాథ పాలెం మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాస రావు, సొసైటీ ఉపాధ్యక్షులు రావెళ్ల శ్రీనివాసరావు, రావెళ్ల సురేష్, వాసు తదితరులు నివాళులర్పించారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డికి మాతృ వియోగం




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి మాతృ వియోగం కలిగింది. ఎమ్మెల్యే మాతృ మూర్తి రేకులపల్లి లక్ష్మి నర్సమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందు తున్నారు. కాగా సోమవారం మధ్యాహ్నం మరణించారు. మంగళవారం గూపన్‌పల్లి వైకుంఠ దామంలో అంత్యక్రియ లు నిర్వహించను న్నట్లు తెలిపారు.

# సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**





**కల్వకుర్తి, సెప్టెంబర్ 29 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సోమవారం సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా వారిని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువా మెమెంటో తో వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చేయడం పుట్టుక తో వచ్చిన గుణం అన్నారు. ప్రతి సంవత్సరం వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గొప్ప విషయం అన్నారు.ఆదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ సతీమణి గీతా రెడ్డి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు వారి కుటుంబ సభ్యుల ద్వారా పంపించడం జరిగింది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద మంగళహారతి భక్తులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికారిలు పోల గిరిబాబు, సంబ తరుణ్, పెద్దసంఖ్యలో మహిలలు పాల్గొని అమ్మవారికి వాడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం, యడ్మ సత్యం, పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు విజయ్ గౌడ్, బాలయ్య, మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, కిషోర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల విందుగా సద్దుల బతుకమ్మ





**గుండాల, సెప్టెంబర్ 29 (నినాదం):** గుండాల మండలంలోని పలు గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మను మహిళలు ఎంతో ఆనందోత్సవాల నడుమ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ వద్ద అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీకలో భాగంగా మహిళలు రంగురంగుల పూలను అందంగా పేర్చి బతుకమ్మను తయారు చేస్తారు. మహిళలంతా ఒక చోట చేరి బతుకమ్మలను దగ్గరగా పెట్టి చుట్టు చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడుతారు. బొడ్డెమ్మతో మొదలై ఎంగిలి పువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ ఇలా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను మహిళలు జరుపుకుని చివరి రోజున పేర్చిన బతుకమ్మలను బావిలో లేదా సమీపంలోని చెరువులో వదిలేస్తారు. బతుకమ్మ పాటలతో మహిళలు తమ కష్ట, సుఖాలను, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలను ఒకరికొకరు గుర్తు చేసుకుంటారు. తెలంగాణా రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చినా గత వెయ్యేళ్ళుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలి

**ఎంపీడీవో రవీందర్ రెడ్డి**



**దమ్మపేట, సెప్టెంబర్ 29(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు ప్రకారం 29 సోమవారం న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంటుందని స్థానిక మండల అభివృద్ధి అధికారి బి రవీందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధిత అన్ని రకాల పోస్టింగ్ లపై పూర్తిగా నిషేధం ఉందని, ముఖ్యంగా లౌడ్ స్పీకర్ల వాడకం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహించొద్దని తెలిపారు. మండల రాజకీయ పార్టీ నాయకులు ఇట్టి నియమాలను తప్పకుండా పాటించాలని ఆయన కోరారు.

# జగన్ పాలనలో అనేక ఆలయాలు ధ్వంసం

**వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి**

**టిటిడిపై షర్మిల వ్యాఖ్యలు దారుణం**

**మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ మాధవ్**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్29(నినాదం):** మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాల్లోపై దాడులు జరిగాయని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి నిధులతో గుళ్ల నిర్మాణం చేస్తే వీరికేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు. నిధులు ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ. 600 వందల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించ పర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి ఇదే వైఖరి వ్యవహరిస్తోందని ఆ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు.అదేవిధంగా ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై విద్వేషంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు చేయడంలో వైఎస్ కుటుంబం ముందు ఉంటారని విమర్శించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ తెలిపారు. ఏపీలో బీజేపీ నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశాలు అమరావతిలో ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని ప్రాజెక్టులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టర్లను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హెచ్చరించారు. జగన్‌మోహన్ రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.

# గన్నవరంలో ఉడాన్ యాత్రీ కేఫే

**-ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు**



**విజయవాడ, సెప్టెంబర్ 29 (నినాదం):** గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉడాన్ యాత్రి కేఫేను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ఉడాన్ యాత్రీ కేఫేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు కేఫ్ లో కాఫీని ఆయనే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయాలను కేంద్ర మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికులతో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం ఆ సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఉపయోగపడిందని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకుంటున్నామని వివరించారు. విమానాశ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యాదులు అందాయన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రి కేఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రి కేఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు.

# వైసిపి డిజిటల్ బుక్‌లో సొంత నేతలపైనే ఫిర్యాదులు

**-విడుదల రజినిపై ఫిర్యాదు చేసిన నేతలు**



**అమరావతి,సెప్టెంబర్29(నినాదం ):** వైసీపీ కొత్తగా తెచ్చిన 'డిజిటల్ బుక్' యాప్‌లో ఆ పార్టీ నేతలపైనే ఫిర్యాదులు అందుతున్నాయి. మాజీ మంత్రి విడదల రజినిపై తాజాగా ఫిర్యాదు అందింది. విడదల రజినిపై నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆదివారం ఫిర్యాదు చేశారు. 2022లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నవతరం పార్టీ కార్యాలయం, తన ఇంటిపై రజిని దాడి చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాజీ మంత్రి రజినిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సొంత డిజిటల్ బుక్ యాప్‌లో ఫిర్యాదు అందడంపై వైసీపీలో కలకలం రేపింది.'2022లో చిలకలూరిపేటలోని నవతరం పార్టీ కార్యాలయం, నా ఇల్లు, కార్లపై మాజీ మంత్రి విడదల రజని దాడి చేయించారు. మాజీ మంత్రిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశా. ఈ ఫిర్యాదుపై నాకు న్యాయం చేస్తే జగన్ చెప్పినట్లు వైసీపీ కార్యకర్తలకూ న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది' అని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌లో మాజీ మంత్రిపై ఫిర్యాదు చేసిన తర్వాత వచ్చిన టికెట్‌ను సుబ్రహ్మణ్యం మీడియాకు చూపించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల వైసీపీ కార్యకర్తల కోసం 'డిజిటల్ బుక్' వెబ్ సైట్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. తాజాగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో యాప్‌ను లాంచ్ చేశారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు శ్రీరామ రక్ష అని జగన్ చెప్పారు. 'రెడ్ బుక్' గురించి మాట్లాడుతున్న వారికి 'డిజిటల్ బుక్' సమాధానం అని పేర్కొన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగితే యాప్‌లో సమాచారం చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా శిక్ష పడేలా చేస్తామని జగన్ చెప్పుకొచ్చారు. ఇప్పుడు మాజీ మంత్రి పైనే ఫిర్యాదు అందడంతో వైసీపీలో కలకలం రేపింది.

## లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్


**-షరతులతో బెయిల్ ఇచ్చిన ఎసిబి కోర్టు**

**-71 రోజుల తరవాత దక్కిన ఊరట**

**విజయవాడ,సెప్టెంబర్29(నినాదం ):** లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిధున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చింది. సోమవారం ఈ కేసులో విచారణ చేసిన ఏసీబీ కోర్టు.. షరులతో బెయిల్ మంజూరు చేసింది. వారంలో రెండు రోజులు ఏసీబీ కోర్టుకు హాజరుకావాలనే కండీషన్ కింద బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిధున్ రెడ్డి.. 71 రోజులు జైలులో ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయటానికి మధ్యంతర బెయిల్ ఇచ్చింది కోర్టు. ఆ తర్వాత ఆయన మళ్లీ జైలుకు వెళ్లారు. లిక్కర్ కేసులో 2025, జూలై 19వ తేదీన విజయవాడలోని సిట్ ఆఫీసుకు విచారణ కోసం వచ్చారు. ఏడు గంటల సుదీర్ఘ విచారణ తర్వాత.. సరైన సమాధాలు చెప్పలేదని.. లిక్కర్ స్కాంలో ఎంపీ మిధున్ రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయంటూ అరెస్ట్ చేశారు అధికారులు. అక్కడి నుంచి కోర్టులో హాజరుపరిచి.. ఆ తర్వాత రిమాండ్ కింద రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు అధికారులు. పలుసార్లు బెయిల్ పిటీషన్ డిస్మస్ అయ్యింది. ఛార్జిషీటు ఇంకా దాఖలు చేయకపోవటంతో ఏసీబీ కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చింది. మంగళవారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యే అవకాశం ఉంది.

## కృష్ణా నదికి వరదపోటు

**-పలు ప్రాంతాల ప్రజల అప్రమత్తం**



**విజయవాడ,సెప్టెంబర్29 (నినాదం):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల ధాటికి కృష్ణా నదికి వరద ఉధృతి పెరిగింది. ఇప్పటి వరకు సుమారు 6 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలటంతో నది పరివాహ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు. అయితే అవనిగడ్డ నియోజకవర్గంలో పులిగడ్డ ఆక్యిడి÷-టకెను, కే. కొత్తపాలెం వద్ద వరద ప్రవాహాన్ని, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాలాజీ పరిశీలించారు. కాగా, జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే తొట్ల వల్లూరు, నాగాయలంక, మోపిదేవి మండలాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాలాజీ వెల్లడించారు. నది పరివాహక ప్రాంతం లోపల గ్రామాల్లోని ప్రజలనను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

## సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు**

**విజయవాడ,సెప్టెంబర్29(నినాదం):** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలలో పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారికి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని చంద్రబాబు నాయుడు వివరించారు. సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. చినరాజగోపురం వద్ద స్థానాచార్యులు శివ ప్రసాద్‌శర్మ సీఎంకు పరివేష్టం కట్టారు.

## ట్రూ అప్' పేరిట విద్యుత్ భారం మోపిన జగన్

**-మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి**

**గుంటూరు,సెప్టెంబర్29(నినాదం ):** బాదుడే బాదుడు నినాదంలో 'ట్రూ అప్' పేరిట విద్యుత్ భారాన్ని ప్రజలకు జగన్ పరిచయం చేశారని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. గతంలో విద్యుత్ ఛార్జీల భారం ఇప్పటికీ భరిస్తున్నామని అన్నారు. ఇవన్ఈనమరచి జగన్, ఆయన బృందం విమర్శలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం 'ట్రూ డౌన్' పేరును పరిచయం చేస్తోందని చెప్పారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన చంద్రబాబు.. వీలైతేనే తగ్గిస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. కానీ, అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే చిత్తశుద్ధితో ఛార్జీలు తగ్గించి చూపించారని చెప్పారు. హ్యాండ్‌ల్యూమ్స్, సెలూన్‌లకు సబ్సిడీ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. స్వలాభం కోసం అధిక మొత్తానికి విద్యుత్ కొనుగోలు చేసిన జగన్ ప్రభుత్వం.. వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిందని మండిపడ్డారు. శాసనమండలిలోనే ట్రూ డౌన్‌పై ప్రకటన చేయాలని భావించామని, అయితే, కాఫీ కోసం వైకాపా సభ్యులు గొడవ చేసి.. ముఖ్యమైన అంశం సభకు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు.

## నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా?

**-మాజీఎంపి చింతామోహన్ ఆగ్రహం**

**అమరావతి,సెప్టెంబర్29(నినాదం ):** ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'భారత దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సాగుతోంది. 11 ఏళ్లుగా ప్రధానిగా మోడీ కొనసాగుతున్నారు. నల్లధనం బయటకు తీస్తా అన్న మోడీ ఇప్పటికి ఒక్క రూపాయి తీసాడా?. మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడీ ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయినా ప్రధాని ఇచ్చాడా?. ఉద్యోగాలు రాక పట్టభద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తన సొంత నియోజకవర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య గొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనార్టీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడేవారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలా లేదు. పనికిమాలిన మాటలు మాట్లాడుకునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు. రాష్ట్రంలో పేరుకే కూటమి.. కానీ వారిలో వారికే ఐక్యత లేదు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికలు పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. చంద్రబాబుపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా తప్పు. పెండింగ్ లో ఉన్న 15 మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అమరావతి కి ఉన్న నిధులు మెడికల్ కళాశాలల నిర్మాణానికి లేవా?' అని చింతా మోహన్ ప్రశ్నించారు.

## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**తిరుమల,సెప్టెంబర్29 (నినాదం):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమ వారం ఉదయం 8 గంట లకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్యా వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ జలెం శ్రీనివాస రావు, (రుణగ్రహీత), 2. శ్రీమతి జలెం విజయ కుమారి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 1-21, జలెం వారిపేట, నాగారం, చర్చి దగ్గర, గ్రామీణ, మామిడికుదురు, ఆంధ్రప్రదేశ్-533247. రుణ ఖాతా నెం. AP/RAJ/AMLP/A000000506. | 18-06-2025 Rs. 6,66,975/- | 26-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు సబ్-రిజిస్ట్రీ, మామిడికుదురు మండలం, నాగారం గ్రామ పంచాయతీ పరిధి, నాగారం గ్రామం, ఆర్.ఎస్.నెం. 26-5 451.82 చదరపు స్థలం, దీనిలో ఐటెమ్ నెం:1 176.4 చదరపు గజాల స్థలం, ఆర్.సి.సి భవనంతో కూడిన డోర్ నెం. 1-21. సరిహద్దులు: తూర్పు: జాలెం అంబేద్కర్ మరియు ఇతరుల స్థలం - 38'.00" దక్షిణం: జాలెం ప్రకాష్ స్థలం- 42.'00", పశ్చిమం: జాలెం ప్రకాష్ స్థలం - 37'.6", ఉత్తరం: జాలెం నాగవేణి స్థలం మరియు ఐటం నెం. 2 42'.00" ఐటం నెం. 2: 39.33 చదరపు గజాల విస్తీర్ణం పాసేజ్. సరిహద్దులు: తూర్పు: జాలెం అంబేద్కర్ స్థలం మరియు ఇతరుల స్థలం - 59'000", దక్షిణం: ఐటెమ్ నెం. 1 స్థలం - 6'00", పశ్చిమం: జాలెం నాగవేణి స్థలం- 59'.00', ఉత్తరం: పంచాయతీ సిమెంట్ రోడ్డు - 6'.00". మొత్తం అన్ని అనుభోగ హక్కులతో ఐటెమ్ నెం.1 మరియు 2 కలిపి 215.73 చదరపు విస్తీర్ణంలో ఉన్న స్థలం. | | |
| 2 | 1. శ్రీ శ్రీను మండపతి (రుణగ్రహీత), 2. శ్రీమతి పరలక్ష్మి మండపతి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: దుర్గా ఆలయం దగ్గర, మలికిపురం మండలం, ప్రస్తుత డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం పూర్వం తూర్పు గోదావరి, ఆం.ప్ర.-5333244. రుణ ఖాతా నెం.లు AP/RAJ/AMLP/A000000390. | 12-06-2025 Rs. 24,08,730/- | 26-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా, రాజోల్ సబ్-రిజిస్ట్రీ, మలికిపురం మండలం, గూడపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం, గూడపల్లి గ్రామం, జీరోయిట్ డ్రై, ఆర్.ఎస్.నం. 162/2, 291 చదరపు గజాల స్థలంతో సమానమైన 0-06 సెంట్లు, పూర్తి విస్తీర్ణంలో డోర్ నెం. 2-777 కలిగిన ఆర్.సిసి భవనం (ప్లింత్ ఏరియా 815 చదరపు అడుగులు) 2.30 సెంట్లు కలిగిన ఆస్తి. సరిహద్దులు: తూర్పు: మండపాటి సుబ్బారావు భూమి, దక్షిణం: సూరిమేను ఈశ్వరరావు భూమి, పశ్చిమం: మండపతి సత్యనారాయణ భూమి, ఉత్తరం: మండపతి వెంకటేశ్వరరావు భూమి మరియు ఉమ్మడి మార్గం. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 30-09-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి టి.కవిత భర్త టి.మురగయ్య (రుణగ్రహీత), 2. శ్రీ టి. మురుగయ్య తండ్రి టి.ముత్తయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: మెదవాడ, ఎస్ ఆర్ పురం, చినతయ్యూరు, మల్రిపల్లె, శ్రీరంగరాజపురం, చిత్తూరు (జిల్లా)-517167. రుణం నెం. AP/CTR/CHTR/A000000197. | 12-05-2025 Rs.3,72,828/- | 26-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, కార్వేటినగరం ఉప-జిల్లా, ఎస్ఆర్ పురం మండలం, చిన్నతయ్యూరు గ్రామపంచాయతీ, యెగువమొదవాడ గ్రామ కంతం, సర్వే నెం: 201-13, 88.88 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పశ్చిమం: ఎ.శాంతి ఇల్లు, ఉత్తరం: పువ్వులమ్మ ఇల్లు, దక్షిణం: కమ్యూనిటీ హాల్. | | |
| 2 | 1. శ్రీ షేక్ కాజా రహంతుల్లా తండ్రి ఎస్.కాసిమ్ సాహెబ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి షేక్ బీబీజాన్ భర్త షేక్ కాజా రహంతుల్లా (సహ-రుణగ్రహీత). 3. శ్రీ షేక్ అనిల్ తండ్రి షేక్ కాజా రహంతుల్లా (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: చింతల దేవి, కొండాపురం నెల్లూరు జిల్లా-524239. రుణం నెం. AP/NLR/NLOR/A000000293. | 14-05-2025 Rs.9,72,558/- | 27-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వింజమూరు సబ్-రిజిస్ట్రేషన్, కొండాపురం మండలం, చింతల దేవి గ్రామపంచాయతీ, చింతలదేవి గ్రామం, సర్వే నెం: 644, దానిలో 23 అంకనామాలు లేదా 184 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: షేక్ మీరయ్య ఇల్లు, దక్షిణం: సుంకర మల్లికార్జున ఇల్లు. ఈ సరిహద్దుల్లో 23 అంకనామాలు లేదా 184 చదరపు గజాల స్థలం దానిలో 10 అంకనామాలు లేదా 720 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ గల ఇల్లు, అసెస్‌మెంట్ నెం: 340, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ వాల్, హ్యాండ్ పంప్ మొదలైనవి మరియు అన్ని అనుభోగ హక్కులతో సహా. | | |
| 3 | 1. శ్రీమతి పి.ఇంద్ర భర్త పి.క్రాంతి కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీ పి.క్రాంతి కుమార్ తండ్రి పి.మురగయ్య (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 2-22, హరిజనవాడ పూతలపట్టు, చిత్తూరు (జిల్లా)-517124. రుణం నెం. AP/NLR/NLOR/A000000723. | 12-05-2025 Rs.10,37,758/- | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): చిత్తూరు జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప జిల్లా, చిత్తూరు, తవణంపల్లి మండలం, పుణ్యసముద్రం గ్రామపంచాయతీ, పుణ్యసముద్రం గ్రామ ఖాతాలు, పుణ్యసముద్రం సర్వే నం: 39/6, సదరు స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం. సరిహద్దులు: తూర్పు: పావనమ్మ ఇల్లు మరియు స్థలం, పశ్చిమం: మురగేశన్ ఇల్లు, ఉత్తరం: సిసి రోడ్డు దక్షిణం: వినాయకం ఇల్లు తూర్పు-పశ్చిమ మధ్య 22 అడుగులు, లేదా 6.71 మీటర్లు, ఉత్తరం-దక్షిణం 28 అడుగులు, లేదా 8.54 మీటర్లు, 616 చదరపు అడుగులు లేదా 68.44 చదరపు గజాల విస్తీర్ణం, పూర్తిగా మరియు సదరు స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం 577.5 చదరపు అడుగులు. | | |
| 4 | 1. శ్రీమతి బోడి పుష్పలత తండ్రి ఎం.వెంకయ్య (రుణగ్రహీత), 2. శ్రీ బోడి ప్రసాద్ తండ్రి బి. రామనాయుడు (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 1-1, అన్నవరం(గ్రా), జలదంకి (మం), నెల్లూరు జిల్లా-524223. రుణం నెం. AP/NLR/NLOR/A000000660. | 15-05-2025 Rs.8,37,578/- | 25-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, కావలి సబ్-రిజిస్టర్ ఆఫీస్, జలదంకి మండలం, అన్నవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, అన్నవరం గ్రామం, సర్వే నెం: 404, అసెస్‌మెంట్ 484 గల ఇంటి స్థలం. సరిహద్దులు: తూర్పు: బోడి చిన్నయ్య ఇల్లు,పశ్చిమం: బోడి వెంకటేశ్వర్లు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: అలూరి నరస రెడ్డి స్థలం. ఈ సరిహద్దుల్లో 36 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16 అంకనామాలు లేదా 132 చదరపు గజాల స్థలం, దీనిలో 380 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, స్థిర తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మొదలైనవి మరియు దానిలోని అన్ని అనుభోగ హక్కులతో సహా. | | |
| 5 | 1. శ్రీ చింతకుంట పెద్ద కులయప్ప తండ్రి సి.దస్తగిరి (రుణగ్రహీత), 2. శ్రీ చింతకుంట దస్తగిరి తండ్రి సి.నాగన్న (సహ-రుణగ్రహీత). 3. శ్రీ చింతకుంట చిన్నకులయప్ప తండ్రి సి.దస్తగిరి (సహ-రుణగ్రహీత). 4. శ్రీ చింతకుంట దిల్షాద్ బేగం కేరాఫ్ చింతకుంట పెద్ద కులయప్ప (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డి.నెం. 15-347, మదీనపురం వేంపల్లె, కడప (జిల్లా)-516329. రుణం నెం. AP/CDP/CUDP/A000000150. | 12-05-2025 Rs.32,96,854/- | 23-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): కడప జిల్లా, వెంపల్లి మండలం, వెంపల్లి పంచాయతీ రోడ్డు, 13వ వార్డు, రామలింగయ్య తోట, శేషప్పతోట ఏరియా వద్ద ఉన్న సర్వే నెం. 498/1లోని 100 చ..గ.ల విస్తీర్ణము కలిగిన నివాస ప్లాట్ నెం. 10 గల ఆస్తి సెక్యూరిటీగా ఆఫర్ చేయబడినది. మొత్తం విస్తీర్ణం: 100 చదరపు గజాలు. సరిహద్దులు: తూర్పు: ఇతరుల దొడ్డి రాస్తా స్థలం, పశ్చిమం: 18 అడుగుల రాస్తా, ఉత్తరం: చరణ్ రెడ్డి స్థలం, దక్షిణం: వై. శివా రెడ్డి సైట్. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 30-09-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై 600015
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం- IV-A (రూల్ 8 (6)కి సంబంధించిన నిబంధనను చూడండి) ఇ-వేలం సహిత అమ్మకం కొరకు పబ్లిక్ నోటీసు (అనుబంధం - IV-A) (రూల్ 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు ప్రాంతీయ కార్యాలయం:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎదురుగా. ఎస్‌బిఐ బ్యాంక్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ సంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి రూ. 54,50,121/- కి సంబంధించి "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ పండి శ్రీనివాసులు, తండ్రి పండి వీరస్వామి, ....రుణగ్రహీత 2. శ్రీమతి పండి భువనేశ్వరి నివాసం: నవలాకుల గార్డెన్స్, 4వ మైలు, నీలూర్ నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: 524002 | 15.11.2024 రూ. 46,84,582/- బిడ్డు పెంపుదల మొత్తం రూ. 10,000/- | 19.04.2025 / 26.09.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 54,50,121. | రూ.56,54,880/- ఐయానా (ఇఎండి) రూ. 5,65,488/- | 06.10.2025 11.00 గం.లు-14.00 గం.లు ఐయానా ఆఖరి తేది: 19.10.2025న సా.5 గం.ల వరకు ఇ-వేలం తేది /సమయం: 20.10.2025న 11.00 గం.లు-13.00 గం.లు |

స్థిరాస్తి వివరణ/ సెక్యూర్డ్ ఆస్తి: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, ఫతేఖాన్‌పేట్, సి.ఎ.ఎస్. నెం. 500/3ఎ1, పెండెంవారి స్ట్రీట్, మున్సిపల్ వార్డ్ నం: 23, పాత డోర్ నెం. 531, కొత్త డోర్ నెం. 240, అసెస్‌మెంట్ నం: 1031030931 రూఫ్ ఇంటి స్థలం మొదలైనవి యావత్తు. సరిహద్దులు: తూర్పు: వర్షపు నీటి మార్గానికి సమీపంలో పాలదుగు యశోదమ్మ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: ఉమ్మడి వర్షపు నీటి మార్గానికి సమీపంలో కనుప రెడ్డి వెంకయ్య ఇల్లు, దక్షిణం: కందులూరు కోటేశ్వరమ్మ ఇంటి స్థలం, 14 అంకనాలు లేదా 112 చదరపు గజాల స్థలం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు 658.66 చదరపు అడుగులు, దానిలో మొదటి అంతస్తులో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు 698.41 చదరపు అడుగులు, ఈ ఇంటిలో అమర్చిన తలుపులు, డోర్‌ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం: 077501 & 015497 మొదలైనవి, మరియు వాటికి సంబంధించిన అనుభోగ హక్కులు మరియు అనుబంధాలతో కలిపి.

చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు విజయవాడ వద్ద చెల్లించబడేలా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను. ఖాతాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: ఎ) ఖాతా పేరు:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ బి) బ్యాంక్ పేరు:- HDFC, సి) ఖాతా నెం.- HHFLTDAPNLRNLORA260, డి) IFSC కోడ్:- HDFC0004989.

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు: 1. ఆస్తి "ఎక్కడ ఉందో, ఏదైతే ఉంది & రికోర్స్ బేసిస్ లేకుండా" విక్రయించబడుతోంది. అటువంటి విక్రయం ఎలాంటి వారెంటీలు & నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి / అస్సెట్స్ వివరాలు (ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం కోసం పేర్కొనబడ్డాయి మరియు ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా విస్మరణకు జవాబుదారీ కాదు. వాస్తవమైనది ప్రస్తుతం ఉన్న & కొలతలు భిన్నంగా ఉండవచ్చు 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం విక్రయ నోటీసు అనేది సాధారణ ప్రజలకు తమ బిడ్‌లను సమర్పించమని ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క పక్షాన ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యం వహించదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/ల సమర్పణకు ముందు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి / ఆస్తులు మరియు క్లెయిమ్‌లు / బకాయిల యొక్క టైటిల్ & ప్రస్తుత స్థితి గురించి స్వంత స్వతంత్ర విచారణలు / తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందించబడిన వేలం. ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా మొత్తం వేలం ప్రక్రియను ఏర్పాటు చేసి సమన్వయం చేస్తుంది. 5. బిడ్డర్లు తమ ఎంపిక స్థలం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ స్వంతం, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంలో ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం- 68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా -122003 (సంప్రదింపులు నం. 7291981124,25,26) మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ పి. ధరణి కృష్ణ మొబైల్ 9948182222. ఇమెయిల్: andhra@c1india.com 7. ఇ-వేలం విక్రయంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు ముందుగా https://www.bankeauctions.comలో తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు వినియోగదారు ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్‌ను స్వీకరించిన వెంటనే దానిని మార్చుకోవాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించబడతారు. 8. ఇ-వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి ఉన్న బిడ్డర్లు 19.10.2025న లేదా ఆలోగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"కి అనుకూలంగా డిమాండ్ డ్రాఫ్/NEFT/RTGS ద్వారా 10% రిజర్వ్ ధర (పైన పేర్కొన్న విధంగా) వాపసు చేయదగిన బయానాను డిపాజిట్ చేయాలి. 9. బిడ్ ఫారమ్‌ను (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్)తో పాటుగా బిడ్ ఫారమ్‌లో పొందాలనుకునే బిడ్డర్లు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి, చిరునామా: నివాసం: డోర్ నెం. 15-12-12,ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, కర్నూల్ టౌన్ & జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003కి 19.10.2025న సా.05:00 గం.ల వరకు సీల్డ్ కవర్‌లో బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా సమర్పించాలి. సీలు వేసిన కవర్‌లో సమర్పించాలి. సీల్డ్ కవర్ పై "శ్రీ పండి శ్రీనివాసులు" యొక్క ఆస్తి కొరకు ఖాతా నెం. AP/NLR/NLOR/A000000260 & CO/CPC/CPOF/A000003704కు సంబంధించి "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ - (పైన పేర్కొన్న విధంగా) ఆస్తి అని వ్రాయాలి. 10. బయానాతో బిడ్‌ల సమర్పణ చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి అతనికి అందిన బిడ్‌లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్‌ల వివరాలను నిర్ధారించాలి (సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద రిజర్వ్ ధర కంటే ఎక్కువగా తమ బిడ్‌లను కోట్ చేసి, పేర్కొన్న బయానాను చెల్లించిన వారు) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇ-వేలం విక్రయ నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ / వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఆ బిడ్డర్‌లను మాత్రమే అనుమతించడానికి వీలు కల్పిస్తుంది. 11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కటి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేస్తే ప్రతిసారి వేలం ముగింపు సమయం 10 నిమిషాలు స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 12. ఒకసారి చేసిన బిడ్‌లు రద్దు చేయబడవు లేదా ఉపసంహరించబడవు. బిడ్డర్‌కు ఇచ్చిన వినియోగదారు ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతను మాత్రమే చేసినవిగా పరిగణించబడతాయి., 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ యొక్క తుది మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, నివాసం: డోర్ నెం. 15-12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, కర్నూల్ టౌన్ & జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003 వారికి ఇ-మెయిల్ ద్వారా నిర్ధారించుకోవాలి మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడినందుకు సర్వీస్ ప్రొవైడర్., 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన అదే రోజున అతనికి పేరున ఖరారైన వెంటనే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున DD/Pay order/NEFT/RTGS/Chq ద్వారా విక్రయించిన తేదీ నుండి 15 రోజులలోపు బిడ్ మొత్తంలో మిగిలిన 75%ను చెల్లించవలెను. 15. విజయవంతమైన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు నిర్దిష్ట సమయంలోగా పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైనట్లయితే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తి మళ్లీ జప్తు చేయబడుతుంది మరియు తిరిగి అమ్మకానికి పెట్టబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ యొక్క అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన సంపూర్ణ అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా తదుపరి సమయాన్ని మంజూరు చేయవచ్చును. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% టిడిఎస్‌ని చెల్లించాలి (విక్రయం ద్వారా వచ్చిన మొత్తంలో) మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు మొత్తం అమ్మకపు ధర (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గింపు తర్వాత) జమ చేయాలి, బయానా సర్దుబాటు చేయబడుతుంది. అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని రోజులలోపు లేదా అధీకృత అధికారి అంగీకరించి భావించిన ఇతర పొడిగించిన సమయం లోపు డిపాజిట్ చేయవలెను. లేనిచో బయానా జప్తు చేయబడుతుంది. 18. మునిసిపల్/పంచాయితీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏదైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) సేల్ సర్టిఫికేట్ జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్లు వేయబడతాయి. 19. మొత్తం కొనుగోలు ధర / బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసిన తర్వాత మరియు అన్ని పన్నులు / ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా సేల్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుషంగిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం విక్రయ ప్రక్రియను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం షెడ్యూల్ చేయబడిన విక్రయ తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించుటకు వీలులేదు. 23. బిడ్‌లను సమర్పించిన అన్ని బిడ్డర్లు, ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను సంప్రదించండి: శ్రీ సి. నాగ నరసింహులు మొబైల్ నెం. 9885649400. 25. పైన తెలిపిన తేదీ/ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుట గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు ఈ ప్రచురణ కూడా 30 (ముప్పై) రోజుల నోటీసుగా ఉంటుంది.

ప్రదేశం: నెల్లూర్, తేది: 27.09.2025 సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

## ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !



ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి చూస్తున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికుల పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మనవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజాయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమిండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్ట్‌లు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఎడిటోరియల్



# నేతల నిర్లక్ష్యం నీడన ఎన్‌టీపీసీ కార్మికులు

పెద్దపల్లి జిల్లా రామగుండం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎన్ టీ పీ సీ) ప్లాంట్ లో దాదాపుగా 5000 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేయుచున్నారు. చాలి చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకు వస్తు అనేకమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్లాంట్‌లో పని చేస్తున్నారు. 1985 నుండి ఇప్పుడు వరకు పని చేయుచున్న కార్మికుల వయస్సు దాదాపు 60 కి దగ్గర పడుతున్నాయి. అలాంటి కార్మికులను తీసివేయడానికి ఎన్‌టీపీసీ యజమాన్యం కృతనిశ్చయంతో ఉన్నది. ఎన్నో కష్టాలు ఎదురుకుంటు కార్మికులు ఉత్పత్తిలో భాగస్వామ్యం అవుతూపోరాటాల ద్వారా వాళ్ల హక్కులను సాధించు కున్నారు. ఈరోజు ఎన్‌టీపీసీ ప్లాంటు జాతీయస్థాయిలో వెలుగు అంది స్తూ నడుస్తు ఎన్నో జాతీయ అవార్డులు రివార్డులు సాధించుకున్న కాంట్రాక్టు కార్మికుల యొక్క శ్రమే కాకుండ శక్తి, చెమట చుక్కలను ధారా పోస్తున్నారు. చమట చుక్కలకు ఖరీదు కట్టే షరాబు లేడని శ్రీ శ్రీ అన్నట్లు ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు కష్ట పడుతున్న పనికి తగ్గట్టుగా జీతాలు లేకపోవడం శోచనియం.

## చాలిచాలని జీతాలతో, జీవితాలు



పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతం నుండి ఎమ్మె ల్యేగా ఎంపీగా గెలిచినా నాయకులు ఈ ప్రాంత కాంట్రాక్టు కార్మికుల ఓట్లతోనే అత్యధిక మెజార్టీతో గెలిచి తమ రాజకీయ భవిష్యత్తు నిర్మించుకున్నారు. కానికార్మికుల బతుకుల,భవిష్యత్తు గురించి ఇప్పటి వరకు గెలచిన ఎమ్మెల్యేలు కాని ఎంపీలు పూర్తి స్థాయిలో పట్టించుకున్న దాఖలాలు లేక పోవడం సిగ్గుపడవల సిన అవసరం ఉంది.తెలంగాణ సాధిం చుకున్న తర్వాత కాంట్రాక్టు కార్మికుల బతుకులు మారుతాయి అనే ఆశ పెట్టుకున్న ఎన్‌టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు గతంలో ఒకే పార్టీగూటి పక్షులు అయిన టిఆర్ఎస్ పార్టీ నుండి పెద్దపల్లి నుండి గెలచిన ఎంపీ, బాల్క సుమన్, వివేక్ నందు, ఎమ్మెల్యే కోరకంటి చందర్‌ల హయంలో ఎన్‌టీపి సీ కాంట్రాక్ట్ కార్మికుల బతుకులు మారుతాయి అని ఆశపడ్డ వాళ్లకు నిరాశ ఎదురైయింది ఇపుడున్న ఒకే గూటి పక్షులైన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మక్కా న్ సింగ్,ఎంపి వంశీలుస్టేజీల పైన C కార్మికుల హక్కుల కోసం ఎన్నో వాగ్దానాలు చేసినారు. ఈనాడుకార్మికులకష్టాలనుమ రిచిపోయినారు. సెంట్రల్ రైల్వే డిపార్ట్మెంట్లో పర్మనెంట్ ఉద్యోగ పనిచేసిన రిటైర్మెంట్ అయిన రైల్వే కార్మికులను ఐదు సంవత్సరాల గ్యారెంటీతో లోకో పైలట్లను, అలాగే వ్యాగన్ మెయింటెనెన్స్ టెక్నీషియన్లను తీసుకొని పని చెయంచు కుంటున్నారు. ఎన్‌టీపీసీ ప్లాంట్‌లో 35 నుండి 40 సంవత్సరాల వరకు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను 60 సంవత్సరాల పేరుతో ఎన్‌టీపి సీయజమాన్య




తొల గించు చున్నది. ఇది అన్యాయమని ఎన్‌టీపి సీకార్మి కులు గొంతెత్తి ప్రశ్నించుతున్న పట్టించుకునే రాజకీయ నేతలు లేక పోవడం కార్మికుల సిగ్గుపడు తున్నారు. ఎన్‌టీపి సీప్లాంట్‌లో కాంటాక్ట్ కార్మికుల పక్షాన పని చేసే కార్మిక సంఘాలు అటు మేనేజ్మెంట్ కు బాధ కలుగకుండా ఇటు కాంట్రాక్ట్ కార్మికుల వద్ద బదునాం కాకుండ రెండు నాలుగుల దోరణితో పని చెయంచుకుంటున్నరు. మొదటిg నుండి కాంట్రాక్టు కార్మికుల విషయంలో ఐఎన్‌టియుసి నాయకులు బాబర్ సలీం బాష 60 సంవత్సరాల కార్మికులను తొలగించే విషయంలో గతంలో చేసుకున్న అగ్రి మెంట్ విషయంలో కార్మికులకు ధైర్యం చెబుతూ మేనేజ్మెంట్ తో మాట్లాడడం జరుగుతున్నది. 2025 సెప్టెంబర్ లో మంచిర్యాల ఆర్ ఎల్ సి వద్ద ఎన్ టీ పి సీ యజమాన్యం, ఐఎన్‌టీసి నాయకులు అలాగే మేనేజ్మెంట్ ఎన్‌టీపీసీ కాంట్రాక్టులు అందరూ 60 సంవత్సరాల పేరుతో తొలగిస్తున్న కార్మికుల విషయంలో ఎన్‌టీపీసీ యజమానియాన్ని మీరు మరొకసారి మానవత దృక్ప థంతో ఆలోచించగలరని అంతేకాకుండా సీనియర్ కార్మికులు వెల్లి పోవడం వలన ప్లాంట్లో కొన్ని అనేక ఇబ్బందులు ఎదురవుతయన్నది నగ్న సత్యం. ఏది ఏమైనా కాంట్రాక్టు కార్మికుల విష యంలో అన్ని పార్టీలనేతలతోపాటు పెద్దపల్లి జిల్లా కార్మిక నాయ కులు, స్థానిక యంపి, ఎమ్మెల్యేలు, ముందుకువచ్చిఎన్ టిపిసి యజమాన్యం 60 సంవత్సరాల పేరుతో కార్మికులను తొలగించే విధానాన్ని ఉపసంహరిం చుకోవాలి. గతంలో చేసుకున్న అగ్రి మెంట్ను వెంటనే అమలు పరచాలి. కార్మికులను వేధించే పద్ధతులు మానుకో వాలి.కాంట్రాక్ట్ కార్మికులం దరికీ సబ్సిడీతో కూడిన క్యాంటీన్ వసతులు కల్పించాల్సిన బాధ్యతగా ముందుకు సాగవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ ఎన్ టి పి సి లో తక్కువ వేతనం కు ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకున్న తక్కువ వేతనం తో పర్మినెంట్ లేకున్న చెమట చుక్కలు ధార పోసిన కార్మికులకు మరో అవకాశం కల్పించే బాధ్యత పెద్దపల్లి నాయకులకు పాలకులకు వాళ్ళ ఓట్ల తో గెలచిన పాలకుల బుజా స్కందాలపై ఉంది.





**బాలసాని రాజయ్య**
**పెద్దపల్లి జిల్లా, 9866102315**

# నల్లధనంలో మోడీ రూపాయి అయినా తెచ్చాడా?

## చంద్రబాబు 15 ఏళ్ల పదవిలో ఏం చేశారు: మాజీఎంపి చింతామోహన్ ఆగ్రహం



**అమరావతి,సెప్టెంబర్29(నినాదం):** ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతా మోహన్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. 'భారత దేశ వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర సాగు తోంది. 11 ఏళ్లుగా ప్రధానిగా మోడి కొనసా గుతున్నారు. నల్లధనం బయటకు తీస్తా అన్న మోడీ ఇప్పటికి ఒక్కరూపాయి తీసాడా?. మోడీ చెప్పిన వాగ్దానం అమలులో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ప్రతిఒక్కరి ఖాతాల్లో 15 లక్షలు వేస్తామన్న మోడి ఇంతవరకు ఒక్క పైసా కూడా వేయలేదు. ఒక్క ఉద్యోగం అయి నా ప్రధాని ఇచ్చాడా?. ఉద్యోగాలు రాక పట్టభద్రులు పారిశుధ్య కార్మికులుగా మారుతున్నారు' అని చింతా మోహన్ ఫైర్ అయ్యారు. '15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్రానికి ఏమైనా చేశాడా?. తన సొంత నియోజక వర్గానికి కూడా ఏమి చేయలేదు. అభివృద్ధి అభివృద్ధి అంటున్న చంద్రబాబు కనీసం ఇడ్లీ కొట్టు కూడా పెట్టలేదు. సామాజిక న్యాయం అంటూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. చంద్రబాబు స్వార్థరాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్యగొడవలు పెట్టారు. దళితులకు న్యాయం అంటున్న నీవు 2 ఏళ్ళు సీఎంగా మాదిగలకు ఇవ్వు. దళితులు, మైనారిటీలు సంతోషంగా లేరు. ఒకప్పుడు పేదల గురించి అసెంబ్లీలో మాట్లాడేవారు కానీ.. ఇప్పుడు పరిస్తితి అలాలేదు. పనికిమాలిన మాటలు మాట్లాడుకునేందుకు అసెంబ్లీని వాడుకుంటున్నారు.రాష్ట్రంలో పేరుకే కూటమి.. కానీ వారిలో వారికే ఐక్యత లేదు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికలు పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఈవీఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. చంద్రబాబుపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఏర్పడింది.మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం పూర్తిగా తప్పు. పెండింగ్‌లో ఉన్న 15 మెడికల్ కళాశాలల నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అమరావతికి ఉన్న నిధులు మెడికల్ కళాశాలల నిర్మాణానికి లేవా?' అని చింతా మోహన్ ప్రశ్నించారు.

## సరవస్వతీ దేవిగా
# కనకదుర్గమ్మ
### ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు



**విజయవాడ,సెప్టెంబర్29(నినాదం):** ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. 'మూలా నక్షత్రం' కావడంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తులను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్భగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణి చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.


# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు



**తిరుమల,సెప్టెంబర్29(నినాదం):** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడుశ్రీకోదండరాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హను మంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రి వాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.

సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,



# సద్దుల బతుకమ్మ వేడుకలు

## పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం



**హైదరాబాద్,సెప్టెంబర్29(నినాదం):** సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవా లన్న సందిగ్తత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్గంగా కొన్నిచోట్ల బుధవారం జరుపు కోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజుసద్దుల బతుకమ్మ నిర్వహించడం గమ నార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేక మైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరువాడా వారంరోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడప డుచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతు కమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుక మ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే.ఇలా 9రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతు కమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపు తామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకో వడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదా యాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబం ధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెద జల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామా జిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం సద్దుల బతుకమ్మ ప్రత్యేకత.





మంగళవారం 30 సెప్టెంబర్ 2025

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం



## మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రతి ఆడపడుచుకు అండగా కాంగ్రెస్ సర్కార్

### జమ్మికుంటలో ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్

### సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం):** మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని టిపిసిసి ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ అన్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా హుజరాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్ జమ్మికుంట ఇల్లంతకుంట కమలాపూర్ వీణవంక మండలాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వెంకట్ కు స్థానిక కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేదికపై నుండి ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు సంక్షేమ పథకాలలో పెద్దపీట వేస్తుందని రాబోయే రోజుల్లో కూడా వారికి మరిన్ని పథకాలను అందించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ఆడపడుచులందరికీ ఆయన సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నగంటి మల్లయ్య నాయకులు కసుబోజుల వెంకన్న సలీం పాషా తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి హమాలి కార్మిక సంఘం నాయకుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఎగ్గని శ్రీనివాస్ గూడెపు సారంగపాణి చింతల శ్యాంసుందర్ రెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యులు అరుకాల వీరేశలింగం తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో శాంతి స్థాపనకు

# మీడియా పాత్ర కీలకం




### శాంతి భారతీయుల సహజధర్మం..

### రాజస్థాన్ గవర్నర్ హరిభావు బాగడే

### బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నేషనల్ మీడియా కాన్ఫరెన్స్

**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం):** అబూ రోడ్(రాజస్థాన్) సమాజంలో శాంతి స్థాపనకు, ఐక్యత, విశ్వాసాన్ని పెంపొందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని రాజస్థాన్ గవర్నర్ హరిభావు బాగడే పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ ఆధ్వర్యంలో మౌంట్ అబులోని అబు రోడ్‌లో జరిగిన నేషనల్ మీడియా కాన్ఫరెన్స్-25కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాన్ఫరెన్స్‌ను ప్రారంభించి ప్రసంగించారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ కాన్ఫరెన్స్‌లో దేశ నలుమూలల నుంచి వచ్చిన 500 మందికి పైగా జర్నలిస్టులు, పత్రికల సంపాదకులు, ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, రేడియో, డిజిటల్ మీడియా వారు పాల్గొన్నారు. హరిభావు బాగడే మాట్లాడుతూ..మీడియా ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమని చెప్పారు. ప్రజాస్వామ్యం భారతీయుల రక్తంలో ఉందని వెల్లడించారు. కులంపైన కాకుండా జాతీయ దృక్పథం, ఆలోచనల ప్రాతిపదికపైన ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయమై మీడియా దృష్టి సారించాలన్నారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వం, పర్యావరణ పరిరక్షణపై స్పృహ, అవగాహన కల్పించడంలో బ్రహ్మకుమారీస్ కీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అంకితభావం, క్రమశిక్షణతో భారతీయ సంస్కృతి పరిరక్షణకు, గ్రామాలు, సమాజ అభివృద్ధికి బ్రహ్మకుమారీస్ పని చేస్తున్నారని వెల్లడించారు. శాంతి భారతీయుల సహజధర్మమని స్పష్టం చేశారు. బ్రహ్మకుమారీస్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ బీకే మోహిని మాట్లాడుతూ..శాంతి మన సహజ ధర్మమని చెప్పారు. జ్ఞానవ్యాప్తిలో, సమాజం సామరస్యం, ఆనందరం వెల్లివిరిసేలా చేయడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని వెల్లడించారు. భోపాల్ మఖన్‌లాల్ చతుర్వేది నేషనల్ యూనవర్సిటీ ఆఫ్ జర్నలిజం హెడ్ ప్రొఫెసర్ సంజయ్ ద్వివేది మాట్లాడుతూ..మీడియాను దేశ కండ్లుగా అభివర్ణించారు. జర్నలిస్టులుగా ప్రతిరోజూ మీరు భారతీయ చరిత్రను రాస్తున్నారన్నారు.బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ చైర్‌పర్సన్ బీకే కరుణాబాయి మాట్లాడుతూ..ఈ కాన్ఫరెన్స్ పబ్లిసిటీ కోసం నిర్వహించింది కాదని, ప్రతి ఒక్కరిలో సంతోషం, శాంతి పెంపొందేలా, ఆ అనుభూతి కలిగేందుకు ఉద్దేశించి నిర్వహించినదని వెల్లడించారు. 'శాంతి, ఐక్యత, నమ్మకం' మానవ సమాజంలో పెంపొందేలా చేయడమే కాన్ఫరెన్స్ థీమ్ అని మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బీకే సరళ చెప్పారు. ఈ కాన్ఫరెన్స్‌కు బ్రహ్మకుమారీస్ జైపూర్ జోనల్ కోఆర్డినేటర్ చంద్రకళ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ నుండి హాజరైన కుడుతాడి బాపురావు మాట్లాడుతూ...ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రతిఒక్కరూ తమ ప్లాట్‌ఫాం వేదికగా రాస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ఫేక్ న్యూస్, నెగెటివిటీ ట్రోలింగ్‌కు తావు లేకుండా కంటెంట్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కరుణాకర్, రవీందర్ పాల్గొన్నారు.



## దర్గా తరలింపుపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి

### కేంద్ర మంత్రికి శ్రీరామ్ హనుమాన్ సేన వినతి

**వేములవాడ, సెప్టెంబర్ 29(నినాదం):** రాజన్న ఆలయంలో అన్యమత కట్టడమైన దర్గాను దూరంగా జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ శ్రీరామ్ హనుమాన్ సేన ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ హనుమాన్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లెర్ల శేఖర్ మాట్లాడుతూ తెలంగాణలోనే అతిపెద్ద దేవాలయమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం శుభసూచికం అన్నారు. అయితే అభివృద్ధిలో భాగంగా వందల సంవత్సరాల క్రితం ప్రతిష్ఠించబడిన విగ్రహాలను జరిపి దేవాలయం నిర్మాణం చేస్తున్నారని తెలిసింది. అయితే అదే శివాలయం ప్రాంగణంలో ఉన్న అన్యమత కట్టడాన్ని ఎక్కడ నిర్మాణం చేస్తున్నారు అనే దానిపై ఇప్పటి వరకు భక్తులకు ఎలాంటి విషయాన్ని తెలపలేదని ఆయన పేర్కొన్నారు. ఇట్టి విషయంపై ప్రభుత్వం నుండి సమాచారం సేకరించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. ఏ విధంగానైతే అభివృద్ధి పేరుతో ఉప ఆలయాలను కొన్ని మీటర్ల మేర జరుపుతున్నారో అదే విధంగా దర్గాను కోనేరు పక్కన లేదా వేరే చోట ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా దర్శనం జరిగే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు.

## నేడు, రేపు రెండు రోజులు నియోజకవర్గంలో ఈటెల

**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం) :** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బిజెపి నాయకులు ఈటల రాజేందర్ మంగళవారం బుధవారం రెండు రోజులు హుజురాబాద్ నియోజకవర్గంలో కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉండనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా ఈటల రాజేందర్ రెండు రోజులపాటు నియోజకవర్గంలో ఉండి కార్యకర్తలతో నాయకులతో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలతో నాయకులతో చర్చించనున్నారు. మంగళవారం కమలాపూర్ లోని తన నివాసంలో ఈటెల రాజేందర్ అందుబాటులో ఉండనున్నారు. అలాగే బుధవారం రోజున హుజురాబాద్ లోని దామెర అనురాగ్ బిజెపి నాయకుడి ఇంట్లో కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటారని ఈటెల రాజేందర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.



## వివాహిత అదృశ్యం

**మల్యాల, సెప్టెంబర్ (29 నినాదం):** మండలంలోని పోతారం గ్రామానికి చెందిన దాసరి లత అనే వివాహిత అదృశ్యమైనట్లు మల్యాల ఎస్సై నరేష్ తెలిపారు .ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం దాసరి రవీందర్ తన కొడుకుతో కలిసి ఈనెల 25న మర్రిపల్లిలోని తన కూతురింటికి వెళ్లగా తన భార్య ఎవరికి చెప్పకుండా బట్టలు సర్దుకొని ఎటో వెళ్లిపోయింది అని ఆమె గురించి ఎంత వెతికినా ఆచూకీ తెలియలేదని రవీందర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని ఎస్ఐ వివరించారు.



## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ





### సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్

**జమ్మికుంట సెప్టెంబర్ 29 (నినాదం):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనాదికాలం నుండి నేటి వరకు సద్దుల బతుకమ్మ పండుగ ప్రతిబింబమని హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు అన్నారు. కమలాపూర్, ఇల్లంతకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక మండల కేంద్రాలలో జరిగిన సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలలో పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడి బతుకమ్మను ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని దేశాలన్నీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బతుకమ్మ పండగ వేడుకల వైపు చూస్తుంటారని, ప్రతి మహిళ తన ఇంటి నుండి వివిధ రకాల పువ్వులను అందమైన బతుకమ్మ రూపంలో పేర్చి కుటుంబ సభ్యులతో కలిసి బతకమ్మ ఆటను ఆడుతూ సంతోషంగా గడుపుతారని అన్నారు. సంవత్సర కాలం పాటు మహిళలు బతుకమ్మ పండుగ కోసం ఎదురుచూస్తూ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం తెలంగాణ సాంస్కృతికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ వేడుకలకు భారీ ఎత్తున నిధులు సమకూర్చిందని రాబోయే రోజుల్లో ప్రభుత్వం మరిన్ని నిధులు మహిళల సంక్షేమానికి కేటాయించడానికి సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అధికారులు బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం చేశారని ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు విజయవంతంగా ఏర్పాట్లు చేశారని ఆయన తెలిపారు.బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి మహిళ కుటుంబ సభ్యులతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ తో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. అనంతరం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రణవ్ పాల్గొన్నారు. ఇక్కడ స్థానిక కాంగ్రెస్ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రణవ్ బాబు పాల్గొనగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళతో కాసేపు బతుకమ్మ పాల వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రణవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ పొనగంటి మల్లయ్య తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి దేశిని కోటి సాయిని రవి రావికంటి రాజు కోడం రజిత పెద్ది కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమ పూజ





**మల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం):** దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా నిర్వాహకులు, అర్చకులు అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి విశేష పూజలు అందిస్తున్నారు. కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మహా సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారిని మల్లాపూర్ ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి, కొత్త దాంరాజ్ పల్లి కార్యదర్శి వంశీధర్ రెడ్డి దర్శించుకున్నారు. దుర్గ సేవ సమితి సభ్యులు కండువాతో సత్కరించారు. అనంతరం అమ్మవారి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతగా కాటిపెల్లి రాజేందర్ ప్రవళికగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దుర్గ సేవ సమితి సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



## పట్టుదలతో కష్టపడితే ఏదైనా సాధించవచ్చు

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, సెప్టెంబర్ 29 (నినాదం):** యువత పట్టుదలతో కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధిస్తారని వేములవాడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన యువకుడు విష్ణువర్ధన్ గ్రూప్ వన్ ఫలితాల్లో 189వ ర్యాంకుతో సత్తా చాటి సిద్దిపేట కలెక్టరేట్లో అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్ గా ఉద్యోగ సంపాదించాడు. ఈ క్రమంలో యువకుడిని ఆది శ్రీనివాస్ అభినందించారు. చిన్నతనం నుండే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల మోటివేషన్ క్లాసులు వినడం ద్వారా తాను కూడా ఉన్నత ఉద్యోగం సివిల్ సర్వీసెస్ చేపట్టాలన్న లక్ష్యం ఏర్పడడంతోనే విష్ణువర్ధన్ గ్రూప్ 1 లో ఉద్యోగం సాధించారని తెలిపారు.



## అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### దుర్గామాతను దర్శించుకున్న ప్రణవ్

**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం)** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు బాగా పండాలని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం మంచి పరిణామం అని యువత భక్తి మార్గంలో ప్రయాణించడం వల్ల చెడు అలవాట్లకు దూరంగా ఉండటమే కాకుండా మానసిక ప్రశాంతత దైవచింతన లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ యూత్ నాయకులు సాయిని రవి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కోటి దేశిని సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పూల సందడి

### వైభవంగా బతుకమ్మ సంబరాలు







**వేములవాడ, సెప్టెంబర్ 29(నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గంలోని చందుర్తి, బోయినపల్లి, కోనరావుపేట, వేములవాడ రూరల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఆడపడుచులు తీరొక్క పూలతో రంగు రంగుల బతుకమ్మలను పేర్చి అందంగా ముస్తాబు చేశారు. అనంతరం సాయంత్రం గ్రామ పురవీధుల్లో బతుకమ్మలను ఒకచోట ఉంచి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సంతోషంగా వేడుకలు జర్పుపుకున్నారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో..', 'ఒక్కేసి పువ్వేసి చందమామ...' అంటూ డీజే మోతలతో, బతుకమ్మ పాటలతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం స్థానిక బతుకమ్మ తెప్ప, చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాల్లో ప్రముఖులు, పుర ప్రముఖులు, నాయకులు బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకున్నారు. ఎటు చూసిన పూల జాతర నెలకొంది.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 30 సెప్టెంబర్ 2025


## ఎన్నికల ప్రవర్తన నియమావళి
# పకడ్బందీగా అమలు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సోమవారం షెడ్యూల్ ప్రకటించినందున అన్ని జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులతో ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల ప్రవర్తన నియమావళిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే అమలు అయినందున 24, 48, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించడం జరుగుతుందని, ఇందులో గ్రామ పంచాయతీ ఎన్నికలు కొన్ని జిల్లాలో మూడు విడతలు, మిగిలిన వాటిల్లో రెండు విడతల్లోనే నిర్వహించడం జరుగుతుందన్నారు.అక్టోబర్, 9 నుండి నోటిఫికేషన్ ప్రారంభమై విడతల వారిగా నిర్వహిస్తూ నవంబర్ 11 తో ముగియనున్న ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వనపర్తి జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి





జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల నియమావళి అమలులోకి తీసుకురావడం జరిగిందని, 24, 48 , 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.వనపర్తి జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో 8 జడ్పీటీసీలు, 71 ఎంపీటీసీలు, రెండవ విడతలో 7 జడ్పీటీసీ లు, 62 ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ పంచాయతీ ఎన్నికలు సైతం రెండు విడతల్లో నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడత 135 గ్రామ పంచాయతీలు, రెండవ విడత 133 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు.ఇప్పటికే రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, నోడల్ అధికారులు, ఎస్.హెచ్. ఓ లు తదితరులు పాల్గొన్నారు



## కుక్కలు బాబోయ్.. కుక్కలు

### ఆందోళనలో కడుకుంట్ల గ్రామస్తులు

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం)** గల్లీలో చూసిన.. ప్రధాన రోడ్లపై చూసిన కుక్కలే దర్శనమిస్తున్నాయి. ఎప్పుడు ఎవరిని కరుస్తాయో.. ఎప్పుడు వాహనాలకు అడ్డంగా వెళ్తాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్న పరిస్థితి వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో కుక్కలు గుంపులు గుంపులుగా మారి ఆందోళన కలిగిస్తున్నాయి. చిన్న పిల్లలు, వృద్ధులు బయటికి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ద్విచక్ర వాహనాలకు అడ్డంగా వచ్చి తగలడంతో ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. ప్రధాన రహదారిపై గుంపులు గుంపులుగా కుక్కలు ఉండడంతో ప్రజలు బయటికి రావాలంటే భయపడుతున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా గ్రామంలో కుక్కలు స్వైర వ్యవహారం చేస్తున్నాయి. గ్రామస్తులు ఎన్నోసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామం వెలుపల, గ్రామంలోపల ఎక్కడపడితే అక్కడే గుంపులు, గుంపులుగా సంచరిస్తూ ప్రజల వెంటపడుతున్నాయి. విద్యార్థులు, చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే జంకుతున్నారు. అనుకోకుండా కుక్కలు కరిస్తే ఆసుపత్రి పాలు కావాల్సిందే. కరిసిన ప్రమాదమే.. ద్విచక్ర వాహనాలకు అడ్డువచ్చిన ప్రమాదమే. రాత్రి సమయాల్లో అరుపులతో ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఇంత జరుగుతున్న పట్టించుకునే వారే లేరా అని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని కుక్కల బెడదను నివారించి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు



## శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి 6 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో

**వేములవాడ, సెప్టెంబర్ 29 (నినాదం):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మానువాడలోని శ్రీరాజరాజేశ్వర (మిడ్మానేరు) ప్రాజెక్టుకు 6 వేల క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తోంది. సోమవారం సాయంత్రానికి ప్రాజెక్టులో 27.55 టీఎంసీలకు గాను 27.222 టీఎంసీల నీటి నిల్వ ఉంది. అలాగే ప్రాజెక్టు నుండి ఎల్ఎండికి 6500 క్యూసెక్కులు, మల్కపేట రిజర్వాయర్కు 561 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.



## సత్య నారాయణ కాలనీలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### ముఖ్యఅతిథిగా నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**కీసర, సెప్టెంబర్ 29, (నినాదం):** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాగారం పట్టణ పరిధిలోని సత్య నారాయణ కాలనీలో నెలకొల్పిన అమ్మవారిని నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అన్నం రాజు లావణ్య శ్రీనివాస్, అన్నం రాజు సుమిత్ర సురేష్ , నిమ్మల శ్రీనివాస్, సాయినాథ్ గౌడ్, ఉమా శంకర్ గౌడ్, నాగరాజు, సతీష్, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బాలయ్య నగర్ ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ ఎల్లమ్మ ఆలయం వద్ద స్థానిక మహిళలు ప్రకృతిలోని రంగురంగుల పూలను సేకరించి అందంగా పేర్చిన బతుకమ్మలను ఒక్క దగ్గర పెట్టి సంప్రదాయబద్ధమైన ఒకే రకమైన దుస్తులను ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ పాటలు పాడుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ పార్వతి ఆధ్వర్యంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో బాలయ్య నగర్ లోని మహిళలందరూ పాల్గొని సద్దుల బతుకమ్మ పాటలు పాడుతూ పాటలకు అనుగుణంగా అడుగులు వేస్తూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను నీటి కులనులలో నిమజ్జనం చేయడంతో స్థానికులందరూ ఆనందం వ్యక్తం చేస్తూ ఉత్సవాలు ముగించారు.

## హైడ్రాచే ఇండ్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చెయ్యండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం)** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం లోని సర్వేనెంబర్ 307 లో ప్రభుత్వ భూములు లో అక్రమంగా గుడిసెలు వేసుకుని ఉంటున్నారని హైడ్రాధికారులు పేదల నివాసాలను కూల్చివేయడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలే నష్టపోయారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. నివాసాలు కోల్పోయిన పేదలకు తగిన న్యాయం చేయాలని నేడు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో భారీగా ప్రభుత్వ భూములు కబ్జాలు జరిగాయని దానికి అప్పటి నాయకులు, ప్రభుత్వము,అధికారులు అందరూ సహకరించడం వల్ల ప్రజలు కూడా తక్కువ ఖర్చుతో ఇంటి జాగాలు దొరుకుతున్నాయని ఆశించి ఆ స్థలాలనుకొని అక్కడ నిర్మాణాలు చేపట్టారన్నారు. అప్పుడు కూల్చకుండా తాత్సారం చేసి ప్రజలు తమ కష్టార్జితం మొత్తం అక్కడ కూడబెట్టి నివసిస్తుంటే ఇప్పుడు అవి అక్రమ



నిర్మాణాలని కూల్చివేయడం వల్ల వారికి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ఆ బాధితులను గుర్తించి ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు, లేక డబల్ బెడ్ రూమ్ లాంటి నివాసాలను కేటాయించి ఆదుకోవాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి శ్రీనివాస్, ఇమామ్, వంశీ పాల్గొన్నారు.

## సొంత ఇల్లు పేదోడి చిరకాల స్వప్నం





### శాసనసభ్యులు కాలే యాదయ్య.

### 36 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**చేవెళ్ల సెప్టెంబర్ 29 (నినాదం):** సొంత ఇల్లు పేదోడి చిరకాల స్వప్నం అని శాసనసభ్యులు కాలె యాదయ్య ఆకాంక్షించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మునిసిపాలిటి అజీజ్‌నగర్ పరిధిలో నూతనంగా నిర్మించిన 36 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పట్టాలను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ.ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని, ఆ దిశగా గౌరవ "సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఉచితంగా ఇళ్లు అందజేయడం జరుగుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి ఒక్క చిరకాల స్వప్నం అని, ఆ కలను సాకారం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోగారం గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్న సిఐ ఆంజనేయులు

**కీసర, సెప్టెంబర్ 29, (నినాదం):** మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపాలిటీ, బాగోరం గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి పూజలో పాల్గొని అమ్మవారి దర్శనం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కీసర సి ఐ ఆంజనేయులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో కీసర మాజీ ఉ పసర్పంచ్ రాయల శ్రవణ్ కుమార్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.





## వాటర్ బాటిల్స్ అందజేత

**సిద్దిపేట (నినాదం):** సిద్దిపేట పట్టణంలోని 34 వార్డులో బతుకమ్మ ఆడుతున్న మహిళలకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిమార్క సతీష్ కుమార్ సిద్దిపేట జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మదర్ తెరిసా భారతరత్న గోల్డ్ మెడల్ అవార్డు గ్రహీత ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాల్గొన్నారు

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడి అదృశ్యం

### పీఎస్ లో ఫిర్యాదు చేసిన బాబాయ్



**జవహర్ నగర్ సెప్టెంబర్ 29 (నినాదం):** బాలుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం హిక్మత్ రావల్ (16) యాప్రాల్ లోని రాయల్ రెసిడెన్సి, శైలి గార్డెన్లో తన బాబాయి అయిన దిలీప్ రావల్ వద్ద గత ఎనిమిది నెలల నుండి ఏ పని చేయకుండా నివాసం అంటున్నాడు. ఈ నెల 27వ తేదీన హిక్మత్ రావాల్ ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేరకు బాబాయి దిలీప్ రావల్ చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు దిలీప్ రావల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జమ్మికుంటలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







### భారీగా తరలి వచ్చిన మహిళలలతో కిక్కిరిసిన మైదానం...

### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (నినాదం):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగ వేడుకలను జమ్మికుంట మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణకు ప్రతిబింబంగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు వివిధ రకాల పువ్వులతో పాటు తంగేడు పూలు గౌనుగు పూలతో పాటు సీత జడలు సంబంధించిన పువ్వులతో బతుకమ్మలను సర్వాంగ సుందరంగా తయారు చేశారు. అనాది కాలం నుండి నేటి వరకు శాస్త్ర సాంకేతిక నైపుణ్య మారుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల ప్రజల మనోభావాలు ఉట్టిపడే విధంగా తలపించే పండుగ బతుకమ్మ. బతుకమ్మ పండుగ వచ్చిందంటే చిన్నపిల్లల నుండి మొదలుకొని ముసలి వాళ్ళ వరకు పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుంటూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సంతోషంగా కుటుంబ సభ్యులతో పాటు చిన్ననాటి మిత్రులను కలుసుకొని సంతోషంగా గడుపుతారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మను ఆటలు వాడి చివరి రోజైన సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఒకరికొకరు పోటీపడి పెద్ద బతుకమ్మలను తయారు చేస్తూ వాయనాలు ఇచ్చుకుంటూ ఉల్లాసంగా గడిపారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం తో పాటు హనుమాన్ దేవాలయం, జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో బతుకమ్మ వేడుకల సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు పెద్ద మొత్తంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు పాటలను సైతం అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం ఆబాది జమ్మికుంట, రామన్నపల్లి కొత్తపల్లి గ్రామాలలో బతుకమ్మ పండుగ సందర్భంగా సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనాది కాలము నుండి వస్తున్నటువంటి పండుగ రాను రాను టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ బతుకమ్మ వేడుకల యొక్క విశిష్టత సరిగా ఉండడం లేదని అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు బతుకమ్మ ఉత్సవం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు పోటీపడతారని పేర్కొన్నారు. బతుకమ్మలను ఆడవారే కాకుండా మగవారు సైతం అందంగా తయారు చేసి ఆకట్టుకునే విధంగా పువ్వులతో చామంతులతో అలంకరిస్తున్నారు. జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడంతో పాటు బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు తగు ఏర్పాట్లను సైతం సిద్ధం చేశారు.

మంగళవారం, తెలంగాణ
30 సెప్టెంబర్ 2025
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్లో ఆదేశాలు



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 29 (నినాదం) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదినికి తెలిపారు.

సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర అధికారులతో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలియజేస్తూ జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేందుకు ఆదేశించిన ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం , మొదటి విడతన నల్గొండ, దేవరకొండ డివిజన్లకు సంబంధించి 18 , రెండవ విడతన చండూరు ,మిర్యాలగూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతన నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు , రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామపంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 996 బ్యాలెట్ బాక్స్ లు అవసరం ఉన్నాయని, ఎన్నికలపై ఆర్ఓ,ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈనెల 30న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించానున్నామని, ఎన్నికల సందర్భంగా ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు .చ తప్పకుండా , కచ్చితంగా అమలు చేసే విధంగా సంబంధిత అధికారులు అందరికీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పోలీస్ పరంగా అవసరమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడమే కాకుండా, ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను పటిష్టం చేస్తామని ,కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఏసీపి మౌనిక, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి,రమణారెడ్డి , శ్రీదేవి, డిఈఓ బిక్షపతి, ఆర్డీవో లావణ్య,ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**మునుగోడు సెప్టెంబర్ 29 (నినాదం):** హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని మునుగోడు శాసనసభ్యులు.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు... ప్రపంచంలోనే తెలంగాణకే ప్రత్యేకమైన పూల పండగ బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి ఆటపాటలతో సందడి చేశారు...పూల మధ్యలో గౌరమ్మను పేర్చి ఆ అమ్మను పూజిస్తూ, తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. పేద ధనిక చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా కలిసి మెలిసి అందరం జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, ప్రకృతినే తల్లిగా ప్రకృతినే దైవంగా భావిస్తూ ఎక్కడా లేని విదంగా తొమ్మిది రోజు లు పూలను పూజించే ప్రత్యేకమైన సాంప్రదాయం తెలంగాణకే సొంతం అన్నారు లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి. ఈ బతుకమ్మ వేడుకల్లో రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో" ఇద్దరు పిల్లల నిబంధన వివక్షపూరితమైనది

### తీవ్రంగా ఖండించిన యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి



**చేవెళ్ల సెప్టెంబర్ 29 (నినాదం):** ఇద్దరు పిల్లలు అంతకంటే ఎక్కువ సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులని నిబంధనను ప్రభుత్వ నిబంధన పునః సమీక్షించాలని బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నినాదం పాత్రికేయులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు కంటే ఎక్కువమంది సంతానం కలిగి ఉన్న వ్యక్తులు ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిబంధన వివక్షపూరితమైనదని మండిపడ్డారు. ఈ నిబంధనను కేవలం స్థానిక ఎన్నికలకు, సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు మాత్రమే పరిమితం, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి నాయకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. 1995 నుండి అమల్లోకి వచ్చిన ఈ నిబంధన వల్ల అనేక మంది అర్హులైన అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఈ నిబంధతను టీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీల నుండి రద్దు చేసింది అని గుర్తుచేసారు. పట్టణ ప్రాంతంలోని మున్సిపాలిటీలు కు వర్తించకపోవటం అన్యాయం అన్నారు. నిబంధనను కొనసాగించాలంటే, అది స్థానిక ఎన్నికలకు మాత్రమే కాకుండా పార్లమెంటు అసెంబ్లీ ఎమ్మెల్సీ అన్ని ఎన్నికలకు వర్తింపచేయాలని సూచించారు. ఇటీవల మంత్రివర్యులు సీతక్క ఈ నిబంధనను రద్దు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిబంధనను ఇప్పటికే రద్దు చేసిన విషయం తెలిసిందే అని అన్నారు."అందువల్ల తెలంగాణ ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఈ నిబంధనను రద్దు చేయాలి. లేకపోతే అన్ని రకాల ఎన్నికలకు ఒకే విధంగా వర్తింపచేయాలి. ప్రజాస్వామ్యంలో సమానత్వం కోసం ఇది తప్పనిసరి" అని ఆవేదన వ్యక్తం చేశారు.


## తెలంగాణ ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** తెలంగాణ ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ అని, ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు ప్రాంగణంలో జరిగిన సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆచార, సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పర్వదినం అని అన్నారు. అతి పవిత్రమైన పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రాజు, భగత్, ఎండీ ఇబ్రహీం,జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, నరేందర్ బల్లా, కంది జ్ఞానేశ్వర్, తులసి దాస్, శ్రావణ్, వీరేందర్, అర్జున్, నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఏసీపీ నరేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం):** దుర్గామాత శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా గాజులరామారం 125 డివిజన్ శ్రీ రామ నగర్ "బి " ఏర్పాటు చేసిన అమ్మవారి పూజలో బాలానగర్ ఏ సి పి నరేష్ రెడ్డి, జగద్గిరి గుట్ట డి ఐ నరేందర్ రెడ్డి, ఎస్సై సత్యం లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాష్టమి వేడుకలను ప్రశాంత వాతావరణంలో సమన్వయంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. శరన్నవరాత్రి చివరి రోజున అమ్మవారి నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు డిసిపి పలు సూచనలు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



**చింతపల్లి, సెప్టెంబర్ 29 (నినాదం):** మండలంలోని నసర్లపల్లి గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలైనాయి. స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం,హైదరాబాదు నుంచి దేవరకొండ మండలం వద్ద్య తండా కు దసరా పండుగ కోసం రాత్లావత్ వినోద్ (26) తన ఆటోలో రాత్లావత్ భాస్కర్ (24) సపావట్ రవి( 22 ) జరుపుల కృష్ణ లు వెళ్తుండగా నసర్లపల్లి సమీపంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వినోద్, భాస్కర్, లు అక్కడికక్కడే మృతి చెందగా, రవి ని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. జర్పుల కృష్ణకు తీవ్ర గాయాలు కాగా హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు, మృతదేహాలకు పంచనామ నిర్వహించి, పోస్టుమార్టం కోసం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ముత్యాల రామూర్తి తెలిపారు.

## ప్రకృతిని ప్రేమించే గొప్ప సంస్కృతి తెలంగాణ వారిది





- ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పండుగలకు గుర్తింపు దొరకలేదు
- ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను గొప్పగా జరుపుకుంటున్న తెలంగాణ ఆడపడుచులు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట (నినాదం):** ప్రకృతిని ప్రేమించే గొప్ప సంస్కృతి తెలంగాణ వారిదని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా శనివారం ఆయన కోమటి చెరువు వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకలను సందర్శించి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగలను ఎంతో గొప్పగా జరుపుకుంటూ తెలంగాణ గొప్పతనాన్ని చాటిచెబుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ పండుగలకు గుర్తింపు లభించలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ పండుగలను గుర్తించి అధికారికంగా నిర్వహించారని గుర్తు చేశారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత బతుకమ్మ పండుగకు విశ్వవిఖ్యాతి లభించిందన్నారు. వర్షాకాలంలో చెరువుల్లో కొత్త నీరు వచ్చి చేరినప్పుడు వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి వదలడంతో ఆ నీరంతా శుద్ధి అవుతుందన్నారు. ప్రకృతిని ప్రేమించి ఇంత గొప్పగా పండగలు జరుపుకుంటుంటే ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తుందన్నారు. అంతకుముందు కోమటి చెరువు మినీ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్లలో హరీష్ రావు కలియ తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రజలు ఆయనతో సెల్ఫీలు దిగడానికి ఎంతో ఉత్సాహం చూపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కుటుంబ సమేతంగా వాటర్ బోటులో షికారు చేశారు.

**సెల్ఫీ జోష్..**

కోమటి చెరువు కట్ట పైమాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పై మహిళలు అడుగడుగునా అభిమానం చాటుకున్నారు.. అక్కా చెల్లెళు హరీష్ అన్న అంటూ ఆత్మీయంగ దగ్గరికి వచ్చి సెల్ఫీ తీసుకున్నారు.. కోమటి చెరువు తిరుగుతున్నంత సేపు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చుట్టూ సెల్ఫీ లతో హంగామా చేసారు... ఒక్క సారి కోమటి చెరువు కట్ట అంత సెల్ఫీ జోష్ గా మారింది

## శరన్నవరాత్రి వేడుకల్లో 8వ రోజు సరస్వతి దేవి రూపములో దర్శనమిచ్చిన అమ్మవారు

### సరస్వతి దేవి అమ్మవారి పాశుపతం హెూమంలో పాల్గొన్న కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని శ్రీ దుర్గా మాత ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతి దేవి అమ్మవారి రూపములో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొలను శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సరస్వతి దేవి అమ్మవారు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలను ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండేలా అనుగ్రహిస్తుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు సరస్వతి దేవి అమ్మవారిని దర్శించుకున్నట్లయితే సకల విద్యప్రాప్తి,అన్నింటా జయము,రాజకీయ అధికారప్రాప్తినము కలుగ జేయును,కార్య సిద్ధి,ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత కలుగునని తెలిపారు. నిజాంపేటలో వెలసిన పురాతన శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా 8వ రోజు శ్రీ సరస్వతి దేవి పాశుపతం హెూమంలో ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి ఆయన ధర్మపత్ని పద్మ, కొలన్ యాదిరెడ్డి పాల్గొని దిగ్విజయంగా హెూమం పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సరస్వతీ దేవి అమ్మవారిని నిష్టగరిష్టతో పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్ర రెడ్డి,బొర్రా అశోక్, కడియాల ఇందిరా,ఏనుగుల మధుసూదన్ రెడ్డి,సురేష్ యాదవ్,రాము,విష్ణువర్ధన్ రెడ్డి, నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్




**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 29 (నినాదం) :** ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు.సోమవారం ఉదయాదిత్య భవన్లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి 2025- 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల పై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లలో భాగంగా 375 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, తప్పనిసరిగా నాణత్య ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు. రైస్ మిల్లర్లు ముందుగానే బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందే కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలన్నారు. లారీల సమస్య రాకుండా ముందే చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుండి ఎక్కడ కమిషన్లు తీసుకోవద్దని, ఒకవేళ అలాంటివి ఏమైనా తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యానికి సంబంధించి నాణ్యత పై డివిజన్, మండలాల వారిగా కమిటీలను నియమించనున్నట్లు కాగా ఈ సంవత్సరం జిల్లాలో ఖరీఫ్లో 6,30,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అంచనా వేయడం జరిగిందని,ఇందులో 1,65,000 మె. టన్నుల సన్నధాన్యం,తక్కినది దొడ్డు ధాన్యం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ దాన్యానికి క్వింతలుకు 2389 /-రూపాయలు, సాధారణ రకానికి2369/- రూపాయలు మరియు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు . జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్ ,పౌర సరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యానాయక్,, ఆర్డీవో లావణ్య, ఏఈవోలు, ఐకెపి ఇన్చార్జీలు, పిఎసిఎస్ ఇన్చార్జీలు, ఏపీఎంలు ,ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్, , నల్గొండ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ, మిర్యాలగూడ అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## మరిపెడ మండల ప్రజలకు ముందస్తుగా దసరా శుభాకాంక్షలు

### మరిపెడ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ గుగులోతు రవి నాయక్



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 29(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ గుగులోతు రవి నాయక్ మరిపెడ మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు, నాయకులు,ప్రజలకు ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం



**మహాముత్తారం, సెప్టెంబర్ 29 (నినాదం):** మహాముత్తారం మండల కేంద్రంలో ఈ నెల 28,29న రేణుకుంట్ల వినోద్కుమార్, తలారి బాపు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల్ లెవల్ చెస్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈపోటీల్లో మొదటి బహుమతి గంట మహేష్ రూ. 3వేలు, రెండో బహుమతి జనగాం రవి రూ.2వేలు, మూడో బహుమతి రేణుకుంట్ల వినోద్ కుమార్ రూ. 1000, నాలుగో బహుమతి తలారి బాపు రూ.500లను డాక్టర్ రఫీ అందజేశారు.

## ఐదున సిపిఐ శత వసంత సభ సన్నాహక సమావేశం

**ఖమ్మం, సెప్టెంబర్ 29(నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల ముగింపు సభకు సంబంధించి ఆహ్వాన సంఘ -సన్నాహక సమావేశం అక్టోబర్ ఐదున ఎస్ఆర్ గార్డెన్స్లో జరుగుతుందని సిపిఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులు ఎస్, సాబీర్ -పాషా, దండి సురేష్ లు నేడొక ప్రకటనలో తెలిపారు. ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం ఐదున మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహిస్తారన్నారు. -ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, గౌరవ అతిథులుగా బినాయ్ విశ్వం, కె. నారాయణ, అజీజ్ పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి హాజరవుతారని పాషా, సురేష్ తెలిపారు.


## బెల్లం కాఫీ అండ్ టీ సెంటర్ ప్రారంభం



**వరంగల్ సెప్టెంబర్ 29 ( నినాదం) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలోని మండల కార్యాలయం రోడ్డులో సోమవారం రుచి వారి బెల్లం కాఫీ అండ్ టీ సెంటర్ ను నర్సంపేట మార్కెట్ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ రెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. అంతకు ముందుగా వేదపండితులు నాగరాజు చార్యుల మంత్రోచ్ఛణల నడుమ ప్రొప్రైటర్ శివరాత్రి వంశీ - ఐశ్వర్య దంపతులు సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంతో చేసిన టీ ,కాఫి సేవించడ వల్ల జీర్ణ సంబందిత వ్యాధులు దరిచేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖానాపురం మండల అధ్యక్షులు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి , వేములపల్లి వెంకట్ ప్రసాద్ రావు ,మండవ ప్రసాద్ ,సాగర్ రావు ,ముస్తఫా , గుజ్జ మాధవరావు , మారబోయిన రాములు ,కాంగ్రెస్ పార్టీ మనుబోతుల గడ్డ గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ కమాలుద్దీన్ , టీస్టాల్ ఓనర్ తల్లిదండ్రులు శివరాత్రి యాకయ్య - ఎలెంద్ర దంపతులు ,శివరాత్రి వెంకన్న- జయమ్మ దంపతులు , బొంత శ్రీను , ,బొంత కుమార్ ,బోదాసు ఉపేందర్ , గోవింద్ కుమారస్వామి ఆబోతు రవి , ఖానాపురం ఆటో యూనియన్ తరపున రంగు కుమార్ , జటంగి నాగరాజు , మడత బిక్షపతి ఓర్సు రవి ,వల్లెపు శ్రీను ఓర్సు పరుశురాం ,ఓర్సు కృష్ణ , బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ధరకాస్తులపై చర్యలు వేగవంతం

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తహసీల్దార్లకు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్29,(నినాదం):** తహసీల్దార్ లాగిన్ ఐడిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరిగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విసి హాల్ లో డిఆర్ఓ హరిప్రియతో కలిసిరె వెన్యూ పెండింగ్ అంశాల పై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి, ఆర్ఓఆర్, టిజిపాస్ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహిస్తు త్వరితగతిన పెండింగ్ క్లియర్ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. మండలాల వారీగా సమీక్షించి పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు జారీ చేసారు. ప్రభుత్వ భూములను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. కుల, నివాస ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా చొరవ తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాం ప్రకాష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే పండుగ దసరా

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** దసరా పండుగ ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే పండుగ అని, చెడుపై మంచి సాధించిన విజయంగా ఈ విజయదశమి పండుగను జరుపుకుంటారని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో గల ప్రజయ్ మెగా పోలీస్ అపార్ట్మెంట్స్, ఆదిత్య ఫార్చూన్ హైట్స్ అపార్ట్మెంట్స్ లో దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరిగాయి. ఈ పూజ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యలతో జీవించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 30 సెప్టెంబర్ 2025


## సద్దుల బతుకమ్మ సంబరాలు



**సిద్దిపేట(నినాదం):** తొమ్మిది రోజులు సంబరంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆడపడుచులు సోమవారం రెట్టింపు ఉత్సాహంతో ఆటపాటలాడి బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలికారు. చివరి రోజున సద్దుల బతుకమ్మను అంగరంగవైభవంగా జరుపుకున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రం పాటు పాటు హుస్నాబాద్, దుబ్బాక , చేర్యాల , కొమురవెల్లి పట్టణాలతో పాటు గ్రామాల్లో వేడుకనిర్వహించారు. ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఉంచి ఆడిపాడారు. చిత్తూచిత్తుల బొమ్మ.. శివునీముద్దుల గుమ్మ, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. పాటలతో వీధులు మార్మోగాయి. రాత్రి వరకు బతుకమ్మ ఆడి చివరకు నిమజ్జనం చేశారు.

### జక్కల వారి గూడెంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**మునుగోడు సెప్టెంబర్ 29 (నినాదం)**
మునుగోడు మండలం. జక్కల వారి గూడెం గ్రామంలో, సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ప్రత్యేకమైన పూల పండగ బతుకమ్మ ను తీరొక్క పూలతో పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. గౌరమ్మను పేర్చి ఆ అమ్మను పూజిస్తూ, తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో రావుల శీను నాగలక్ష్మి ,జక్కల శ్రీను, జక్కల సందీప్, జక్కల శివ, జక్కల అశోక్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### దశ దిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి



**మునుగోడు సెప్టెంబర్ 29 (నినాదం)** మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం (గుజ్జ) బోడమర్లగడ్డ గ్రామానికి చెందిన, దాడి రాములమ్మ పది రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. సోమవారం రోజున ఆమె దశదిన కర్మలో పాల్గొని.. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి పార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మనస్థాపంతో పాయిజన్ తాగి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి



**మునుగోడు సెప్టెంబర్ 29 (నినాదం) :** మునుగోడు నియోజ కవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలి టీలోని, రాంనగర్ కు చెందిన, బొల్లు రామచంద్రం తండ్రి ఎల్లయ్య, వయస్సు 65 సంవత్సరాలు,అను అతను భాస్కర థియేటర్ బిల్డింగ్ కి వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు, అతనీ భార్య సంవత్సరం క్రితం ఆరోగ్యం సరిగా లేక మరణించడం జరిగింది. అప్పటినుండి మనసు ప్రశాంతత లేక భార్య మీద దిగులతో మానసిక శోభని అనుభవిస్తున్నాడు. సోమవారం నాడు ఉదయం 8:00 సమయంలో తన డ్యూటీ నిమిత్తం ఇంటి నుండి వెళ్లి మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు అన్నం తినడానికి రాకపోవడంతో అట్టి బిల్డింగ్ వద్దకు అతని కొడుకు వెళ్లి చూడగా, అక్కడ బెడ్ మీద పడి ఉన్నాడు. పక్కనే పాయిజన్ బాటిల్ ఉన్నది, వెంటనే ప్రైవేట్ వాహనంలో చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ డ్యూటీ లో ఉన్న డాక్టర్ పరీక్షించి చనిపోయినట్లు, నిర్ధారించినారు. అతని భార్య లేదు అని, అలాగే అతని చిన్న కొడుకు సెటిల్ కాలేదని మనస్థాపానికి గురై పాయిజన్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయమై అతని కొడుకు బొల్లు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు



**హైదరాబాద్, సెప్టెంబర్29(నినాదం):** ప్రజలందరికీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. దసరా కంటే ముందే బీసీ బిడ్డలకు పండుగ వాతావరణం వచ్చిందన్నారు. మాతృమూర్తికి ప్రసవ వేదన అనేది ప్రకృతి ఇచ్చిన వరమని.. అలాగే 42 శాతం రిజర్వేషన్లు బీసీ బిడ్డలకు ఇచ్చిన వరంగా పేర్కొన్నారు. 'మేము ఎంతో మాకు అంతా వాటా' అని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేశారని.. కులగణన ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. తాము ఎవరికీ వ్యతిరేకం కాదని... ఎవరి నోటి కాడ ముద్ద లాక్కోవడం లేదని స్పష్టం చేశారు. వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లలలో ఇంకా వాటా రావాలి కానీ కుదించుకొని 42 శాతం రావాలి అని అడుగుతున్నామని చెప్పుకొచ్చారు. పార్టీ మెప్పు కోసం, నాయకుల మెప్పు కోసం ఎవరూ మాట్లాడి సమాజంలో తలవంపులు తెచ్చుకోవద్దని అన్ని పార్టీల బీసీ నాయకులకు తాము కోరుతున్నామన్నారు. ఇది న్యాయపరమైన కోరికగా వెల్లడిరచారు. రిజర్వేషన్లు అమలు కాకపోతే బీసీ బిడ్డలు ఇంకా వెనకబడిపోతారన్నారు. జయలలిత బీసీ రిజర్వేషన్లు పెంచి 9 షెడ్యూలు పెట్టినప్పుడు జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో లేదని తెలిపారు. రాష్ట్రాల్లో ప్రజలు కోరుకుంటున్నారు కాబట్టి కేంద్రం బిల్లుకు ఆమోదం తెలపాలని అన్నారు. 'అంతేకాని మీరే హామీ ఇచ్చారు.... మీరే చేయాలి అని బట్ట కాల్చి మీద వేస్తాం అంటే ఎలా?' అని మండిపడ్డారు. రాష్ట్ర పరిధిలో ఉన్న అన్ని ప్రయత్నాలు చేశామని....ఇప్పుడు కేంద్రం చేయాలన్నారు. అది చేయకపోగా అనుమానాలు ఉన్నాయి అంటున్నారని... అనుమానాలు ఉంటే వ్యక్తం చేయమని కూడా చెప్పామన్నారు. అవేమీ చేయకుండా బీజేపీ నాయకులు కాళ్లలో కట్టె పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలందరికీ పోటీ చేసే అవకాశం దొరికింది... దయచేసి అన్ని వర్గాలు సహకరించాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి కోరారు.

# ఆడిపాడారు... సాగనంపారు

## కరీంనగర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు





**కరీంనగర్, సెప్టెంబరు 30 (నినాదం):**
కరీంనగర్ పట్టణంలో సద్దుల బతు కమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని శాతవా హన యూనివర్సిటీ ప్రాంతంలో మహిళలు నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను ఆడు కుని సోమవారం సగౌరవంగా సాగనంపారు. ఈ క్రమంలో బతుకమ్మని వివిధ రకాల పూలతో అందంగా పేర్చి మండపాల్లో నిలి పారు. బతుకమ్మ చుట్టూ మహిళలు పాడిన పాటలు, ఆడిన ఆటలు అక్కడివారందరిలో ఎంతో ఉత్సా హాన్ని నింపాయి. చిన్నారులు, యువతులు సైతం వేడుకల్లో పాల్గొనగా, స్థానిక పెద్దలు, పలు సంఘాల ప్రతినిధులు సమన్వయం చేశారు. మహిళలు పరస్పరం తినుబండారాలు మార్చుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలదండలతో అలంకరించిన వేదిక అత్యంత అహ్లాదంగా మారింది. బతుకమ్మ పాటలతో కరీంనగర్ పట్టణం మొత్తం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది.

## నిజమైన భారతీయులు నిన్నటి మ్యాచ్‌ను వీక్షించరు : సంజయ్‌రౌత్



**న్యూఢల్లీ, సెప్టెంబర్29(నినాదం):** భారత్-పాకిస్తాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ విజయంపై స్పందించలేదు. దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్‌లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు. మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నఖ్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు. అసలు పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు.

# పైరసీతో నిర్మాతలకు కోట్లల్లో నష్టాలు

### మొదటిసారిగా పైరసీ గ్యాంగ్‌ను పట్టుకున్నాం : సీపీ ఆనంద్





**హైదరాబాద్, సెప్టెంబర్29(నినాదం):** సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృథా అవుతోందని.. ఈ పరిశ్రమ బాగా ప్రభావానికి గురవుతోందని హైదరాబాద్ సీపీసీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. పైరసీపై తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పేర్కొన్నారు. నాలుగు నెలలు కష్టపడి దర్యాప్తు చేశామని గుర్తుచేశారు. దేశంలో మొదటి సారి పైరసీ చేస్తున్న ఓ గ్యాంగ్‌ను పట్టుకున్నామని వెల్లడిరచారు. 2023లో భారత దేశంలోని చిత్ర పరిశ్రమ రూ. 22,400 కోట్లు పైరసీతో నష్టపోయిందని చెప్పుకొచ్చారు సీపీ సీవీ ఆనంద్. 2024లో తెలుగు చిత్ర పరిశ్రమ రూ. 3700 కోట్లు నష్టపోయిందని తెలిపారు. ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. పైరసీ మూవీస్ వల్ల ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు కూడా ప్రేక్షకులు అలవాటు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఓ వెబ్‌సైట్, టెలిగ్రామ్ ద్వారా పైరసీ మూవీలు స్ట్రీమింగ్ చేస్తున్నారని వివరించారు. సర్వర్స్ హ్యాకింగ్‌తో పాటు క్యామ్ కార్డర్ ద్వారా నిందితులు సినిమాలను పైరసీ చేస్తున్నారని తెలిపారు. బెట్టింగ్ గేమింగ్ యాప్స్ నిర్వాహకులు పైరసీ చేసేవారికి డబ్బులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు సీపీ సీవీ ఆనంద్. బెట్టింగ్ యాప్ నిర్వాహకులు పైరసీ మూవీల ద్వారా వారి యాప్‌లను ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు అందుకున్న వెంటనే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. తమిళ్ బ్లాస్టర్స్, ఫైవ్ మూవీ రూల్స్, తమిళ్ మూవీ వెబ్‌సైట్ లలో పైరసీ సినిమాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జానా కిరణ్ కుమార్ అత్తాపూర్‌లోని మంత్ర మాల్ థియేటర్‌లో సినిమా కాపీ చేశాడు. ఫిర్యాదు అనంతరం 44 మంది అనుమానితులను విచారించిన తర్వాత అసలు నిందితుడు జానా కిరణ్ కుమార్‌గా తేలింది. చాలా సినిమాలని అత్తాపూర్‌లోని మంత్ర థియేటర్‌లో మొబైల్‌తో రికార్డ్ చేసి సిరిల్ అనే వ్యక్తికి అందచేశారు. నలబై మూవీలు థియేటర్‌లో కాపీ చేశాడు. ప్రతి సినిమాకు 300 నుంచి 400 డాలర్లను బిట్ కాయిన్స్ రూపంలో కిరణ్ కుమార్ తీసుకుంటున్నాడు. అనంతరం క్రిప్టో కరెన్సీ ట్రేడిరగ్ ఫ్లాట్ ఫాంని ఉపయోగించి ఇండియన్ కరెన్సీలోకి మార్చుకుంటున్నారు. సినిమా పైరసీ చేయడానికి అనువైన సీటు చూసుకుని.. టికెట్ బుక్ చేసుకుని హై ఎండ్ కెమెరా ఉన్న ఫోన్‌తో రికార్డ్ చేస్తారు. స్క్రీన్ ఆఫ్ ఉన్నా కెమెరాల్లో వీడియో రికార్డ్ చేసే యాప్ ద్వారా అనుమానం రాకుండా ఇదంతా చేస్తున్నారు. అలాగే, బీహార్‌కు చెందిన అర్సలన్ అహ్మద్ కూడా హిందీ భోజ్‌పురి సినిమాలు రికార్డ్ చేసి సిరిల్‌కు పంపుతాడు' అని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

## తన స్టాప్ వచ్చిసింది..

# ప్రయాణం కొనసాగుతుంది

### -చివరి రోజు బస్‌ఉలో ప్రయాణం.. .సజ్జన్నార్ ఆసక్తికర ట్వీట్



**హైదరాబాద్,సెప్టెంబర్29(నినాదం):** తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బదిలీ కావడంపై వీసీ సజ్జనార్ భావోద్వేగానికి లోనవుతూ తన 'ఎక్స్' ఖాతాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన స్టాప్ వచ్చేసిందని.. బస్సు దిగి కొత్త మార్గం వైపు అడుగులేసే సమయం వచ్చిందని ఆయన పోస్ట్ చేశారు. ప్రయాణాలు ముగుస్తుంటాయని, ప్రయాణికులు దిగిపోతుంటారని.. కానీ రోడ్డు మాత్రం ఎప్పటికీ అలానే ముందుకు సాగుతుందని సజ్జనార్ ట్వీట్ చేశారు. బస్ పార్క్ చేసి.. సరికొత్త సవాల్ వైపు దూసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీకి లైఫ్ లైన్ అయిన ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థతో, ఉద్యోగులతో ప్రత్యేక అనుబంధం ఏర్పడిరదని ఆర్టీసీ ఎండీ సజ్జనర్ అన్నారు. నాలుగేళ్ల పాటు ఎండీగా పని చేశానని.. ఈ సమయంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఆర్టీసీ ఎండీ నుంచి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ అవుతున్న క్రమంలో.. ఆర్టీసీ అధికారులు బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళా భవన్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేశానని సజ్జనర్ అన్నారు. ఉద్యోగులపై దాడులు జరిగినప్పుడు, కఠినంగా వ్యవహరించమని పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన ఓ యాడ్‌లో ఆర్టీసీ సంస్థను ప్రతిష్టను దిగజారిన విషయంలో లీగల్ నోటీసులు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నాలుగేళ్ళ సమయంలో ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో సహాయ సహకారాలు అందించిన ఉద్యోగులకు సజ్జనర్ ధన్యవాదాలు తెలిపారు. టీజీఎస్‌ఆర్టీసీ ఎండీగా తన చివరి రోజున వీసీ సజ్జనార్ ప్రజా రవాణాపై తన అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సాధారణ ప్రయాణికుడిలా లక్డీకాపుల్ %-% టెలిఫోన్ భవన్ బస్టాండ్ నుంచి బస్‌భవన్ వరకు బస్సులో ప్రయాణించారు. యూపీఐ పేమెంట్ చేసి కండక్టర్ వద్ద సొంత ఖర్చుతో టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. వీసీ సజ్జనార్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బదిలీపై వెళుతున్న సంగతి తెలిసిందే.

# కాశ్మీర్, లద్దాఖ్‌లకు కేంద్రం ద్రోహం

### రాష్ట్ర హెూదా హావిరీని విస్మరించారు మండిపడ్డ కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా



శ్రీనగర్,సెప్టెంబర్29(**నినాదం**):జమ్ముకాశ్మీర్, లడఖ్ రాష్ట్ర హెూదాలపై ఇచ్చిన హావిరీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్రాన్ని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. రాష్ట్ర హెూదాను పునరుద్ధరించడంలో జాప్యం చేయడం ద్వారా అవిశ్వాసాన్ని పెంచడం ద్వారా జమ్ముకాశ్మీర్, లడఖ్ రెండిరటికీ ద్రోహం చేసిందని అన్నారు. కేంద్రం తన సొంత రోడ్‌మ్యాప్‌ను అనుసరించడంలో విఫలమైందని, 'అసాధ్యమైన' హావిరీలతో రెండు రాష్ట్రాలను తప్పుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడఖ్ కౌన్సిల్ ఎన్నికల సమయంలో లడఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేర్చుతామని హావిరీ ఇచ్చిందని అన్నారు. అయితే అది అసాధ్యం అని అందరికీ తెలుసు. ఒకవైపు చైనాతో, మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దులను కలిగి ఉన్న ప్రాంతానికి గణనీయమైన రక్షణ అవసరమని అన్నారు. ఎన్నికల కోసం తప్పుడు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. లడఖ్ నేతల పట్ల, ముఖ్యంగా వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పట్ల కేంద్రం భిన్నమైన వైఖరి ప్రదర్శించడాన్ని కూడా విమర్శించారు. గతంలో ప్రధానిని పర్యావరణ యోధుడిగా కొనియాడారని, 2019లో కేంద్రపాలిత ప్రాంతం (యుటి) హెూదా కల్పించి, అక్కడి ప్రజల కలలను నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపినపుడు ఎవరూ తప్పుపట్టలేదని అన్నారు. అటువంటి పెద్దమనిషికి అకస్మాత్తుగా ఈరోజు పాకిస్తాన్‌తో సంబంధాన్ని గుర్తించామని చెప్పారని ఇప్పుటికిప్పుడు గుర్తించారని కేంద్రాన్ని నిలదీశారు. మొదట డీలిమిటేషన్, తర్వాత ఎన్నికలు, చివరకు రాష్ట్రహెూదా కల్పిస్తామని, ఇది మూడు దశల పక్రియ అని మొదట్లో చెప్పారని అన్నారు. డీలిమిటేషన్, ఎన్నికలు రెండూ కూడా పూర్తయ్యాయని, కానీ రాష్ట్ర హెూదా హావిరీ ఎందుకు నిలిచిపోయిందని ప్రశ్నించారు.

## నగరంలో పేదలకు రూ.5కే ల్పాహారం

**హైదరాబాద్,సెప్టెంబర్29(నినాదం):** హైదరాబాద్‌లోని పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ప్రభుత్వం 'ఇందిరా క్యాంటీన్' పథకాన్ని రేవంత్ సర్కార్ ప్రారంభించింది. ఈ పథకం ద్వారా కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మోతీనగర్, మింట్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఈ క్యాంటీన్లను జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కూడా పాల్గొన్నారు. ఈ పథకం కింద ఒక్కో అల్పాహారంపై జీహెచ్‌ఎంసీ రూ. 14, మధ్యాహ్న భోజనంపై రూ. 24.83 భరించనుంది. దీని వల్ల ఒక్కో వ్యక్తిపై నెలకు సుమారు రూ. 3,000 ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అల్పాహారం కోసం 'హరే రామ, హరే కృష్ణ' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సాధారణంగా రూ. 19 ఖర్చయ్యే టిఫిన్‌ను కేవలం రూ. 5కే, అలాగే రూ. 30 ఖర్చయ్యే భోజనాన్ని రూ. 5కే అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మొదటగా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా.. గత 10 సంవత్సరాలుగా లేని రేషన్ కార్డులు తమ ప్రభుత్వం అందించిందని, అలాగే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత కోసం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు సోలార్ ఎ÷%-%లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల యజమానులుగా చేసే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యుల సంఖ్యను 16 నుంచి 65 వరకు మార్చి, సున్నా వడ్డీకే రుణాలు ఇస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా.. హైదరాబాద్‌లో పనిచేసే వారికి అక్కడే ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని.. కొల్లూరులో ఇళ్లు నిర్మించి ఇవ్వడం వల్ల ఉపయోగం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ.. ఇందిరా క్యాంటీన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

### ప్రపంచంలోనే బతుకమ్మకు ప్రత్యేక స్థానం

**హైదరాబాద్, సెప్టెంబర్29(నినాదం):** ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిన పండగ.. బతుకమ్మ అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. ప్రపంచంలో పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కొండపాక మండలం మర్పడ్గ శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ సంతాన మల్లిఖార్జునస్వామివారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతోపాటు.. ప్రత్యేక రాష్ట్ర సాధనతో ఈ పండుగలు విశ్వ విఖ్యాతమయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైందో.. నాటి నుంచి ఈ బతుకమ్మకు చాలా గొప్ప గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మని రాష్ట్ర పండుగగా జరుపుకున్నామన్నారు. ఏ దేశంలో ఉన్నా.. ఎక్కడున్నా తెలంగాణ వాళ్ళు చాలా గొప్పగా ఈ బతుకమ్మ పండగను జరుపుకుంటారని వివరించారు. ఈ పండుగ వెనుక సైన్స్ కూడా ఉందన్నారు.

### నిబంధనల ప్రకారం

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

### -కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్, తహశీల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన గ్రూప్ 1 ఉద్యోగి



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38 వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న అనంతరం సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు



**నిర్మల్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 ( నినాదం) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారి మూల నక్షత్రం సందర్భంగా పూజలు జరిపారు. ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావుని ముధోల్ నియోజకవర్గ నాయకులు శాలతో సత్కరించారు. అనంతరం ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిని పరిశీలించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు చేసేందుకు వెళ్ళవద్దని కోరారు. గోదావరి నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని దేవాదాయ శాఖ అధికారులను కోరారు. శ్రీహరి రావు వెంట నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్, మాజీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ రాజన్న, నాయకులు గాజుల రవికుమార్, తూప్రాన్ సురేష్, ఇంజనీర్ సందీప్, తదితరులు ఉన్నారు.

# రహదారి విస్తరణ 120 ఫీట్లకు తగ్గించాలి

### డిమాండ్ చేస్తూ తూంకుంటలో భూ నిర్వాసితుల ధర్నా రాస్తారోకో

### స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్‌లో పాల్గొన్న వ్యాపరస్తులు







**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్29 ( నినాదం ) :** 200 పిట్ల రోడ్డు విస్తరణను 120 ఫీట్లకు తగ్గించాలని జాక్ చైర్మన్ తేలుకుంట సతీష్ గుప్తా, డి బ్లాక్ ఇంచార్జ్ కాసుల ఈశ్వర్ గౌడ్ లు డిమాండ్ చేశారు. ఆదివారం జాక్ ఆధ్వర్యంలో తూంకుంట లో బారి ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకోతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అనంతరం, దుకాణదారులు మూసివేసి స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. యజమానులు వారి జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని ముందస్తు భయంతో స్వచ్ఛంద బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది నుంచి హైకోర్టు లో స్టే ఉండగా ప్రభుత్వం పత్రిక ప్రకటనలో విస్తరణకు అంత సిద్ధం అని అనడం ఏందని వారు ప్రశ్నించారు. రోడ్డు బాధితులు భయంతో అనారోగ్యాల బారినపడి బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి 200 ఫీట్ల విస్తరణని మానుకొని 120 ఫీట్లకు తగ్గించాలని డిమాండ్ చేశారు. బాధితులను రోడ్డున పడకుండ బాధితులకు భూమికి బదులుగా భూమిని ఇచ్చి ప్రస్తుత వ్యాపార సముదాయం లో పనిచేస్తున్న, ఆస్తి కోల్పోతున్న కుటుంబాలకు తగిన నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వెంటనే ప్రభుత్వం చర్చలకు రావాలని, తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దయ సాగర్, సూర్య ప్రకాష్ రెడ్డి, సుభాష్ గౌడ్, మల్లేష్ గౌడ్, విక్రమ్ గౌడ్, భూ నిర్వాసితులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

### -జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్



**నిర్మల్ ప్రతినిధి ,సెప్టెంబర్ 29 ( నినాదం)** నిర్మల్ జిల్లాలోని మద్యం దుకాణాలకు దరఖాస్తులను స్వీకరించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలకు సంబంధించి ఈరోజు ఏడు దరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్ తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ గడువు అక్టోబర్ 18 వ తేదీతో ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒక్క దరఖాస్తులు మూడు లక్షల రూపాయల రుసుము ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉందన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలకు అక్టోబరు 23 న లక్కీ డ్రా నిర్వహించబోతున్నట్లు చెప్పారు. 47 మద్యం దుకాణాలకు సంబంధించి గౌడ కులస్థులకు మూడు, దుకాణాలు, ఎస్సీలకు ఐదు దుకాణాలు, ఎస్టీలకు ఒకటిగా రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. రిజర్వేషన్ కల్పించిన దుకాణాలకు దరఖాస్తు చేసుకునేవారు కుల ధృవీకరణ పత్రంతో పాటు, మూడు లక్షల రూపాయల డిడి లేదా చలాన్ జతపరుచాల్సి ఉంటుందన్నారు. కుల ధృవీకరణ పత్రం సమయానికి అందని పక్షంలో వారు నవంబరు 15 తేదీ వరకు అందజేయాల్సి ఉంటుందన్నారు. అండర్ టేకింగ్ పత్రం జతపరచాల్సి ఉంటుంది. డిడి లేద చలాన్లను "జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, నిర్మల్" పేరున తీయాల్సి ఉంటుందని తెలిపారు.

## నిమజ్జనానికి అన్ని ఏర్పా పూర్తి చేయాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,సెప్టెంబర్ 29 ( నినాదం)** దుర్గాదేవి నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేసే వినాయక సాగర్ చెరువు (బంగల్పేట్ చెరువు) ను కలెక్టర్ పరిశీలించారు. చెరువుగట్టు వెంబడి రక్షణ కోసం ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చెప్పారు. మెరుగైన లైటింగ్ తో పాటు, క్రేన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎవరు చెరువులోకి దిగకుండా ఉండేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కార్యక్రమం పూర్తయిన వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్, బంగల్పేట్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు ఘన స్వాగతం పలికారు. మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కు అమ్మవారి ఫోటోను బహుకరించారు. పూజారులు ఆలయ చరిత్రను, విశిష్టతను వివరించారు. దసరా పర్వదినం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## బాసర పుణ్యక్షేత్రాన్ని దర్శించిన కలెక్టర్ దంపతులు




**నిర్మల్ ప్రతినిధి ,(బాసర) సెప్టెంబర్ 29(నినాదం) :** నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు సోమవారం మూల నక్షత్రం సందర్భంలో దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. మూల నక్షత్రం సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ దంపతులను ఆశీర్వదించారు. శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో

## ప్రసవాల సంఖ్యను పెంచాలి

### -వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై అధికారులతో సమీక్ష



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 29 (నినాదం):** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గర గా ఉన్న గర్భిణీ మహిళలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, టీకాలు 100 శాతం జరిగేలా చూడాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని, పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్ చేయాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని అన్నారు. ఎన్.సి.డీ స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు. సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ



**గోదావరిఖని సెప్టెంబర్ 27 (నినాదం):** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో తాజా మాజీ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్ సద్దుల బతుకమ్మ వేడుకలను 48వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు. బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ను అందజేశారు. 48 వ డివిజన్‌లోని మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

## అమ్మ దయ ఉంటే చాలు.. అన్నీ ఉన్నట్లే

### -సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 29(నినాదం):** ప్రజలపై అమ్మవారి దయ ఉంటే చాలు, వారు సుఖ సంతోషాలతో ఉంటారని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసంపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం సుల్తానాబాద్ మండలం నర్సయ్య పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్, మిరియాల శ్రీధర్ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపం వద్ద నిర్వహిస్తున్న నిత్య అన్నదానంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షం గా ఉండాలని అమ్మవారిని కోరారు. అనంతరం డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ఆధ్వర్యంలో ఆసంపల్లి శ్రీనివాస్ మిర్యాల శ్రీధర్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భవాని దీక్ష స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్రెపల్లి చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా

### శివుడి విగ్రహం, బతుకమ్మ ఘాటు ప్రారంభం

### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణరావు

### శివుడి విగ్రహం ఏర్పాటుకు కృషిచేసిన కన్న రమేష్ ను అభినందించిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 29 (నినాదం):** గర్రెపల్లి చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని చెరువు వద్ద ఏర్పాటు చేసిన పరమశివుని విగ్రహ ప్రతిష్ఠాపన చేసి అనంతరం బతుకమ్మ ఘాటును గ్రామ ప్రజలతో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దాదాపు 16 లక్షల రూపాయలతో గర్రెపల్లి చెరువు వద్ద నిర్మించిన విగ్రహాలు ఆహ్లాదాన్ని అందించే విధంగా ఉన్నాయన్నారు. గ్రామంలో చక్కటి వాతావరణాన్ని నెలకొల్పి ప్రజలు సాయంకాలం వేళలో ఆనందంగా గడిపేందుకు గ్రామంలో ఉన్న ప్రకృతిని అందంగా మలిచి ప్రజలకు చేరువలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన వారిని అభినందించారు. కన్నా రమేష్ గౌడ్ గ్రామంలో చెరువులో శివుడి విగ్రహాన్ని అలాగే బతుకమ్మ ఘాటును ఏర్పాటు చేసేందుకు దాతల సహకారంతో ముందుకు వచ్చి అకుంఠిత దీక్షతో విగ్రహాలను పూర్తి చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇక్కడి ప్రజలకే కాకుండా మండల ప్రజలకు ఈ ప్రాంతం చక్కటి టూరిజంలా ఉపయోగపడుతుందని అన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విగ్రహాల నిర్మాణానికి సహకరించిన ఊరు పెద్దలుదాతలను ఎమ్మెల్యే సన్మానించారు. సమిండ్ల కిష్టరావు దంపతులు, అమీర్ శెట్టి రాధాకృష్ణ దంపతులతో పాటు రెండు లక్షల 50 వేల రూపాయలు విగ్రహాల నిర్మాణానికి అందించిన జూపల్లి తిరుమల రావు లను ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా జాసిన్త్ జోల్ బాధ్యతల స్వీకరణ




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా జాసిన్త్ జోల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి, ముధోల్ సెప్టెంబర్29 ( నినాదం):** మండల కేంద్రంలోనితెలంగాణ వెన్నెల వాక్కు రిపోర్టర్ రాహుల్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భైంసా, ముధోల్ మండలాల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముధోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మాజీ ఎంపిటీసీ సాయి రెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్, కిషన్ పటేల్, కిషన్ పతంగే, రమేష్, కాలీద్ పటేల్, దిగంబర్, పల్లె నగేష్, ప్రేమ్ నాథ్ రెడ్డి, భోజందర్ రెడ్డి, నజీమ్, షకీల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమ పూజ



**మల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం) :** దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా నిర్వాహకులు, అర్చకులు అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి విశేష పూజలు అందిస్తున్నా రు. కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మహా సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారిని మల్లాపూర్ ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి, కొత్త దాంరాజ్ పల్లి కార్యదర్శి వంశీధర్ రెడ్డి దర్శించుకున్నారు. దుర్గ సేవ సమితి సభ్యులు కండువాతో సత్కరించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి,సెప్టెంబర్ 29 ( నినాదం)** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష తెలిపారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. ఎలక్షన్ కోడ్ ను ప్రతి ఒక్కరు పాటించాలని వివరించారు. ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే పలు దశల్లో అధికారులందరికీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సరిపడినన్ని పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, తదితర సామాగ్రిని మొత్తం సమకూర్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రెవెన్యూ, ఇతర అధికారుల సమన్వయంతో జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించామని చెప్పారు. పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సరైన పత్రాలు లేకుండా 50 వేల నగదును వెంట తీసుకు వెళ్ళరాదని అన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచొద్దు

**నల్లబెల్లి సెప్టెంబర్ 29 (నినాదం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచే చెడు పద్ధతులను విడిచిపెట్టాలని, ఓటర్లు కూడా అలాంటి అభ్యర్థులను తిరస్కరించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గ్రామ ప్రజల దైనందిన సమస్యలను పరిష్కరించడానికి, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడానికి వారధిగా ఉండాలని పేర్కొన్నారు. ఓటర్లను మభ్యపెట్టడానికి డబ్బులు, మద్యం పంచడం వల్ల ఎన్నికలు చెడ్డ సాంప్రదాయాలకు బలవుతున్నాయని, ఆర్థికంగా వెనుకబడిన యువత ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గెలుపు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేయడం వల్ల చాలా మంది సర్పంచులు, ఎంపీటీసీలు అప్పుల పాలైపోయారని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీగా పనిచేసే అభ్యర్థులను ప్రజలు గుర్తించి గెలిపించాలని, ఓటును సరుకుగా మార్చే దుర్నీతి వ్యవస్థను నిర్మూలించాలి అని విజ్ఞప్తి చేశారు. కేంద్రం, రాష్ట్రం నుంచి వచ్చే నిధులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా గ్రామ అభివృద్ధికి నిస్వార్థంగా వినియోగించాలనే బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉంది అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న అభ్యర్థులకు బీసీ హక్కుల సాధన సమితి అండగా నిలుస్తుంది. రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛమైన పాలన కోసం కృషి చేసే వారినే ఓటర్లు ముందుకు తేవాలి అని కుమారస్వామి అన్నారు.

# పువ్వులను పూజించడం తెలంగాణ సంస్కృతి

## ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (నినాదం):** బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వారి సతీమణి బండి అపర్ణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల అధికారులు, సిబ్బంది, మహిళ అధికారులు, వారి కుటుంబసభ్యులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకేచోట చేర్చి, రంగురంగుల చీరలతో బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలతో ఆడుతూ తెలంగాణ



సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సందడి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగని, ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని, తెలంగాణ సంస్కృతికి అద్ద పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీసు సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు.అనంతరం అందంగా సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బండి అపర్ణ, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర రావు, కార్యాలయం ఏవో సునందన, వనపర్తి సిఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూర్ సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, మహిళా ఎస్సైలు స్వాతి, రాణి, రజిత, దివ్య. హిమబిందు, జిల్లాలోని ఎస్సైలు, మహిళ పోలీసు సిబ్బంది, పోలీసు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## ప్రపంచ దేశాలలో ఘనంగా
# తెలంగాణ బతుకమ్మ వేడుకలు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (నినాదం):** తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఆడంబరంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలు దాటి ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ అంటే విధంగా జరుపుకోవడం తెలంగాణ ప్రాంత గౌరవానికి చిహ్నంగా నిలిచాయి. యూఎస్ఏ లోని ఆర్కాన్సాస్ తెలంగాణ అసోసియేషన్ (ఏ ఆర్ టి ఏ ) ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, సమూహాల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుక లిటిల్ రాక్ లోని మామెల్ పార్క్ లో వివిధ రకాల పుష్పాలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకచోట పెట్టి



ఘనంగా సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన తెలుగు కుటుంబాలు ఒక్కచోట చేరి తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా బతుకమ్మలను ఘనంగా గౌరవించారు. సాంప్రదాయ వస్త్రధారణతో మహిళలు అందమైన బతుకమ్మలు పేర్చి, రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య తెలుగులో జానపద పాటలు పాడుతూ, లయబద్ధంగా ఆటలాడుతూ పండుగ శోభను పెంచారు. ఏ ఆర్ టి ఏ అధ్యక్షుడు వినీల్ బొబ్బలా ఈ సందర్భంగా మాట్లాడుతూ, “మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను, పండుగలను, ఉత్సవాలను ఆనందంగా, ఐక్యతతో జరుపుకుంటున్న మన కమ్యూనిటీని చూసి గర్వంగా ఉన్నదని తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకల అనంతరం మహిళలందరూ బతుకమ్మలని తలపై పెట్టుకుని తీసుకువెళ్లి నీటిలో నిమజ్జనం చేసి సాంప్రదాయ విందుతో

### బతుకమ్మలకు ఆటపాటలతో ఉత్సవాలు
### యుఎస్ఏలోని ఆర్కాన్సాస్‌లో తెలంగాణ అసోసియేషన్ బతుకమ్మ సంబరాలు



వేడుకలు అత్యంత ఘనంగా ముగింపు చేశారు. ఈ వేడుక అందరికీ చిరస్మరణీయ అనుభూతిని, తమ మూలాలను గుర్తుచేసే మమకారాన్ని మిగిల్చిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. యుఎస్ఏ లోని ఆర్కాన్సాస్ లో స్థిరపడిన తెలంగాణ మహిళలు అత్యంత ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకోవడంతో సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ ఆనందం వ్యక్తం చేస్తూ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



## జిల్లాలో ఎన్నికల ప్రవర్తన
# నియమావళి అమలు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 29 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వనపర్తి జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు.సోమవారం ఐడిఒసి సమావేశ మందిరమంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని, అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు, కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు. ప్రభుత్వం నుండి ప్రజాప్రతినిధులకు ఇస్తున్న ప్రభుత్వ వాహనాలు నిలిపివేయాల్సి ఉంటుందన్నారు. అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో మాత్రమే పనిచేస్తారని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం, పార్టీ ర్యాలీలో పాల్గొనడం, మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని, అలాంటి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు.నేటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొనగా, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు

NINADAM CINEMA

# టీమిండియాకు చిరంజీవి, పవన్ శుభాకాంక్షలు

తెలుగుతేజానికి ప్రశంసల వెల్లువ
ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా



సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యంపై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం” అని తెలిపారు. టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు.

# తండ్రి అడుగుజాడల్లో అజిత్ కుమారుడు



తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. తన కుమారుడు గో–కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, “అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి. సినిమాలు అయినా, రేసింగ్ అయినా నేను నా అభిప్రాయాలను పిల్లలపై రుద్దను. వారు తమ ఇష్టమైన దారిని ఎంచుకోవాలి. వారికి నేను పూర్తి మద్దతు ఇస్తాను,” అని అన్నారు.



# నేచురల్స్ లుక్స్‌లో డింపుల్



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో ‘గల్ఫ్’ సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన ‘గద్దలకొండ గణేష్’ సినిమాలో ‘జర్ర జర్ర ‘ పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

# మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ: సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది” అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను” అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది” అని చెప్పారు.ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హానీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787